
అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
ఆదివారం 24-9-2023
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 263
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
14 పేజీలు + సోపతి (వెబ్‌లో) వెల : 8.00

జమిలిపై అభిప్రాయాల సేకరణ
కమిటీ తొలి సమావేశం నిర్ణయం


జోధ్‌పూర్‌లో జరిగిన కమిటీ మొదటి సమావేశంలో పాల్గొన్న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, హోం మంత్రి అమిత్ షా, గులాం నబీ ఆజాద్, తదితరులు

వివరాలు 13లో..

ప్రశ్నాపత్రం లీకేజీ కారణంగా గతేడాది అక్టోబర్ 16న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను టీఎస్‌పీఎస్సీ రద్దు చేసిన విషయం తెలిసిందే. రెండుసార్లు గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దు కావడంతో లక్షలాది మంది అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. హైకోర్టు తీర్పుతో ముచ్చటగా మూడోసారి పరీక్షను నిర్వహించాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈ వైఫల్యాలపై ప్రతిపక్షాలు, విద్యార్థి యువజన సంఘాలు మండిపడుతున్నాయి. ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నాయి.



గ్రూప్-1 మళ్లీ రద్దు

తిరిగి నిర్వహించాలన్న హైకోర్టు | ఆందోళనలో 2.33 లక్షల మంది అభ్యర్థులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రూప్-1 ప్రిలిమ్స్ మళ్లీ రద్దయ్యింది. ఆ పరీక్షను తిరిగి నిర్వహించాలంటూ నియామక సంస్థ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ)ని హైకోర్టు ఆదేశించింది. ఈ ఏడాది జూన్ 11న గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. 503 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం జూన్ 11న నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షకు 3,80,081 మంది దరఖాస్తు చేసుకోగా, 2,33,506 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అయితే పరీక్షలో బయోమెట్రిక్ వివరాలు తీసుకోలేదనీ, హాల్ టికెట్ నెంబర్ లేకుండానే ఓఎంఆర్ పత్రం ఇచ్చారని పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు.పరీక్షను రద్దు చేయాలని కోర్టును కోరారు. 2,33,248 మంది అభ్యర్థులు గ్రూప్-1 ప్రిలిమ్స్‌కు హాజరయ్యారని జూన్ 12న టీఎస్‌పీఎస్సీ వెల్లడించిందని అభ్యర్థులు కోర్టుకు వివరించారు. అయితే 2,33,506 మంది పరీక్ష రాశారంటూ జూన్ 28న వెబ్‌నోట్‌లో ప్రకటించిందని పేర్కొన్నారు. అభ్యర్థుల పిటిషన్లను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను రద్దుచేస్తూ శనివారం తీర్పు వెలువరించింది. ఆ పరీక్షను మళ్లీ నిర్వహించాలని నియామక సంస్థను ఆదేశించింది. అయితే హైకోర్టు తీర్పుపై టీఎస్‌పీఎస్సీ సమాలోచన చేస్తున్నది. న్యాయనిపుణులతో సంప్రదింపులు జరుపుతున్నది. ఆ తీర్పును సవాల్ చేస్తూ డివిజన్ బెంచ్‌కు వెళ్లనున్నట్టు తెలిసింది.

దిగజారుతున్న టీఎస్‌పీఎస్సీ ప్రతిష్ట

ఒకవైపు ప్రశ్నాపత్రాల లీకేజీ, ఇంకోవైపు పరీక్షల రద్దుతో టీఎస్‌పీఎస్సీ ప్రతిష్ట రోజురోజుకూ దిగజారుతున్నది. దీంతో పరీక్షల నిర్వహణ ప్రక్రియ సమర్థవంతంగా చేయకపోవడం వల్ల నిరుద్యోగుల విశ్వాసాన్ని కోల్పోతున్నది. ఇంకోవైపు నియామకాల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చాల్సిన టీఎస్‌పీఎస్సీ వారి మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తూ నిత్యం వార్తల్లో నిలుస్తున్నది. అందుకే టీఎస్‌పీఎస్సీ పనితీరును రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ప్రశ్నాపత్రాల లీకేజీ వాస్తవమే అయినా, ...6లో

హైకోర్టు తీర్పు బీఆర్ఎస్ సర్కారుకు చెంపపెట్టు

- ఇప్పటికైనా తీరు మార్చుకోండి
- సీఎం కేసీఆర్‌కు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



గ్రూప్-1 (ప్రిలిమినరీ) పరీక్షను మరోసారి నిర్వహించాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు బీఆర్ఎస్ సర్కారుకు చెంపపెట్టు అని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకోవాలంటూ ...13లో

టీఎస్‌పీఎస్సీ, ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణం : సీపీఐ(ఎం)



గ్రూపు-1 ప్రిలిమ్స్ రద్దుకు టీఎస్‌పీఎస్సీ, ప్రభు త్వ నిర్లక్ష్యమే ప్రధాన కార ణమనీ, తక్షణమే సమర్థ వంతమైన బోర్డును ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. గ్రూపు-1 ప్రిలిమ్స్‌ను హైకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో జరిగిన నష్టానికి టీఎస్‌పీఎస్సీ, ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. వివిధ కేటగిరీ పరీక్ష పేపర్లు లీక్ కావడం, దీనిలో సిబ్బంది పాత్ర ఉండటంతో టీఎస్‌పీఎస్సీ అప్రతిష్ట మూటగట్టుకుందని విమర్శించారు. ఇది జరిగిన ...13లో

ఇకపై తానా అంటే
తందానా...!
పాలకుల చెప్పుచేతల్లో ఎన్నికల కమిషన్

- సంస్థ స్వతంత్రతను దెబ్బతీస్తున్న మోడీ ప్రభుత్వం
- సుప్రీం ఆదేశాలూ బేఖాతరు



న్యూఢిల్లీ : దేశంలో స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ కీలక పాత్ర పోషిస్తుందన్న విషయం తెలిసిందే. అయితే స్వయం ప్రతిపత్తి కలిగిన ఆ సంస్థను తన అదుపాజ్ఞల్లో ఉంచుకునేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం చేయని ప్రయత్నమంటూ లేదు. తాజాగా ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర అధికారుల నియామకాలు, వారి సర్వీసు నిబంధనల విషయంలో పార్లమెంటులో మోడీ ప్రభుత్వం ప్రతిపాదించిన మార్పులు ప్రజాస్వామ్యవాదులందరికీ ఆందోళన కలిగిస్తున్నాయి. ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియ నుండి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్‌ను తప్పించడంపై ప్రతిపక్షాలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నాయి. గతంలో నియామక కమిటీలో ప్రధాన న్యాయమూర్తి, ప్రధాని, ప్రతిపక్ష నేత సభ్యులుగా ఉండేవారు. ఇప్పుడు ప్రధాన న్యాయమూర్తిని తొలగించగా ఏర్పడిన ఖాళీని ప్రధాని నామినేట్ చేసే కేంద్ర మంత్రితో భర్తీ చేస్తారు. అంటే త్రిసభ్య కమిటీలో ప్రతిపక్ష నాయకుడు కేవలం ప్రేక్షక పాత్రకే పరిమితమవుతాడు.

ఎన్నికల కమిషన్‌లో ఒక కమిషనర్ పదవి ఫిబ్రవరిలో ఖాళీ అవుతుంది. ఆ స్థానంలో ప్రభుత్వం తనకు ఇష్టమైన వ్యక్తిని నియమించుకునే అవకాశం ఇప్పుడు ఏర్పడింది. గతంలో అనూప్ బరన్వాల్, కేంద్రం మధ్య నెలకొన్న వివాదంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని చేర్చారు. ఇప్పుడు కేంద్రం తీసుకున్న నిర్ణయం సుప్రీం తీర్పును కాలరాస్తోంది. అసలు ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర కమిషనర్ల నియామకంపై రాజ్యాంగం, న్యాయస్థానాలు ఏం చెబుతున్నాయి?

పారదర్శకత కోసం పిటిషన్లు

రాజ్యాంగంలోని 324(2) అధికరణ ప్రకారం పార్లమెంట్ చట్టాలకు అనుగుణంగా ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిస్తారు. అయితే ఇప్పటి వరకూ వీరి నియామకాలపై ఎలాంటి చట్టాలు చేయలేదు. ఎన్నికల కమిషనర్ల నియామకం మరింత పారదర్శకంగా ఉండేలా చూడాలంటూ దాఖలైన పలు పిటిషన్లపై గతంలో సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం కొలీజియం వ్యవస్థ లేదా కమిటీని ఏర్పాటు చేయాలని, ప్రత్యేక సచివాలయాన్ని ఏర్పాటు చేసి సుప్రీంకోర్టు తరహాలో అధికారాలు కల్పించాలని పిటిషనర్లు కోరారు. ఎన్నికల కమిషనర్ల నియామకంలో ప్రభుత్వ పాత్ర ఉండరాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. కమిషనర్ల నియామకం విషయంలో విధివిధానాలను రూపొందిస్తూ పార్లమెంట్ చట్టం చేయాలని సూచించింది. అయితే ఆ పని ఇప్పటి వరకూ జరగలేదు.

శేషన్, లింగ్డోల హయాంలో...

టీఎన్ శేషన్ హయాంలో ఎన్నికల కమిషన్ ...13లో

మల్కాజిగిరి నుంచే పోటీ
ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

- కేసీఆర్ హామీతోనే రాజకీయాల్లోకి నా కుమారుడు
- అన్ని సర్వేల్లోనూ మేమే నెంబర్ వన్‌గా ఉన్నాం



నవతెలంగాణ-సిటీబ్యూరో

మల్కాజిగిరి నియోజకవర్గం నుంచే తాను పోటీ చేస్తానని ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్పష్టం చేశారు. తాను పోటీ చేసే స్థానాలపై వస్తున్న వార్తలపై మైనంపల్లి శనివారం స్పందించారు. ఆయన తన నివాసం వద్ద మీడియాతో మాట్లాడుతూ.. మల్కాజిగిరి ప్రజలను తాను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. తనకు పదవికన్నా కార్యకర్తలే ముఖ్యమని, వారి కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధమేనని వ్యాఖ్యానించారు. కొందరు కావాలనే సోషల్ మీడియాలో తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్, మేడ్చల్ నియోజకవర్గాల నుంచి పోటీ ...13లో

షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు
రెండు, మూడు నెలల సమయమే ఉంది

- అక్టోబర్‌లో కేంద్ర బృందం రాక
- నిర్వహణకు చురుగ్గా ఏర్పాట్లు
- తొలిదశ ఈవీఎంల తనిఖీ పూర్తి
- రాష్ట్ర ఎన్నికల సీఈఓ వికాస్ రాజ్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ తెలిపారు. రెండు, మూడు నెలల సమయం మాత్రమే ఉందని వ్యాఖ్యానించారు. బీఆర్‌కే భవన్‌లో సాధారణ ఎన్నికల కోసం ఏర్పాటుచేసిన మీడియా సెంటర్‌ను సీఈవో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి జిల్లాల్లో అధికారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా 15 లక్షల మంది ఓటర్లుగా చేరారని చెప్పారు. ఇందులో ముఖ్యంగా యువత, మహిళా ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టినట్టు వివరించారు. కొత్తగా 18 నుంచి 19 ఏండ్ల వయసున్న 6.99 లక్షల మంది యువ ఓటర్లను నమోదు చేయించినట్టు తెలిపారు. మహిళా ఓటర్ల సంఖ్య పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నట్టు విలేకర్లు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా జరుగుతుందనీ, ...13లో



సనాతన ధర్మంపై
మాట్లాడినందుకే...
ఉదయనిధి స్టాలిన్‌ను టార్గెట్ చేశారు : కమల్‌హాసన్



కోయంబత్తూర్ : సనాతన ధర్మంపై తమిళనాడు క్రీడా శాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా సంచలనమైన విషయం తెలిసిందే. అత్యున్నత న్యాయస్థానం స్టాలిన్‌కు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యమ్ పార్టీ అధినేత కమల్‌హాసన్ స్పందించారు. సనాతన ధర్మంపై మాట్లాడినందుకే ఉదయనిధి స్టాలిన్‌ను బీజేపీ టార్గెట్ చేసిందని అన్నారు. కోయంబత్తూరులో జరిగిన పార్టీ సమావేశంలో కమల్‌హాసన్ మాట్లాడుతూ.. 'సనాతన ధర్మంపై మాట్లాడినందుకే బీజేపీకి ఇప్పుడు ఉదయనిధి స్టాలిన్ టార్గెట్ అయ్యారు. సనాతన ధర్మం గురించి గతంలో ఉదయనిధి తాత, డీఎంకే నేత ఎం. కరుణానిధితోపాటు పలువురు నేతలు మాట్లాడారు' అని ...13లో

చంద్రబాబును విచారించిన సీఐడీ
రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో 6 గంటల పాటు ప్రశ్నించిన అధికారులు



రాజమహేంద్రవరం : స్కిల్ డవలప్‌మెంట్ స్కామ్ కేసులో ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులోని కాన్ఫరెన్స్ హాలులో చంద్రబాబును సీఐడీ అధికారుల బృందం శనివారం విచారించింది. ఈ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న చంద్రబాబును రెండు రోజులపాటు విచారించేందుకు సీఐడీకి కోర్టు అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తొలిరోజు విచారణ 9.30 గంటలకు ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల వరకూ కొనసాగింది. సీఐడీ ...13లో

ఆసియా అబ్బురపడేలా..!
అట్టహాసంగా ఆరంభ వేడుకలు

- 19వ ఆసియా క్రీడలు ఆరంభం
- చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రకటన


వివరాలు ఆటలులో..





బీజేపీ ఎంపీ బిధూరిని
సస్పెండ్ చేయాలి!
వివాదాన్ని సభా హక్కుల కమిటీకి నివేదించాలి

- స్పీకర్‌పై ప్రతిపక్షాల ఒత్తిడి
- నాలుగు పార్టీల నేతల లేఖలు


బీజేపీ ఎంపీ రమేష్ బిధూరి

న్యూఢిల్లీ : బీఎస్పీ ఎంపీ దనీష్ అలీపై గురువారం రాత్రి లోక్‌సభ వేదికగా దూషణలకు దిగిన బీజేపీ ఎంపీ రమేష్ బిధూరిని సస్పెండ్ చేయాలని ప్రతిపక్షాలు స్పీకర్ ఓం బిర్లాను కోరాయి. మొత్తంగా ఈ అంశాన్ని సభా హక్కుల కమిటీకి ప్రస్తావించాలని నాలుగు ప్రతిపక్షాలు స్పీకర్‌కు విజ్ఞప్తి చేశాయి. ఈ మొత్తం వివాదంలో అత్యంత నెమ్మదిగా ప్రతిస్పందించింది బీజేపీ అధ్యక్షురాలు మాయావతినే. బిధూరిపై బీజేపీ సముచితమైన చర్య తీసుకోకపోవడం విచారకరమని మాయావతి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సభా హక్కుల కమిటీ తన దర్యాప్తును పూర్తి చేసేవరకూ ఎంపీ బిధూరిని సస్పెండ్ చేయాలని కోరుతూ లోక్‌సభలో కాంగ్రెస్ నేత అదిర్ రంజన్ చౌదరి, డీఎంకే ఎంపీ కనిమొళి, ఎన్సీపీ నేత సుప్రియా శూలె, టీఎంసీ నేత అపురూప పొద్దార్ స్పీకర్‌కు లేఖ రాశారు. ఇండియా ఫోరమ్‌లోని ఇతర సభ్య పార్టీల నుండి కూడా మరిన్ని లేఖలు రానున్నట్టు సమాచారం.

ఒక మైనారిటీ కమ్యూనిటీకి చెందిన సభ్యునిపై పార్లమెంట్ చరిత్రలోనే ఎన్నడూ ఇలాంటి మాటలు ఉపయోగించలేదని అదిర్ రంజన్ చౌదరి తన లేఖలో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు ఇప్పటికే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చేసినందున వీటిని రికార్డుల నుంచి తొలగించినా పెద్ద ప్రభావమేమీ వుండదన్నారు. శుక్రవారం ...13లో

బీఆర్ఎస్ X బీసీ
అక్కడ సరే.. ఇక్కడి మాటేమిటి...?

- శాసనసభ, మండలి, మంత్రివర్గంలో మా స్థానాలెన్ని..?
- తొలి జాబితాలో మాకు దక్కిన స్థానాలెన్ని?
- అధికార పార్టీపై బీసీ నేతల గుస్సా
- మిగిలిన స్థానాల్లోనైనా పరిశీలించాలంటూ డిమాండ్
- కారు పార్టీకి కొత్త చిక్కులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అధికార బీఆర్ఎస్‌పై రాష్ట్రంలోని బీసీ, ఎంబీసీ నేతలు గుర్రుగా ఉన్నారు. అదే పార్టీకి చెందిన బడుగు, బలహీన వర్గాల (బీసీ) నాయకులు, అత్యంత వెనుకబడిన కులాల(ఎంబీసీ)కు చెందిన లీడర్లు సైతం సీఎం కేసీఆర్ వ్యవహారశైలిపై గుస్సా అవుతున్నారు. ఎన్నికల వేళ ఈ వ్యవహారం గులాబీ పార్టీకి లేనిపోని తలనొప్పులు తెచ్చేదిగా ఉంది. కేంద్రంలోని మోడీ సర్కార్ ఇటీవల మహిళా బిల్లును ముందుకు తెచ్చిన సంగతి విదితమే. ఆ బిల్లుకు మద్దతునిచ్చిన బీఆర్ఎస్... మరో ప్రధాన డిమాండ్‌ను తెరపైకి తెచ్చింది. చట్టసభల్లో బీసీ మహిళలకు, బీసీలకు రిజర్వేషన్లు కల్పించటంతోపాటు కులగణన చేపట్టాలంటూ ఆ పార్టీ కోరుతోంది. మహిళా బిల్లులో ఓబీసీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించ లేదనే అంశాన్ని అది ప్రస్తావిస్తోంది. ఇదే అంశంపై ఇప్పుడు రాష్ట్రంలోని బీసీ, ఎంబీసీ నేతలు బీఆర్ఎస్‌ను నిలదీస్తున్నారు. తెలంగాణ వచ్చిన కొత్తలో సీఎం కేసీఆర్ సకల జనుల సర్వే అంటూ ఒక కార్యక్రమాన్ని రూపొందించి, ఒక్కరోజుల్లో ఆ సర్వేను పూర్తి చేయించారు. కానీ అందులో వచ్చిన వివరాలను మాత్రం ఇప్పటి వరకూ వెల్లడించలేదు. ఇదే ఇప్పుడు ఆ పార్టీకి సమస్యగా తయారవుతోంది.

రాష్ట్రంలో మొత్తం 119 అసెంబ్లీ, 17 పార్లమెంటు స్థానాలున్నాయి. వీటిలో బీసీలు, ఎంబీసీలకు బీఆర్ఎస్ ఇచ్చిన ప్రాధాన్యత నామమాత్రమేనని ఆయా తరగతుల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత అసెంబ్లీలో అన్ని పార్టీల నుంచి 19 మందే బీసీ ఎమ్మెల్యేలుగా ఉన్నారు. నెల క్రితం విడుదల చేసిన గులాబీ పార్టీ తొలి జాబితాలో 115 మంది అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్, అందులో బీసీలకు కేవలం 23 స్థానాలనే కేటాయించారు. ఇదే సమయంలో ఓసీ సామాజిక తరగులకు మొత్తంగా 63 సీట్లను కేటాయించటం గమనార్హం. ఈ 115 పోను మిగిలిన నాలుగు స్థానాల్లో కూడా (జనగామ పల్లా రాజేశ్వరరెడ్డి, నర్సాపూర్ సునీతా లక్ష్మారెడ్డితోపాటు మల్కాజ్‌గిరి నుంచి కూడా ఓసీనే బరిలోకి దించే అవకాశం) ఓసీలకే ప్రాధాన్యతనివ్వటంపై బీసీ నేతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు శాసనమండలిలో ఉన్న 40 మంది సభ్యుల్లో అన్ని పార్టీల నుంచి కలిపి కేవలం ఆరుగురు బీసీలకే స్థానం దక్కిందని వారు వాపోతున్నారు.

మరోవైపు బీసీల్లో బలమైన సామాజిక తరగతిగా ఉన్న ముదిరాజ్‌లకు బీఆర్ఎస్ ...13లో

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	59,950	▲	110
క్యారెట్లు	54,950	▲	100
కిలో వెండి	75,800	▲	300



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 122
రిటైల్ (లైవ్)	రూ. 144
స్కిన్‌తో	రూ. 209
స్కిన్‌లెస్	రూ. 238

మెగా డీఎస్సీని ప్రకటించాలి

- 13,086 ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి
- టీజేఎస్ అధినేత కోదండరామ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో హామీ ఇచ్చినట్టుగా 13,086 ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని టీజేఎస్ అధినేత కోదండరామ్ డిమాండ్ చేశారు. 5,089 ఉపాధ్యాయ కొలువులకు నోటిఫికేషన్ ఇవ్వడం సరైంది కాదనీ, మెగా డీఎస్సీని ప్రకటించాలని కోరారు. శనివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో డీఎస్సీ అభ్యర్థుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో సీఎం ఇచ్చిన మాటను అమలు చేయకపోవడం రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. 13,086 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ అభ్యర్థులు ముఖ్యమంత్రికి ఉత్తరాలు రాయాలని కోరారు. కోచింగ్ కేంద్రాల్లో సంతకాల సేకరణను చేపట్టాలని సూచించారు. 5,089 ఉపాధ్యాయ కొలువుల భర్తీ అభ్యర్థులు అసంతృప్తిగా ఉన్న విషయాన్ని నిరంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీలో తీవ్రంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు అందుకు నిదర్శనమని అన్నారు. రాతపరీక్షలను నిర్వహించాలి కానీ ఉద్యోగాలు ఇవ్వొద్దన్న ధోరణితో ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఇలా వ్యవహరిస్తున్నదని చెప్పారు. ప్రశ్నాపత్రం లీకేజీ కారణంగా నిరుద్యోగ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అన్నారు. ఓట్ల మీద ఉన్న ధ్యాస ఉద్యోగాల భర్తీపై ఈ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. విద్యారంగం, కొలువుల భర్తీ ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాల్లో లేవని చెప్పారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందనీ, పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు నీల వెంకటేశ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, పీడీఎస్‌యూ నాయకులు నాగేశ్వరరావు, బీఎస్పీ నగర అధికార ప్రతినిధి అరుణ, ఓయూ జేఏసీ నాయకులు మహేష్, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యూజీసీ ఎరియర్స్ విడుదల

- ప్రొఫెసర్ల బదిలీలకు పచ్చజెండా
- ఉత్తర్వులను వైద్య సంఘాల ప్రతినిధులకు అందజేసిన మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. యూజీసీ ఎరియర్స్‌ను విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది. దీంతో పాటు డిఎంఇ పరిధిలో పని చేస్తున్న ప్రొఫెసర్ల బదిలీకి పచ్చ జెండా ఊపింది. నెలరోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించింది. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కాపీలను ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్ రావు వైద్య సంఘాల ప్రతినిధులకు స్వయంగా అందజేశారు. కార్యక్రమంలో టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైద్య సిబ్బందికి ఎటువంటి లోటు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం చూసుకుంటున్నదని చెప్పారు. గతంలో 20 ఏండ్ల సర్వీస్ తర్వాత ప్రొఫెసర్ ప్రమోషన్లు వచ్చేవనీ, ప్రస్తుతం ఏడేండ్ల సర్వీసు నిండిన వెంటనే ప్రొఫెసర్ పదోన్నతి పొందుతున్నట్టు తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో కొందరు అసిస్టెంట్, మరికొందరు అసోసియేట్ ప్రొఫెసర్లుగా రిటైర్డ్ అవుతున్నారని గుర్తు చేశారు. కొత్తగా క్రియేట్ అయిన ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఇప్పటికే పని చేస్తున్న ప్రొఫెసర్లకు ముందుగా అవకాశం ఇచ్చి, మిగిలిన పోస్టుల్లో పదోన్నతుల ద్వారా నింపాలని అనుకుంటున్నామని చెప్పారు.

సీఎం కేసీఆర్‌కు, హరీశ్ రావుకు ధన్యవాదాలు

జీవో ప్రతులు అందుకున్న అనంతరం తెలంగాణ బోధనా వైద్యుల సంఘం సీఎం కేసీఆర్ కు, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. హరీశ్ రావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీటీజీడీఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ అన్వర్, డాక్టర్ జలగం తిరుపతి రావు, ఉపాధ్యక్షులు కిరణ్ మాదాల, కోశాధికారి కిరణ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సలాసర్ టెక్నోకు భారీ ఇపిసి కాంట్రాక్ట్

హైదరాబాద్ : ఆఫ్రికా విద్యుత్ ట్రాన్స్‌మిషన్‌లో భారీ కాంట్రాక్ట్ దక్కినట్టు సలాసర్ టెక్నో ఇంజనీరింగ్ లిమిటెడ్ (ఎస్‌టిఇఎల్) వెల్లడించింది. భారీ ఉక్కు నిర్మాణాల తయారీలో ఉన్న సలాసర్ టెక్నో టెలికాం, పవర్, రైల్వేలు మరియు ఇతరాలతో సహా విభిన్న శ్రేణి పరిశ్రమలకు కావాల్సిన ఉక్కు నిర్మాణాలు, ఇపిసి సొల్యూషన్లను అందిస్తుంది. తాజాగా 110 కెవి ట్రాన్స్‌మిషన్ లైన్ ఏర్పాటు కోసం రువాండలోని ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి 9.40 మిలియన్ డాలర్ల (రూ.75.23 కోట్లు) కాంట్రాక్ట్‌ను దక్కించుకున్నట్లు వెల్లడించింది. ఆఫ్రికన్ రీజియన్‌లోని రులిండో-గికుంబి ట్రాన్స్‌మిషన్ లైన్‌ను 18 నెలల్లో పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపింది.

ట్విట్టర్ ఇండియా హెడ్ రాజీనామా

న్యూఢిల్లీ : సోషల్ మీడియా దిగ్గజం ఎక్స్ (ట్విట్టర్) ఇండియా, సౌత్ ఏసియా పాలసీ హెడ్ సమీరన్ గుప్తా అనుహ్యంగా తన పదవీకి రాజీనామా చేశారు. పలు కోర్టు వివాదాలు, వచ్చే ఏడాది దేశంలో ఎన్నికలు జరగనున్న వేళ ఎక్స్‌లోని ఓ ప్రధాన బాధ్యుడు వైదొలగడం గమనార్హం. కంటెంట్ తొలగింపు విషయంలో ఎక్స్, కేంద్ర ప్రభుత్వం మధ్య న్యాయ వివాదాలు నెలకొన్నాయి. అనేక మార్లు కంటెంట్ తొలగించాలని ప్రభుత్వం ఒత్తిడి తెస్తోన్నప్పటికీ ఎక్స్ తొలగించడం లేదన్నది ఆరోపణ. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది ఎన్నికలు వేళ కంటెంట్ విషయంలో మున్ముందు భారీ సవాళ్లు నెలకొన్న నేపథ్యంలో సమీరన్ వైదొలిగి ఉండొచ్చని నిపుణులు భావిస్తున్నారు.

టీఎస్పీఎస్సీ బోర్డును వెంటనే రద్దు చేయాలి

- కొత్త బోర్డు నియామకం చేసి గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించాలి
- ఓయూలో విద్యార్థులు, నిరుద్యోగుల ర్యాలీ


నవతెలంగాణ-ఓయూ



టీఎస్పీఎస్సీ బోర్డును వెంటనే రద్దు చేయాలని ఓయూ విద్యార్థులు, నిరుద్యోగులు డిమాండ్ చేశారు. గ్రూప్ - 1 ప్రిలిమ్స్ మళ్లీ రద్దు కావడం పట్ల శనివారం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు, నిరుద్యోగులు, గ్రూప్స్ అభ్యర్థులు ఆందోళన చేపట్టారు. యూనివర్సిటీ లైబ్రరీ నుంచి వర్సిటీ మెయిన్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ బైటాయించి టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నిరుద్యోగులు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ జనార్దన్ రెడ్డితో కలిసి మార్కెట్‌లో చేపలను అమ్మినట్టు ప్రతి పేపర్‌నూ అమ్ముతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం మీద, టీఎస్‌పీఎస్సీ బోర్డు మీద తమకు నమ్మకం లేదన్నారు. ఎన్నో ఆశలతో తమ తల్లిదండ్రులు, కూలి పనిచేసి డబ్బులు పంపిస్తుంటే, ఏండ్ల తరబడి ఉద్యోగాల కోసం ఉస్మానియా యూనివర్సిటీ, అశోక్ నగర్, దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతాల్లో ఉంటూ చదువుకుంటున్నామని చెప్పారు. ఉద్యోగాలు సంపాదించాలనుకున్న తమకు అవినీతి పాలకుల వల్ల తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, టీఎస్పీఎస్సీ బోర్డు కుమ్మక్కై, పేపర్లను అమ్ముకుంటూ తమ జీవితాలను నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెండ్లీలు చేసుకోకుండా గడ్డాలు పెంచుకొని, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న ఎంతోమంది అభ్యర్థుల ఉసురు బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగులుతుందని హెచ్చరించారు. రాజ్యాంగబద్ధమైన టీఎస్‌పీఎస్సీ బోర్డును అవినీతిమయం చేసి, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న బోర్డు చైర్మెన్‌ను తక్షణమే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బోర్డును రద్దు చేసి, నూతన టీఎస్‌పీఎస్సీ ఏర్పాటు చేశాక తిరిగి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో ప్రతి విద్యార్థి, నిరుద్యోగి గ్రామ గ్రామాన తిరిగి కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థి నేతలు క్రాంతి, నరసింహన, రవితేజ, నగేష్, వెంకట్ నాయక్, మేడే శ్రీను, గణేష్, శాంతి కుమార్, విద్యార్థులు నిరుద్యోగులు పాల్గొన్నారు.

ఫోన్ పే యాప్ స్టోర్ ఆవిష్కరణ

- ఇండస్ పేరుతో విడుదల
- తొలి ఏడాది డెవలపర్లకు ఉచితం
- గూగుల్ ప్లే, ఆపిల్‌లకు పోటీగా అభివృద్ధి



న్యూఢిల్లీ : యాప్ స్టోర్లలో గుత్తాధిపత్యం కలిగిన గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ యాప్ స్టోర్లకు పోటీని ఇవ్వడానికి ప్రముఖ చెల్లింపుల వేదిక సంస్థ ఫోన్ పే రంగంలోకి దిగింది. కొత్తగా యాప్ స్టోర్‌ను అభివృద్ధి చేసింది. తన సేవల విస్తరణలో భాగంగా యాప్ సేవల కోసం సొంతంగా 'ఇండస్ యాప్ స్టోర్' పేరుతో అందుబాటులోకి తెచ్చింది. ఈ స్టోర్‌లో భారత్ యాప్ డెవలపర్లు తమ యాప్స్‌ను రిజిస్టర్ చేసుకుని ఉచితంగా అప్‌లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తుంది. 13 భాషల్లో యాప్ స్టోర్ సేవలు అందుబాటులో ఉంటాయి.

2015లో ఆకాశ్ డోంగ్రే, సుధీర్ బి, రాకేశ్ దేశ్‌ముఖ్ అనే ఐఐటియన్ల ఆలోచనలతో 'ఇండస్ యాప్' స్టోర్ రూపుదిద్దుకుంది. భారతీయ స్మార్ట్ ఫోన్ వినియోగదారులకు చేయూత ఇవ్వడానికి.. వారి చాయిస్‌కు అనుగుణంగా కంటెంట్ అందించేందుకు 'ఇండస్ ఒఎస్' అనే యాప్ కంటెంట్ డిస్కవరీ ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేశారు. అమెరికా కేంద్రంగా పని చేస్తున్న ఇ-కామర్స్ సంస్థ వాల్‌మార్ట్ అనుబంధ సంస్థగా ఉన్న ఫోన్‌పే రూపొందించిన 'ఇండస్ యాప్' స్టోర్‌కు సాంసంగ్ వెంచర్ క్యాపిటల్ ఆర్మ్ మద్దతు అందిస్తోంది. యాప్ డెవలపర్లు ఏడాది తర్వాత స్వల్ప ఫీజు చెల్లించాల్సి ఉంటుందని.. యాప్స్ డెవలపర్స్ నుంచి ప్లాట్ ఫామ్ ఫీజు లేదా చార్జీ వసూలు చేయబోవడం లేదని ఫోన్ పే తెలిపింది. యాప్ డెవలపర్లు తమకు నచ్చిన పేమెంట్ గేట్‌వేను ఉచితంగా ఇంటిగ్రేట్ చేసుకోవచ్చని పేర్కొంది. గూగుల్ ప్లే స్టోర్ గానీ, ఆపిల్ యాప్ స్టోర్ గానీ అన్ని యాప్‌లను అనుమతించడం లేదు. యాప్‌లు రూపొందించిన డెవలపర్ల నుంచి ప్రతియేటా 15-25 శాతం ఫీజు వసూలు చేస్తున్నాయి. గూగుల్, ఆపిల్ సంస్థలు పేమెంట్ ప్రాసెసింగ్ సిస్టమ్ ఎంచుకోకుండా డెవలపర్లను నియంత్రిస్తున్నాయి. దీంతో వీటిపై యాప్ డెవలపర్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ సమస్యకు తమ ఇండస్ యాప్‌స్టోర్ ప్రత్యామ్నాయం కాగలదని ఫోన్ పే పేర్కొంది.

'వచ్చే మూడేళ్లలో భారత్‌లో 100 కోట్ల మందికిపైగా స్మార్ట్ ఫోన్ వినియోగదారులు ఉంటారు. ఈ నేపథ్యంలో న్యూ జనరేషన్ అండ్ స్థానిక ఆండ్రాయిడ్ యాప్ స్టోర్ నిర్మాణానికి మంచి అవకాశం ఉంది. భారీ మార్కెట్, యాప్ డెవలపర్లు ఉన్నా.. వారు తయారు చేసే యాప్స్ పంపిణీ చేయాలంటే ఏకైక మార్గం 'గూగుల్ ప్లే స్టోర్'పైనే ఆధార పడాల్సి వస్తుంది. ఈ పరిస్థితుల్లో భారతీయుల యాప్ డెవలపర్ల కోసం విశ్వసనీయమైన ప్రత్యామ్నాయ ప్లాట్‌ఫామ్ అందించగలమన్న ఆశాభావంతో ఉన్నాం.' అని ఇండస్ యాప్ స్టోర్ సహ వ్యవస్థాపకుడు, సిపిఒ ఆకాశ్ డోంగ్రే పేర్కొన్నారు. ఈ యాప్‌స్టోర్‌తో ప్రస్తుత గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ గుత్తాధిపత్యం కొనసాగుతోన్న వేళ ఫోన్‌పే వాటికి సవాల్ విసరనుంది.

విద్యా సంస్కరణ బిల్లును నిరసిస్తూ నేపాల్‌లో టీచర్ల ఆందోళన

- మూతపడ్డ 29వేల ప్రభుత్వ పాఠశాలలు

ఖాట్మండు : విద్యా సంస్కరణ బిల్లును వ్యతిరేకిస్తూ నేపాల్‌లో వేలాదిమంది ఉపాధ్యాయులు బుధవారం నుండి నిరసన కార్యాచరణకు దిగారు. ఖాట్మండులో టీచర్లు ప్రదర్శనలు నిర్వహించారు. రాజధానిలో మొత్తంగా పాఠశాలలు మూతపడ్డాయి. పార్లమెంట్ భవనం నుండి కీలక మంత్రిత్వ శాఖల కార్యాలయాలకు దారి తీసే ప్రధాన వీధిని దిగ్బంధిస్తూ టీచర్లు ప్రదర్శన నిర్వహించారు. దీంతో రాజధాని నట్టనడిబొడ్డున ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. వందలాదిమంది పోలీసులు ముళ్ళ కంచె వేసి రోడ్డును బ్లాక్ చేశారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలలను స్థానిక నియంత్రణ కిందకు తీసుకురావాలన్నది బిల్లులో ఒక నిబంధనగా వుంది.

మణిపూర్‌లో ఇంటర్నెట్ సేవలు పునరుద్ధరణ : సీఎం బీరెన్ సింగ్

ఇంఫాల్ : రెండు జాతుల మధ్య ఘర్షణలతో గత నాలుగు నెలలుగా అట్టుడుకుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో ఇంటర్నెట్ సేవలు పునరుద్ధరించారు. మే 3న కుకీ, మైతీ కమ్యూనిటీల మధ్య నెలకొన్న ఘర్షణలతో ప్రభుత్వం ఇంటర్నెట్ సేవలను నిలిపివేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి అక్కడ ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితులు మెరుగుపడటంతో ఇంటర్నెట్ సేవలను తిరిగి పూర్తి స్థాయిలో పునరుద్ధరించినట్టు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ శనివారం ప్రకటించారు. రాష్ట్రంలో ఇంటర్నెట్ సేవలు నిలిపివేయడంతో.. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆరోగ్య సదుపాయాలు సహా వివిధ రంగాలపై తీవ్ర ప్రభావం పడింది. దీనిపై సమీక్షించిన ప్రభుత్వం తాజాగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు అధికారులు వెల్లడించారు.

రూ.7.5 లక్షల కోట్ల అక్రమాలపై నోరువిప్పండి

- కాగ్ నివేదికపై ప్రధాని మౌనాన్ని ప్రశ్నించిన తమిళనాడు సీఎం స్టాలిన్

చెన్నై : మోడీ ప్రభుత్వ హయాంలో సుమారు 7.5 లక్షల అక్రమాలు జరిగినట్టు కాగ్ తన నివేదికలో పేర్కొందని, దీనిపై ప్రధాని మౌనం వీడాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ డిమాండ్ చేశారు. 2024 ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. కాషాయ పార్టీ ఆగడాలను ఆపేందుకు ప్రజలంతా ఏకం కావాలన్నారు. మత, విభజన, నిరంకుశ, కార్పొరేట్ రాజకీయాలను తరిమికొట్టాలన్నారు. 'స్పీకింగ్ ఫర్ ఇండియా' పేరుతో కేంద్రప్రభుత్వ తీరును నిరసిస్తూ డీఎంకే ఆధ్వర్యాన స్టాలిన్ ప్రసంగ వీడియోలను ఎక్స్‌లో పోస్ట్ చేస్తున్న సంగతి తెలిసిందే. కాగ్ ఇచ్చిన నివేదికపై మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారని తాజా కార్యక్రమంలో సీఎం ప్రశ్నించారు. ఇండియా కూటమి అవినీతికి పాల్పడుతున్నట్లు మోడీ ఆరోపిస్తున్నారని, కానీ మోడీ పాలనలో దాగిన అవినీతిని కాగ్ ఎత్తిచూపిందని తెలిపారు. ఆ రిపోర్టును మీరు చదివారా? ప్రత్యేక పార్లమెంట్ సెషన్‌లో దాని గురించి చర్చించారా? అని స్టాలిన్ ప్రధానిని ప్రశ్నించారు.

బీజేపీ ప్రభుత్వంలో అయిదు సీలు ఉన్నాయని, కమ్యూనలిజం (మతతత్వం), కరప్షన్ (అవినీతి), కార్పొరేట్ పెట్టుబడిదారులు (కార్పొరేట్ క్యాపిటలిజం), చీటింగ్, వ్యక్తిత్వ హననం (క్యారెక్టర్ అసాసినేషన్)లకు పాల్పడుతోందని స్టాలిన్ విమర్శించారు.

26న హైదరాబాద్‌లో బీసీల సమావేశం

- మద్దతు ప్రకటించిన బీఆర్ఎస్
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో ఆర్ కృష్ణయ్య భేటీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

చట్టసభల్లో బీసీ మహిళలకు, బీసీలకు రిజర్వేషన్లు కల్పించటంతోపాటు కులగణన చేపట్టాలన్న డిమాండ్‌తో ఈ నెల 26న జల విహార్‌లో బీసీ సంఘాలు నిర్వహించ తలపెట్టిన సమావేశానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మద్దతు ప్రకటించారు. శనివారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఎమ్మెల్సీ కవితతో సమావేశమై బీసీ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. బీసీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. బీసీలు ఆర్థికంగా బలపడాలన్న ఆలోచనతో బీసీ బంధు పథకాన్ని తీసుకొచ్చామని తెలిపారు. కుల వృత్తులకు ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా రాయితీలు ప్రోత్సాహకాలను అందిస్తూ వారికి తెలంగాణ ప్రభుత్వం అండగా నిలబడుతుందని కవిత పేర్కొన్నారు. బీసీ వర్గాల్లో అత్యంత వెనుకబడిన కులాల వారిని కూడా ప్రభుత్వం విస్మరించడం లేదని చెప్పారు. బీసీ ఉద్యమానికి తెలంగాణ నుంచే శంఖారావం పూరిస్తామని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ప్రకటించారు. తాము చేపట్టే ఉద్యమానికి బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన సంపూర్ణ సహకారం, మద్దతును ప్రకటించారని తెలిపారు

పాలమూరు-రంగారెడ్డిపై విపక్షాలది దుష్ప్రచారం: నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. ప్రాజెక్టును అడ్డుకునేందుకు విపక్షాలు విశ్వప్రయత్నాలు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును జూరాల నుంచి మొదలు పెట్టాలని మొదట విపక్షాలు వాదించాయనీ, అటవీప్రాంతంలో ప్రాజెక్టు నిర్మిస్తున్నామని ఫిర్యాదు చేశాయని గుర్తు చేశారు. 'విపక్షాలు రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశాయి. చివరికి గ్రీన్ ట్రిబ్యునల్‌లో సైతం ఫిర్యాదు చేశాయి. అన్ని అడ్డంకులను దాటుకుని ప్రాజెక్టు ప్రారంభించాం. ప్రాజెక్టు రీడిజైన్‌తో ముంపు ప్రాంతాల పరిధి తగ్గింది. తక్కువ ముంపుతో ఎక్కువ ప్రయోజనం కలిగేలా కేసీఆర్ దృష్టి పెట్టారు' అని పేర్కొన్నారు. జూరాల కింద ప్రతిపాదించిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద 32 గ్రామాలు, 85వేల ఎకరాల సేకరణ ఉందని వివరించారు. రీడిజైన్ చేసిన పాలమూరు,రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో కేవలం 27వేల ఎకరాల భూసేకరణ, మూడు పెద్ద గ్రామాలు, 8 చిన్న తండాలు మాత్రమే ఉన్నాయని గుర్తు చేశారు. తక్కువ ముంపుతో ఎక్కువ ప్రయోజనం కలిగేలా ఉందని తెలిపారు. కృష్ణానదిలో ఎక్కువ నీటి లభ్యత ఉన్నది తుంగభద్ర బేసిన్‌లోనేనని వివరించారు సుదీర్ఘ అనుభవం ఉన్న ఇంజనీర్లతో మోటార్ల బిగించాయని పేర్కొన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో కూడా అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ఒక్క పంపునే ప్రారంభించారన్న ప్రాథమిక విషయం ఇప్పుడు విషం చిమ్ముతున్న నాయకులు విస్మరించడం గమనార్హమని పేర్కొన్నారు.

ప్రతిపక్షాన్ని సస్పెండ్ చేసి... ఏకపక్ష నిర్ణయాలు సరికాదు



- అసెంబ్లీలో తొడలు కొట్టడం, మీసాలు మెలేయడం పద్ధతి కాదు
- దేశంలో నిరంకుశ పాలన : వి శ్రీనివాసరావు
- కలెక్టరేట్ వద్ద ధర్నాతో ముగిసిన సీపీఐ(ఎం) పోరుబాట-పాదయాత్ర

ఒంగోలు : ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికైన అసెంబ్లీలో సమస్యలను ఎమ్మెల్యేలు గాలికి వదిలేశారని, తొడలు కొట్టడం, మీసాలు మెలేయడం సరికాదనిసిపిఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్షాన్ని సస్పెండ్ చేసి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదని తెలిపారు. దేశంలో నిరంకుశ పాలన సాగుతోందని, రాజ్యాంగ వ్యవస్థలు మోడీ కాళ్లకింద నలిగిపోతున్నాయని అన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పోరుబాట-పాదయాత్ర ముగింపు సందర్భంగా ప్రకాశం జిల్లా ఒంగోలులోని కర్నూలు రోడ్డు ఫ్లైఓవర్ వద్ద పాదయాత్ర బృందానికి ఆ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశంలో తాగునీటి కోసం జనం అల్లాడుతున్నారని, కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలకు టిడిపి ఎమ్మెల్యేలు హాజరు కావాలన్నారు. కొట్టుకుపోయిన గుండ్లకమ్మ గేటు పెట్టడం వైసిపి ప్రభుత్వానికి చేతకాలేదని విమర్శించారు. ఈ ప్రాజెక్ట్ నుంచి తాగునీరు ఇచ్చే పరిస్థితి లేదని తెలిపారు. ఒంగోలు డెయిరీని గత ప్రభుత్వం మూసివేస్తే, వైసిపి ప్రభుత్వం అమూల్ సంస్థకు అప్పగించిందని దుయ్యబట్టారు. మోడీ చెబితేనే సిఎం వైఎస్ జగన్ రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు పెంచారని, దీనిపై ప్రతిపక్షం మాట్లాడకపోతే వైసిపికి మేలు కలుగుతుందన్నారు. రాష్ట్ర పరువు తీసిన బిజెపి నాయకులను కలవడం కోసం ఒకరోజు సిఎం జగన్, ఇంకోరోజు నారా లోకేష్ ఢిల్లీకి పోతున్నారని, వారికి సిగ్గు లేదా? అని ప్రశ్నించారు. జమిలి ఎన్నికలు ఎవరు కోరారని ప్రశ్నించారు. అన్నీ తన చేతుల్లో ఉండాలనే ధోరణిలో ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నారని విమర్శించారు.

టెక్నలాజీ, టెలికం హబ్‌గా హైదరాబాద్

- ఐఎస్ఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెల్లడి

హైదరాబాద్ : అంతర్జాతీయ సంస్థలు తమ రెండో కార్యాలయాన్ని హైదరాబాద్‌లో తెరవడానికి ఆసక్తి చూపుతూ.. తమ కార్యకలాపాల విస్తరణకు వరస కడుతున్నాయని ఇండియన్ స్టాఫింగ్ ఫెడరేషన్(ఐఎస్ఎఫ్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుచితా దత్త పేర్కొన్నారు. టెక్నాలజీ, టెలికం రంగాల హబ్‌గా మారిపోవడంతో ఇక్కడి స్టాఫింగ్ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవడానికి తమ సంస్థ సిద్ధంగా ఉందని ఆమె ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జూలై 2022 నుంచి జూన్ 2023 వరకు ఐఎస్ఎఫ్‌లో ఉన్న సభ్యుల కంపెనీలు1.31 లక్షల మంది నూతన ఫార్మల్ కాంట్రాక్ట్ వర్క ర్లు తీసుకున్నారని తెలిపారు. స్టాఫింగ్ ఇండస్ట్రీ ప్రతీ ఏడాది రెండంకెల వృద్ధిని నమోదు చేస్తుందన్నారు. కాగా.. తమ సంస్థ 12.5 శాతం వృద్ధిని సాధించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో గ్లోబల్ సంస్థలు ఇక్కడ ప్లాంట్లు, కార్యాలయాలను తెరవడానికి ఆసక్తి చూపుతున్నాయన్నారు.


హైదరాబాద్‌లో...


వికారాబాద్‌లో...

సర్కార్ బెదిరింపులకు అంగన్‌వాడీలు భయపడరు

- 26న ఇందిరాపార్కు వద్ద ధర్నా
- కేసీఆర్‌కూ చంద్రబాబు గతే.. : సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి
- రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న సమ్మె
- ఖమ్మంలో ఎమ్మెల్యేల కార్యాలయాల ముట్టడి

నవతెలంగాణ-సిటీబ్యూరో/ మొఫసిల్ విలేకరులు

అరెస్టులు చేసి అక్రమ కేసులు బనాయిస్తే అంగన్‌వాడీలు రాష్ట్ర ప్రభుత్వానికి భయపడరని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సీఐయూటీ) యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి అన్నారు. తమ సమస్యల పరిష్కారం అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రెండ్రోజులు రిలే దీక్షలు చేపట్టారు. అదేవిధంగా శనివారం పలుచోట్ల ధర్నా చేశారు. ఖమ్మంలో ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలను ముట్టడించారు. వినతిపత్రాలు అందజేశారు. ఆదిలాబాద్‌లో అక్రమ అరెస్టులు, బెదిరింపులను తీవ్రంగా ఖండించారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఈసీఐఎల్ చౌరస్తాలో అంగన్‌వాడీలు చేపట్టిన ధర్నాలో పాలడుగు భాస్కర్ మాట్లాడారు. సమ్మెను అడ్డుకోవడానికి సీఎం కేసీఆర్, ఆయన భజనపరులు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. అంగన్‌వాడీలు వేతనాలు పెంచి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నట్టు తెలిపారు.బీఆర్ఎస్ పెద్ద మోసకారి ప్రభుత్వం అని, అంగన్‌వాడీలతోపాటు ఇతర కార్మికులనూ మోసం చేసిందని అన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వమే కారణం అన్నారు. అంగన్‌వాడీలకు మద్దతుగా సోమవారం సర్కార్ వద్దకు రాయబారంగా వెళ్తామన్నారు. అయినా స్పందించకపోతే ఈనెల 26న ఇందిరాపార్కు వద్ద సీఐటీయూ, ఏఐటీయూసీ సంయుక్త ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. 28వ తేదీన వినాయక నిమజ్జనం ఉందని, ఆలోపు అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుంటే వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని నిమజ్జనం చేస్తామన్నారు. సీఎం కేసీఆర్‌కు కూడా చంద్రబాబుకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఆదిలాబాద్ జిల్లాలో అంగన్‌వాడీలపై సర్కార్ కక్షపూరితంగా వ్యవహరించిందన్నారు. అక్రమ కేసులు కేసులు బనాయించారనీ, సుప్రీంకోర్టుకు వెళ్లి అయినా సరే.. అంగన్‌వాడీలను రక్షించుకుంటామన్నారు. ఆదిలాబాద్‌లో గాయపడిన అంగన్‌వాడీలకు ఆర్థిక సహాయంగా సేకరించిన రూ.5వేలను ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్‌కు అంగన్‌వాడీలు అందజేశారు.

నల్లగొండ జిల్లా కేంద్రంలోని సీడీపీఓ కార్యాలయం ఎదుట ఈ సమ్మెలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ అంగన్వాడీల సత్తా ఏంటో తెల్వదని, వారి సత్తా ఏంటో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కాంగ్రెస్ పార్టీకి బాగా తెలుసన్నారు. అంగన్వాడీల సమస్యలను సామరస్యంగా పరిష్కరించకుంటే వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని, మట్టి ఖర్చులతో సరిపెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. శాంతియుతంగా సమ్మె చేస్తుంటే బెదిరింపుతో.. పోలీసులతో కలిసి సమ్మె విచ్ఛిన్నానికి కుట్ర చేస్తున్నారని విమర్శించారు. బతికున్నప్పుడు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తుంటే ఇవ్వకుండా.. చనిపోయాక టీచర్లకు రూ.20వేలు, ఆయాలకు రూ.10వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం సిగ్గుచేటన్నారు. సమ్మె చేస్తున్న నాయకులను కాదని మంత్రి ఇతరులతో చర్చలు జరిపితే చలో హైదరాబాద్, చలో ప్రగతిభవన్ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పాల్గొన్నారు. మిర్యాలగూడ, హాలియాలోనూ జయలక్ష్మి పాల్గొని అంగన్‌వాడీలకు ధైర్యం చెప్పారు. నార్కట్‌పల్లిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య సంపూర్ణ మద్దతు తెలిపారు. యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట జరిగిన సమ్మెకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మద్దతు తెలిపారు. చౌటుప్పల్ మండలంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో సమ్మెకు టీపీసీసీ రాష్ట్ర నాయకులు బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మద్దతు తెలిపారు. కందుకూరు పర్యటనకు వచ్చిన మంత్రి సబితాఇంద్రారెడ్డికి అంగన్‌వాడీలు వినతిపత్రం అందజేశారు.

ఖమ్మం జిల్లా వైరా, పాలేరు ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలను అంగన్‌వాడీలు ముట్టడించారు. ముందుగా ప్రధాన సెంటర్ నుంచి ర్యాలీగా క్యాంపు కార్యాలయాలకు చేరుకొని ఆందోళన చేశారు. పాలేరు క్యాంపు కార్యాలయంలోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తోపులాట జరిగింది. అనంతరం ఆయా ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం తహసీల్దార్ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే కార్యాలయం వరకు చేరుకొని ఆందోళన చేశారు. ఎమ్మెల్యే పొదెం వీరయ్య బయటకు వచ్చి వారి సమస్యలు విని వినతిపత్రం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారు.

మతతత్వంతో దేశ విభజన!

- మతానికి రాజకీయాన్ని జోడిస్తున్న బీజేపీ
- మణిపూర్ మారణహోమంతో దేశ సమగ్రతకు ముప్పు
- నూతన విద్యావిధానంతో చరిత్రను రూపుమాపే యత్నం
- సనాతన ధర్మాన్ని పక్కనబెడితేనే అభివృద్ధి
- ఏపీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు, న్యాయ సలహాదారు జూపూడి
- మణిపూర్ మారణకాండ- దేశ రాజకీయ ముఖచిత్రంపై డీవైఎఫ్ఐ సదస్సు



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

మతతత్వం దేశ విభజనకు దారితీస్తుందని.. 1947లో భారతదేశం ముక్కలు కావడానికి ఇదే కారణమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. మణిపూర్ మారణహోమంతో దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లుతోందన్నారు. డీవైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్‌లో శనివారం నిర్వహించిన 'మణిపూర్ మారణకాండ- దేశ రాజకీయ ముఖచిత్రం'పై సదస్సులో లక్ష్మణరావు మాట్లాడారు. మతానికి రాజకీయాన్ని జోడించి హిందూత్వం పేరుతో బీజేపీ ముందుకు పోతోందని విమర్శించారు. ఆర్టికల్ 370ని రద్దు చేసి కశ్మీర్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా మార్చిందన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాదం నుంచి దేశాన్ని రక్షించుకోవడం అందరి బాధ్యత అన్నారు. ఒకే జాతి, ఒకే చట్టం, ఒకే న్యాయం, ఒకే విధానం, ఒకే మతం అంటూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ రాజ్యాంగ మూలసూత్రాలపై దాడులు చేస్తోందన్నారు. మణిపూర్ మారణహోమంతో దేశ సమగ్రతకు మోడీ ముప్పు తెచ్చారన్నారు. నూతన విద్యావిధానం ద్వారా చరిత్రను వక్రీకరించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు. ముస్లిం ప్రముఖులు, రాజుల చరిత్రను లేకుండా పాఠ్యాంశాలు రూపొందిస్తోందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్, మొఘల్ చక్రవర్తుల పాఠ్యాంశాలను చరిత్ర పుస్తకాల్లో నుంచి తొలగించినట్లు చెప్పారు. మనం అప్రమత్తంగా లేకపోతే మణిపూర్ మారణకాండ తూర్పు ప్రాంతానికే కాదు.. దేశం మొత్తానికి వ్యాపిస్తుందని ఏపీ న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకర్ హెచ్చరించారు. మణిపూర్ మంటలపై 40రోజుల తర్వాత పెదవి విప్పిన మోడీ విపక్ష పాలిత రాష్ట్రాలపై నాలుగు రాళ్లు వేశారేకానీ మణిపూర్ ఘటన గురించి ప్రస్తావించకపోవడం దారుణం అన్నారు. సనాతన ధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలను జూపూడి సమర్థించారు. సనాతన ధర్మాన్ని పక్కన పెడితేనే అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ నిలుస్తుందని చెప్పారు.

సీఏఏతో ముస్లింలకే కాదు ఆదివాసీలకూ నష్టమేనని ప్రముఖ జర్నలిస్టు పీవీ శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. బీజేపీ నమ్మే శాస్త్రం ప్రకారం ఈశాన్యంలో మంట పెట్టకూడదంటారు.. కానీ కేంద్రం ఈశాన్యంలోని మణిపూర్‌లో మంటలు పెట్టిందని రైతుసంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. మోడీ మంటలపై అప్రమత్తంగా లేకపోతే దేశమొత్తాన్ని తగులబెడతారన్నారు.

మణిపూర్ వాసులమే కాదు భారతీయులం..: కిమ్‌కోవా, డెలిగేట్

మేము మణిపూర్ వాసులమే కాదు ఈ దేశ పౌరులమని మణిపూర్ డెలిగేట్స్‌లో ఒకరైన కిమ్‌కోవా ఆవేదన వెలిబుచ్చారు. 'మేము మణిపూర్ రాష్ట్రానికే కాదు భారతీయులం. సుభాష్‌చంద్రబోస్ పోరాట వారసులం. ఈరోజు నోరు, ఇండ్లు లేనివారిగా మిగిలిపోయాం. గొంతులేని మనుషులుగా మారిపోయాం' అని ఆవేదన వ్యక్తం చేశారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో యూసీఎస్‌వో వ్యవస్థాపక అధ్యక్షులు గుడిబండ్ల దీపక్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్, రైతుసంఘం జిల్లా నాయకులు బండి రమేష్, యంగ్ ఉమన్ రాష్ట్ర కన్వీనర్ రోషినీఖాన్, ప్రముఖ విద్యావేత్తలు ఐవీ రమణారావు, రవి మారుత్, డీవైఎఫ్ఐ నాయకులు చింతల రమేష్, శీలం వీరబాబు, సత్తెనపల్లి నరేష్, భూక్యా ఉపేందర్‌నాయక్, కూరపాటి శ్రీను, కె.సుజాత, బట్టు రాజు, దిండు మంగపతి, బద్దు మధు, గుమ్మ ముత్తారావు, కనపర్తి గిరి పాల్గొన్నారు.


సికింద్రాబాద్ గణపతి ఆలయంలో ఐదవ రోజు గణపతి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ గుప్తా, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు...

మొన్నటి వరకూ కేంద్రాన్ని దునుమాడి..

ఇప్పుడు నోరెత్తని సీఎం

- కార్మికపక్షంపై నిరంకుశత్వం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి



'మొన్నటివరకు కేంద్రంలోని బీజేపీని దునుమాడిన బీఆర్ఎస్ ఇప్పుడు దాని వైఖరి మార్చుకుని వారి పంచన చేరినట్టుగా కనిపిస్తోంది.. బీజేపీని సంతృప్తి పరిచే చర్యలకు పూనుకుంటూ కార్మికవర్గంపై నిరంకుశపోకడ అవలంబిస్తోంది.. నిర్బంధాలకు దిగుతోంది.. అండగా నిలిచిన ఎర్రజెండా నేతలను సంఘ విద్రోహశక్తుల మాదిరిగా కోర్సుల ద్వారా బహిష్కరణ వేటు వేయిస్తోంది. ప్రజాసామ్యబద్ధంగా చర్చలకు రాకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ సర్కారుకు ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరపడ్డాయి' అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు.

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొన్నటివరకూ ప్రధాని మోడీపైనా, కేంద్రంలోని బీజేపీపైనా, ఆర్ఎస్ఎస్ విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడిన బీఆర్ఎస్ సర్కారు ఒక్కసారిగా తన వైఖరిని మార్చుకున్నట్టుగా కనిపిస్తోందన్నారు. వంటగ్యాస్ మొదలు బియ్యం, పప్పులు, పెట్రో, డీజిల్ ధరలు పెంచి సామాన్యుడు బతకడమే కష్టంగా కేంద్రంలోని బీజేపీ పాలన సాగిస్తోందన్నారు. రాష్ట్రంలోని 73షెడ్యూల్ విభాగాల కింద ఉన్న కోటిమంది కార్మికుల కనీస వేతన చట్టం పునర్నిర్మాణం ఉమ్మడి రాష్ట్రం నుంచి 15ఏండ్లుగా అటకెక్కిందని చెప్పారు. ఐదేండ్లకోమారు సవరణ చేయాల్సిన కనీస వేతన చట్టాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. స్కీం వర్కర్లు, పంచాయతీ కార్మికులకు మాట ఇచ్చి మరిచిపోయిందన్నారు. అంగన్‌వాడీలు సమ్మె చేస్తుంటే వారి కేంద్రాల తాళాలను అధికారులతో పగలగొట్టించి మరీ దొంగలా వ్యవహరిస్తోందన్నారు. సమ్మె విరమించి అడుక్కుంటే సరి.. లేదంటే నిర్బంధం తప్పదని సూచిస్తున్న ముఖ్యమంత్రి తన దయాదాక్షిణ్యాలతో భిక్ష వేస్తున్నాడా? అని ప్రశ్నించారు.

డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కోసం ఎదురుచూసి వేసారిన ఇండ్లులేని నిరుపేదలు.. 19 జిల్లాల్లో 66 కేంద్రాల్లో సుమారు లక్షకుపైగా మంది గుడిసెలు వేసుకుని 17 నెలలుగా భూపోరాటం చేస్తున్నారని చెప్పారు. హక్కుల కోసం, కనీస వేతనాల కోసం సమ్మె చేస్తున్న వారిపై ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తోందని, వారికి అండగా నిలిచిన ఆదిలాబాద్ జిల్లా సీపీఐ(ఎం), సీఐటీయూ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులను రిమాండ్ చేసిందని తెలిపారు. వాళ్లేమైనా రౌడీలా..? సంఘవిద్రోహ శక్తులా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆయా రంగాల్లో యూనియన్లు, మంత్రులు, ఉన్నతాధికారులతో చర్చలు జరిపి కార్మిక సమస్యలు పరిష్కరించాలని, లేదంటే కార్మికపక్షాన ఎర్రజెండాలే ప్రభుత్వాన్ని ఢీకొంటాయని హెచ్చరించారు.

సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గుడికందుల సత్యం, వర్ణ వెంకట్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సంపత్, ఎడ్ల రమేష్ ఉన్నారు.

ఏజెన్సీలో హైఅలర్ట్

- మావోయిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవం
- పోలీసుల తనిఖీలు - భయం గుప్పిట్లో ఏజెన్సీ ప్రజలు



నవతెలంగాణ-తాడ్వాయి

దేశంలో పలు రాష్ట్రాల్లో వివిధ పేర్లతో పోరాటం చేస్తున్న విప్లవ సంస్థలన్నీ ఒకే గొడుగు కిందికి వచ్చి మావోయిస్టు పార్టీగా అవతరించిన రోజునే సెప్టెంబర్ 21న ప్రతి ఏటా మావోయిస్టు పార్టీ వార్షికోత్సవాలు నిర్వహిస్తోంది. మావోయిస్టు పార్టీ ఆవిర్భవించి 19 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలను విజయవంతం చేయాలంటూ వాల్‌పోస్టర్లు, కరపత్రాలు, లేఖల ద్వారా మావోయిస్టు పార్టీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. దీంతో ఏజెన్సీలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. పోలీసులు వ్యూహాత్మకంగా అడవుల్లో కూంబింగ్ చేస్తున్నారు. ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్‌డి అశోక్ కుమార్, డిఎస్‌పి రవీందర్ ఆదేశాల మేరకు పస్రా సీఐ శంకర్ ఆధ్వర్యంలో తాడ్వాయి ఎస్ఐ ఓంకార్ యాదవ్ రెండ్రోజుల నుంచి మండలంలోని అన్ని గుత్తికోయ గుంపుల్లో, ఏజెన్సీ ప్రాంతాల్లో ముమ్మరంగా వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్నారు. శనివారం జలగలంచ, మొండాలతోగు, కొండపర్తి, కామారం గుత్తి కోయ గుడాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. 163 జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేశారు. అనుమానితులు ఎవరైనా సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. అంతేకాకుండా ప్రభావిత ప్రాంతాల పరిధిలోని పోలీస్ ఉన్నతాధికారులు సిబ్బందిని అప్రమత్తం చేశారు. సరిహద్దు అటవీ ప్రాంతాలకు భారీగా బలగాలను తరలిస్తున్నారు. వందల సంఖ్యలో దండకారణ్యానికి చేరుకుంటున్న సీఆర్‌పీఎఫ్, స్పెషల్ పార్టీ, గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్‌ను ముమ్మరం చేశాయి. దీంతో సరిహద్దుల్లో ఏ క్షణాన ఏం జరుగుతుందోనని ఆదివాసీలు ఆందోళన చెందుతున్నారు.

బ్యాడ్మింటన్ చాంప్స్ భవేష్, క్రిషవ్



నవతెలంగాణ-హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో యువ షట్లర్లు భవేష్ రెడ్డి, క్రిషవ్ చాంపియన్లుగా నిలిచారు. సికింద్రాబాద్‌లోని ఆర్ఆర్‌సి బ్యాడ్మింటన్ అకాడమీలో జరిగిన పోటీల్లో బాయ్స్ డబుల్స్ విభాగంలో భవేష్ రెడ్డి, క్రిషవ్‌లు సత్తా చాటారు. బాలికల సింగిల్స్‌లో హంసిని, బాలికల డబుల్స్‌లో మాణ్య అగర్వాల్, నిత్య విజనరి విజయం సాధించారు. బాలుర సింగిల్స్ విభాగంలో హర్షవర్ధన్ టైటిల్ సొంతం చేసుకున్నాడు. ఇన్‌కమ్‌ట్యాక్స్ చీఫ్ కమిషనర్ జి. మల్లిఖార్జున, తెలంగాణ రాష్ట్ర చెస్ సంఘం అధ్యక్షుడు ప్రసాద్, హైదరాబాద్ బ్యాడ్మింటన్ సంఘం కార్యదర్శి వంశీధర్‌లు విజేతలను అభినందించి, బహుమతులు అందజేశారు.

మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్‌రెడ్డి

అంత్యక్రియలు పూర్తి

- అధికారిక లాంఛనాలతో నిర్వహణ
- నివాళి అర్పించిన శాసనసభ స్పీకర్, మంత్రులు





నవతెలంగాణ-పరిగి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎమ్మెల్యే కొప్పుల హరీశ్వర్‌రెడ్డి అంత్యక్రియలు శనివారం వికారాబాద్ జిల్లా పరిగిలో ముగిశాయి. రాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు నిర్వహించింది. అంతకు ముందు శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు తదితరులు హరీశ్వర్ రెడ్డి మృతదేహానికి నివాళి అర్పించారు. శుక్రవారం రాత్రి హరీశ్వర్‌రెడ్డికి శ్వాస ఆడకపోవడంతో పరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మార్గమధ్యంలో ఆయన తుది శ్వాస విడిచారు. కార్యకర్తల సందర్శనార్థం మృతదేహాన్ని శనివారం ఉదయం నుంచి పరిగిలోని ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి నివాసంలో ఉంచారు. కొప్పుల హరీశ్వర్‌రెడ్డి అంతిమయాత్ర మధ్యాహ్నం మూడున్నర గంటల తర్వాత ప్రారంభమైంది. పరిగి పట్టణ కేంద్రంలోని పల్లవి డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం హరీశ్వర్‌రెడ్డి అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహించింది. రెండు నిమిషాలు మౌనం పాటించి, పోలీసులు మూడు రౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపారు. అనంతరం హరీశ్వర్‌రెడ్డి తనయుడు.. ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి తండ్రి చితికి నిప్పంటించారు. ఈ అంత్యక్రియలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

నివాళులర్పించిన స్పీకర్, మంత్రులు

కొప్పుల హరీశ్వర్‌రెడ్డి మృతదేహానికి ప్రముఖులు నివాళి అర్పించారు. శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హరీశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డిని మంత్రి కేటీఆర్ ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. హరీశ్వర్‌రెడ్డి ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు అందించారన్నారు. అలాంటి నాయకుడు మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని చెప్పారు. మంచి వ్యక్తిత్వం కలిగిన మచ్చలేని నాయకుడని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రైతుగా, ఉప సర్పంచ్‌గా జీవితం ప్రారంభించి అంచలంచెలుగా ఎదిగారని గుర్తుచేశారు. డిప్యూటీ స్పీకర్‌గా, ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ అందర్నీ ఆప్యాయంగా పలకరించే వారని కొనియాడారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. కొప్పుల హరీశ్వర్‌రెడ్డి రాజకీయంగా ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి అన్నారు.

కొప్పుల హరీశ్వర్‌రెడ్డి మృతిపట్ల రేవంత్, జానారెడ్డిల సంతాపం

పరిగి మాజీ ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ హరీశ్వర్‌రెడ్డి మృతి పట్ల టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి, సీఎల్పీ మాజీ నేత కె జానారెడ్డి సంతాపం తెలిపారు. ఆయనతో తమకు ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వాసి రెడ్డి (రామాయంపేట) మృతి పట్ల కూడా వారు సంతాపం తెలిపారు.

కాంగ్రెస్ గూటికి బీఆర్ఎస్ నేతలు

తాండూరు మున్సిపల్ మాజీ చైర్మెన్ డాక్టర్ సంపత్‌కుమార్, వ్యాపార వేత్త పి శ్రీనివాస్‌రెడ్డి, ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరారు. శనివారం ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, రేవంత్...కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, వైసీపీ ఎంపీ గోరంట్ల మాధవ్ మర్యాదపూర్వకంగా రేవంత్‌ను కలిశారు.

సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలి

- ఈఎన్‌టీ రాష్ట్రస్థాయి సదస్సులో ఎమ్మెల్యే భాస్కరరావు
- అత్యాధునిక పరికరాల స్టాల్స్ ఏర్పాటు



నవతెలంగాణ-మిర్యాలగూడ

వ్యాపారపరంగా కాకుండా సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఎస్వీ కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈఎన్‌టీ రాష్ట్రస్థాయి 8వ సదస్సులో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం రాష్ట్రస్థాయి సదస్సు సావనీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాల్లోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించి మన్ననలు పొందాలన్నారు. ప్రజలకు డాక్టర్లే దేవుళ్లని, చికిత్స కోసం వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సేవలను తక్కువ ఖర్చుతో అందించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, చదివిన చదువుకు, వృత్తికి న్యాయం చేయాలని సూచించారు. వైద్య సేవలతో మిర్యాలగూడ పట్టణానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యధునిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయని, వాటిని వినియోగంలోకి తీసుకొని మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈ సదస్సులో నూతన వైద్య సేవలపై అవగాహన కల్పించారు. 33 జిల్లాల నలుమూలల నుంచి సుమారు 500 మంది ఈఎన్‌టీ డాక్టర్లు, వైద్య నిపుణులు, ప్రొఫెసర్లు, హెచ్ ఓడీలు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. అత్యాధునిక నూతన టెక్నాలజీతో అందుబాటులోకి వచ్చిన వైద్య పరికరాలు, ల్యాప్రోస్కోపిక్ నూతన పరికరాలు, మిషన్లు, వినికిడి యంత్రాలకు సంబంధించిన సుమారు 54 స్టాల్స్‌ను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. స్టాల్స్‌ను మిర్యాలగూడకు చెందిన సీనియర్ డాక్టర్లు టి.శరత్ బాబు, డాక్టర్ ముప్వ రామారావు, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. అసోసియేషన్ అధ్యక్షులు రమణ, ప్రధాన కార్యదర్శి రమేష్, డాక్టర్ ఇమ్మానుయేల్, శంకర్ కుమార్ వర్మ, రామాంజనేయులు, సుబ్రహ్మణ్యేశ్వర్, ఈఎన్‌టి అసోసియేషన్ ఆర్గనైజింగ్ కోశాధికారి డాక్టర్ రాకేష్, డాక్టర్ నాగవర్ధన్ రెడ్డి, డాక్టర్ వంశీ, పట్టణానికి చెందిన సీనియర్ వైద్యులు టి.శరత్ బాబు, ముప్వ రామారావు, డాక్టర్ రోహిత్, సంపత్ చంద్ర ప్రసాద్, మోహినిష్ గ్రోవర్ తదితరులు పాల్గొన్నారు.



సంపాదకీయం

పడగలెత్తుతున్న విద్వేషం

చిన్న విషయాలుగా వీటిని భావించి కొట్టిపారెయ్యడానికి వీలులేదు. పొరపాటని, సరికాదని బయటికి అధికారపార్టీ సభ్యులు ఎంత చెబుతున్నా, వారి నిజమైన ఆలోచనల సారం అదేననేది బహిరంగ రహస్యం. దేశంలోని లౌకిక ప్రజాస్వామిక శక్తులు అప్రమత్తమై, ఐక్యంగా ప్రతిఘటించకపోతే, దేశం మొత్తంలో ఈ విద్వేష విషం పారకమానదు. ఎన్నోయేండ్లుగా కాపాడుకుంటూ వస్తున్న ప్రజాస్వామిక, లౌకిక విలువలను కాలరాయటాన్ని సహించకూడదు.

నూటానలభై కోట్ల ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సభ ప్రజలకు బదులుగా ప్రతినిధులు సంభాషించే వేదిక. అదీ కొంగొత్త చట్టసభా ప్రాంగణం. నూతన లోక్‌సభ ఆరంభం కాగానే ముడుచుకున్న పడగలను విప్పుతున్న వైనం చూస్తే, ఎంత విషం దాగుందోనని ఆందోళన వేస్తోంది. పాము తనపైకి ఎవరైనా వస్తేనే కోరలిప్పుతుంది. కానీ వీళ్లకు విద్వేషం చిమ్మటమే సహజమైన లక్షణంగా ఉంది. కొత్తపార్లమెంటు సాక్షిగా వీరి కల్మష భాషణం మానవ మాత్రులకు గగుర్పాటు కలిగిస్తోంది. సభ్యసమాజం నివ్వెరపోయే సంఘటన మొన్న కొత్త పార్లమెంటు భవనంలో చోటుచేసుకోవటం అత్యంత బాధాకరమే కాదు, నీచం కూడా. బహుజన సమాజ్ పార్టీకి చెందిన లోక్‌సభ సభ్యుడు డానిష్ అలీని బీజేపీ లోక్‌సభ సభ్యుడు రమేశ్ బిధూడీ దూషించిన తీరును చూస్తే ఎంతటి నీచమనస్తత్వాలు గౌరవసభలలోకి ప్రవేశిస్తున్నాయో! అని ఆశ్చర్యం వేస్తుంది. ఎలాంటి శిక్షణా వారసులు, అనాగరిక ప్రవర్తకులు అధికారంలోకి వచ్చారేనని బాధకలుగుతుంది.

పార్లమెంటు చరిత్రలో ఇలాంటి భాషణం జరిగివుండదు. ఒక మహావిద్యావేత్త మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ లాంటివారు నడయాడిన సభ. ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ లాంటివారు అధిపతులుగా పనిచేసిన ప్రదేశంలో... "ఏయ్ ఉగ్రవాదీ... ముల్లా ఉగ్రవాదీ, భడ్వే, కట్వా, వీడిని బయటకు విసిరేయండి" అని సదరు బీజేపీ ఎంపీ డానిష్ అలీని దూషిస్తూ మాట్లాడటం ఎంత దారుణం! ఎంత విషమెక్కింది వీళ్ల ద్వేషానికి! రమేష్ బిదూడీ దూషిస్తూవుంటే, అధికార పక్ష సభ్యులు నవ్వులు పూయించటం చూస్తుంటే ఇది సామూహిక శిక్షణా నైపుణ్యమేనని తెలిసిపోతోంది. కొత్తపార్లమెంటు భవనంలో జరిగిన ఈ ఘటన తన హృదయాన్ని ముక్కలు చేసిందని, ఆవేదనకు గురిచేసిందని డానిష్ అలీ బాధపడటం ఈ దేశ ప్రజలందరికీ బాధకలిగించే విషయం. ఇది ప్రతి భారతీయునికీ అవమానకరం. ఈ వ్యాఖ్యలను సభాహక్కుల కమిటీ పరిశీలనకు పంపాలని స్పీకర్‌కు లేఖరాసినప్పటికీ, ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా స్పందించి బిధూడీపై చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ, సదరు సభ్యున్ని కేవలం మందలించి చేతులు దులిపేసుకోవటం సరైనదికాదు. భిన్న మతాలు, భిన్న జాతులు, కులాలు గల భారత సమాజానికి ప్రాతినిధ్యం వహించే సభలో ఇలాంటి దూషణ ఎట్టి పరిస్థితులలోనూ క్షమించరానిదే అవుతుంది. ఇలాంటి వ్యాఖ్యలు బయట ఎవరో చేశారంటే, ద్వేషం కక్కారని అనామకులని కొంత వొదిలేయొచ్చు. కానీ అధికార ప్రజాప్రతినిధి అలవోకగా నోరుపారసుకోవడం గమనిస్తే, ఆయనకంత ధైర్యాన్ని ఇస్తున్నది ఎవరు అనేది తేలికగానే అర్థమవుతుంది. ఇది సమస్త ప్రజానీకమూ గర్హించాల్సిన విషయం.

ఇదొక్కటే కాదు, ఏలినవారు నూతన పార్లమెంటు భవన ప్రవేశం సందర్భంగా తొలి చర్యగానే సభ్యులకు రాజ్యాంగ ప్రతులను అందజేశారు. ఆ రాజ్యాంగ ప్రతులలోని పీఠికలో 'సోషలిస్టు' 'సెక్యులర్' అనే పదాలనే ఎత్తేసారు. రాజ్యాంగ సవరణ ద్వారా ఎప్పుడో చేర్చిన ఈ పదాలను తీసివేసిన ప్రతులను ఇవ్వటంలో వారి ఉద్దేశ్యాలు ఏమిటి? సోషలిస్టు తరహా విధానాలను మేము ఆచరించబోమని చెప్పటమే కదా! అంతేకాదు మన దేశ పరిపాలనకు పునాది విధానమైన భిన్నత్వంలో ఏకత్వం ప్రాతిపదికన నడుచుకోవాలనే ఆశయంతో చేర్చుకున్న సెక్యులర్ పదాన్ని కూడా తీసేయాలన్న వారి కోర్కెను ఇలా ప్రకటిస్తున్నారు. ఇదేమని నిలదీస్తే, సవరించకముందరి రాజ్యాంగ ప్రతిని అందించామని జవాబివ్వటం ఎంత బాధ్యతారాహిత్యం! భారతదేశాన్ని మతం ఆధారంగా మత రాజ్యంగా ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్న బీజేపీ ఈ కుటిల ప్రయత్నాలను సంకేతంగా తెలుపుతున్నదనే భావించవచ్చు. స్వాతంత్ర్య అమృతోత్సవాలను జరుపుకున్న నేపథ్యంలో ఇలాంటి విచ్ఛిన్న వినాశక విన్యాసాలు దేశం ఇప్పటివరకు నిలుపుకున్న విలువలను ధ్వంసమొనర్చేవిగా ఉన్నాయి.

చిన్న విషయాలుగా వీటిని భావించి కొట్టిపారెయ్యడానికి వీలులేదు. పొరపాటని, సరికాదని బయటికి అధికారపార్టీ సభ్యులు ఎంత చెబుతున్నా, వారి నిజమైన ఆలోచనల సారం అదేననేది బహిరంగ రహస్యం. దేశంలోని లౌకిక ప్రజాస్వామిక శక్తులు అప్రమత్తమై, ఐక్యంగా ప్రతిఘటించకపోతే, దేశం మొత్తంలో ఈ విద్వేష విషం పారకమానదు. ఎన్నోయేండ్లుగా కాపాడుకుంటూ వస్తున్న ప్రజాస్వామిక, లౌకిక విలువలను కాలరాయటాన్ని సహించకూడదు.

న్యాయమూర్తులు-రాజకీయ ఎంపికల ప్రభావం

నిజానికి జస్టిస్ మురళీధర్ సీనియారిటీ చాలా ఎక్కువైనప్పటికీ సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియమించ బడకుండా నరేంద్రమోడీ ప్రభుత్వమే అడ్డుపడిందని దేశమంతటికీ తెలుసు. పరస్పరామోదంతో స్వలింగసంపర్కాన్ని నేరంగా చూడరాదని ఆయన తీర్పునిచ్చారు. కాంగ్రెస్ నాయకుడు సజ్జన్‌కుమార్‌ను 1984 సిక్కు హత్యాకాండలో కేసులో శిక్ష విధించడం, యూపీలోని హాష్మీపూర్‌లో 38మంది ముస్లిముల హత్యకు కారణమైన 16మంది పోలీసులకు శిక్షవిధింపు, ఎల్గార్ పరిషత్ కేసులో గౌతంనౌలఖాకు బెయిలు మంజూరు వంటి తీర్పులు ఆయన సంచలనాల్లో కొన్ని. ఆయన ఆగస్టు 7న పదవీ విరమణ చేసినప్పుడు మాజీ సీనియర్ న్యాయమూర్తులు చాలామంది సంయుక్త ప్రకటనలో ఆవేదన వెలిబుచ్చారు కూడా.

మూడో భాగంలో న్యాయవవస్థ, ప్రత్యేకించి తను చూసిన కొందరు ప్రధానన్యామూర్తుల తీరు తెన్నులను విశ్లేషించారు. ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన జెఎస్. ఖెహర్, దీపక్ మిశ్రా, రంజన్ గోగోయ్, శరద్‌బాబ్డే, ఎన్‌వి రమణ, యుయు లలిత్, ఖాన్ విల్కర్‌ల కాలాన్ని పరిశీలించారు. జస్టిస్ ఖాన్‌విల్కర్ మానవహక్కుల విషయంలో వ్యవహరించిన తీరును విమర్శనా పాత్రంగా తెలిపారు. 'ఉపా' చట్టం కింద ఎవరినైనా చట్ట వ్యతిరేకిగా ముద్రవేసి ప్రాసిక్యూషన్ మోపిన కేసులో నిర్దోషిత్వం నిరూపించుకునే బాధ్యత వారిపైనే మోపడం దారుణమైన విషయం. జరూర్ వతలి కేసులో ఢిల్లీ హైకోర్టు అందుకే కేసు మూలాల్లోకి వెళ్లి అది లోపభూయిష్టంగా ఉందని తేల్చింది. కాని జస్టిస్ ఖాన్‌విల్కర్ దీన్ని తప్పుపట్టారు. అంత లోతుల్లోకి వెళ్లాల్సింది కాదని తీర్పునిచ్చారు.

శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థ మూడు విభాగాలనీ, వీటి మధ్య స్పష్టమైన పని విభజన ఉంటుందని మనం నిరంతరం వింటాం. ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలు పాలన చేస్తాయి. వారు నియమించిన అధికారులు యంత్రాంగాన్ని నడిపిస్తారు. వీటి పనితీరును, చేసే శాసనాలనూ, నిర్ణయాలను అవసరమైనప్పుడు, సమస్య వచ్చినపుడు కోర్టులు సమీక్షిస్తాయి. ప్రయివేటురంగంలోని మీడియాను ఫోర్త్ ఎస్టేట్(నాలుగో స్తంభం) అని అందుకే అంటుంటారు గాని అది వ్యవహారంలోనే. ఎందుకంటే మిగిలిన మూడు వ్యవస్థలూ రాజ్యాంగ నిబంధనల పరిధిలోనే పనిచేయవలసి ఉంటుంది. ఆ రాజ్యాంగం ప్రకారం ఏది సరైంది, ఏది కాదు అని భాష్యం చెప్పేది మాత్రం అంతిమంగా న్యాయస్థానాలే. అంటే హైకోర్టు, సుప్రీం కోర్టులే. వీటినే ఉన్నత, అత్యున్నత న్యాయస్థానా లంటారందుకే. మిగిలిన విభాగాలు రాజకీయాలతో నడుస్తుంటాయనీ, న్యాయవ్యవస్థ అందుకు అతీతంగా ఉంటుందని ఒక భావన నిరంతరం ప్రచారం చేస్తుంటారు. నిజానికి న్యాయవ్యవస్థ కూడా అప్పుడున్న రాజకీయార్థిక వ్యవస్థపరిధిలోనే నడుస్తుందనేది వాస్తవం. చట్టం వ్యవస్థపై ఆధారపడివుంటుంది గాని వ్యవస్థ చట్టంపై ఆధారపడి వుండదనేది కారల్ మార్క్స్ స్పష్టీకరించిన సత్యం. అందుకే మన కోర్టులలో ప్రయివేటీకరణనూ, కార్మికుల హక్కులనూ గాక యజమానుల పెట్టుబడిదారుల ప్రయోజనాలకే ఎక్కువ రక్షణ లభిస్తుంటుంది. ప్రాథమిక హక్కులపై పాలకుల దాడి జరిగితే భిన్నమైన తీర్పులు వస్తుంటాయి. ఇదేగాక కీలక సమస్యలపై వాటి నిర్ణయాలు, నిర్దేశాలు, పరిణామాలను ప్రభావితం చేస్తుంటాయి. ఈ సమయంలోనే మన దేశంలో చూస్తే కాశ్మీర్370 రద్దు, మణిపూర్ మంటలు., మందిరాల సమస్యలు, పౌరసత్వ సవరణ చట్టం, ఫిరాయింపు నిరోధ చట్టం, సనాతన వివాదం నుంచి కొందరు నాయకులపైన కేసుల దాకా సుప్రీం కోర్టు ముందే ఉన్నాయి. వివిధ హైకోర్టుల ముందు కూడా చాలా కేసులు నడుస్తున్నాయి. తెలంగాణలో ముగ్గురు శాసనసభ్యుల సభ్యత్వం చెల్లదని దిగువ కోర్టులు తీర్పులు ఇస్తే సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఏపీలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు అవినీతి ఆరోపణల కేసు కూడా అక్కడే ఉంది. రాజధాని విషయం కూడా తేలాల్సి ఉంది. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, ఎంఎల్‌సి కవితపై ఈడి విచారణ కేసు వంటివి కూడా సుప్రీం ముందే ఉన్నాయి. ఈ కేసుల్లో తీర్పులు, ఆదేశాలు దేశ పరిణామాలను ఎంతగానో ప్రభావితం చేస్తాయి. కనుక కోర్టుల నిర్ణయాలు దేశాన్ని ఇంతగా ప్రభావితం చేస్తుంటే న్యాయవ్యవస్థకూ, రాజకీయాలను సంబంధం లేదని చెప్పడం సరైందేనా?




తెలకపల్లి రవి

లీగల్ ముసుగులో రాజకీయాలు

న్యాయమూర్తులు రాజకీయాలకూ, ప్రజా జీవితానికి దూరంగా ఉంటారు. మీడియాతో మాట్లాడరు. కోర్టులో తప్ప మరెక్కడా వ్యాఖ్యానాలు చేయరు. న్యాయస్థానంలో వారు చేసే వ్యాఖ్యలకు రాజ్యాంగ రక్షణ ఉంటుంది. ఇక అప్పుడప్పుడూ కొందరు నోరు జారి లేదా భావాలు దాచుకోలేక చేసే తిరోగామి వ్యాఖ్యలు వ్యక్తిగత పొగడ్తలు వివాదాలకు కూడా దారి తీస్తుంటాయి. అన్నిటినీ మించి కాని వారి తీర్పులు మాత్రం ఈ విషయాలపై దిశా నిర్దేశం చేస్తాయి. మంచి చెడ్డలు నిర్దేశిస్తాయి. అలాంటి కీలకపాత్ర వహించే వ్యవస్థ సారథులైన న్యాయమూర్తులు రాజకీయ అవగాహన లేదా అంచనా లేకుండా పని చేయగలరా? కేవలం నిర్జీవమైన నిబంధనలే వారిని నడిపిస్తాయా? ఈ ప్రశ్న సామాన్యులను వేధిస్తూనే ఉంటుంది.

దేశ వ్యాపితంగానే కొందరు న్యాయమూర్తుల గురించి బహిరంగ విమర్శలు వ్యాఖ్యలు వినిపిస్తుంటాయి. స్వయంగా అత్యున్నత న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తులుగా వ్యవహరించిన వారే పదవీ విరమణ వెంటనే రాజకీయ పదవులు తీసుకోవడం కూడా విమర్శలకు కారణమవుతుంటుంది. వ్యక్తిగతంగా మరికొందరు ఆరోపణలు మూటగట్టుకుంటారు. ఇవన్నీ ఇప్పుడు సర్వసాధారణమైపోయాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే అసలు వృత్తిగతంగానే న్యాయమూర్తులు రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తారా? పరిగణనలోకి తీసుకోరా? ఈ ప్రశ్నలపై ఈ మధ్య ఆసక్తికరమైన చర్చ జరిగింది. ప్రఖ్యాత లీగల్ పాత్రికేయుడైన గౌతం భాటియా రాసిన 'అన్‌సీల్డ్ కవర్స్' (అతికించని వర్తమానాలు) పుస్తకం విడుదల అందుకు వేదికైంది. తర్వాత వచ్చినసమీక్షలూ అదే అంశాన్ని సృశించాయి. ఒరిస్సా హైకోర్టు మాజీ సిజె జస్టిస్ మురళీధర్ ఈ సభలో కీలకోపన్యాసం చేస్తూ న్యాయమూర్తుల నిర్ణయాలను రాజకీయాలు కూడా ప్రభావితం చేస్తుంటాయని స్పష్టం చేశారు. "రాజకీయాలు న్యాయవ్యవస్థ పనితీరు ఒకదానితో ఒకటి అంత కంతకూ కలగాపులగమవుతోందని వ్యాఖ్యానించారు. చాలా సందర్భాల్లో రాజకీయ సమస్యలే న్యాయ సమస్యలుగా కోర్టుల ముందుకు వస్తున్నాయి. జడ్జిలు రాజకీయ ఎంపికలు చేసుకోవలసి వస్తుంది. వారు తాము తటస్థులమని అనుకోవచ్చు. కాని ఈ రెండు వ్యవస్థల పని కోరుకున్నంత విడివిడిగా ఉండదు. మనం, ఏ బట్టలు ధరించాలి, ఏ ఆహారం తినాలి, ఏం మాట్లాడాలి? ఇవన్నీ ఇప్పుడు రాజ్యాంగ సమస్యలైపోతున్నాయి. దాంతో జడ్జిలు కూడా ఏదో ఒక దాన్ని ఎంచుకోవలసి వస్తుంది. ఆ ఎంపిక బహిరంగంగానే జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. జడ్జిలు ఎక్కడి ఎక్కడ నుంచి వస్తారు? వారు కచ్చితమైన అభిప్రాయాలతోనే ఉంటారని గౌతం భాటియా పుస్తకం మనకు చెబుతుంది. చాలా రాజకీయ సమస్యలు లీగల్ ముసుగువేసుకుని కోర్టుల ముందుకొస్తాయి. ఉదాహరణకు హిజాబ్ సమస్య ఉంది. ఈ రోజు (సెప్టెంబర్14) రెండు వార్తా కథనాలున్నాయి. ఒకటి లక్ష ద్వీప్‌లో ఆహారస్వేచ్ఛకు సంబంధించింది, మరొకటి కేరళలోని ఒక దేవాలయంలో పతంగులు ఎగరేయడానికి సంబంధించింది" అని ఆయన అన్నారు.



న్యాయస్థానాల వార్తలకు కత్తెర

నిజానికి జస్టిస్ మురళీధర్ సీనియారిటీ చాలా ఎక్కువైనప్పటికీ సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియమించబడకుండా నరేంద్రమోడీ ప్రభుత్వమే అడ్డుపడిందని దేశమంతటికీ తెలుసు. పరస్పరామోదంతో స్వలింగ సంపర్కాన్ని నేరంగా చూడరాదని ఆయన తీర్పునిచ్చారు. కాంగ్రెస్ నాయకుడు సజ్జన్‌కుమార్‌ను 1984 సిక్కు హత్యాకాండలో కేసులో శిక్ష విధించడం, యూపీలోని హష్మీపూర్‌లో 38మంది ముస్లిముల హత్యకు కారణమైన 16మంది పోలీసులకు శిక్షవిధింపు, ఎల్గార్ పరిషత్ కేసులో గౌతంనౌలఖాకు బెయిలు మంజూరు వంటి తీర్పులు ఆయన సంచలనాల్లో కొన్ని, ఆయన ఆగస్టు 7న పదవీ విరమణ చేసినప్పుడు మాజీ సీనియర్ న్యాయమూర్తులు చాలామంది సంయుక్త ప్రకటనలో ఆవేదన వెలిబుచ్చారు కూడా. ఈ విధమైన నేపథ్యం ఉన్న న్యాయమూర్తి గనకనే ఇంత నిష్కర్షగా మాట్లాడగలిగారు. ఇప్పుడు మీడియా న్యాయవార్తల రిపోర్టింగు సమస్యల గురించి కూడా ఆయన మాట్లాడింది చూస్తే మరింత ఆశ్చర్యం కలిగిస్తుంది. చాలా వార్తలు మీడియా యాజమాన్యాలు ముందే ఆపేస్తుంటాయి. మరోవైపు ఎంపిక చేసిన వారికే అనుకున్నవి లీక్ చేస్తుంటారు. ఆపేసిన వార్తలతో ఒక సంపుటం గనక ప్రచురిస్తే ఎంత సమాచారం నిలిపివేయబడుతుందో అర్థమవుతుంది. ఇన్ని మల్లగుల్లాల మధ్యమన పత్రికలు లేదా ఛానళ్ల వార్తలలో వాస్తవికత ఎంత మిగులుతుందనేది ఆలోచించుకోవలసిందే! నిజానికి కోర్టు గదులలో జరిగే తతంగంపై గౌతం భాటియా చాలా సమాచారం ఇచ్చారు.

2013-2022 మధ్య కాలంలో న్యాయవ్యవస్థ తీరుపైన ఈ పుస్తకంలో వ్యాసాలుంటాయి. ఈ కాలంలో ఎన్ని కేసులు ఏ స్థితిని ఎదుర్కొన్నాయో ఆయన రాశారు. వ్యక్తిగతగోప్యత(ప్రైవసీ) స్వలింగవివాహాలు, జాతీయ బయో మెట్రిక్ గుర్తింపు వ్యవస్థ, హిజాబ్ నిషేధం, రిజర్వేషన్లతో సహా ఎన్నో సమస్యలు పతాకశీర్షికలకు వచ్చాయి. తీవ్ర ప్రభావం చూపే కేసులను సకాలంలో విచారించేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. ప్రధాన న్యాయమూర్తి అధికారాలు, కీలకమైన ప్రాథమిక హక్కుల రక్షణలో అధికార వర్గానికి నిర్దేశం చేసేందుకు సిద్ధపడకపోవడం వంటివన్నీ న్యాయవ్యవస్థ స్వాతంత్రం గురించి క్లిష్టమైన ప్రశ్నలు లేవనెత్తాయి. వేళ్లూనుకుపోతున్న పాలక వర్గం, న్యాయవ్యవస్థ మధ్య సంబంధాల గురించి తీవ్ర సందేహాలు కలిగించాయి అని ఆయనంటారు. హక్కులకు సంబంధించిన మొదటి భాగంలోనే భాటియా సామాజిక న్యాయం రిజర్వేషన్లు శరణార్థులు, కాశ్మీర్ 370 అధికరణం వంటి అంశాలు చర్చించారు. రెండోభాగంలో ఫెడరలిజం, ఫిరాయింపుల నిరోధ చట్టం అన్వయం వంటివి తీసుకున్నారు.

ప్రధాన న్యాయమూర్తుల తీరు

మూడో భాగంలో న్యాయవవస్థ, ప్రత్యేకించి తను చూసిన కొందరు ప్రధానన్యామూర్తుల తీరు తెన్నులను విశ్లేషించారు. ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన జెఎస్. ఖెహర్, దీపక్ మిశ్రా, రంజన్ గోగోయ్, శరద్‌బాబ్డే, ఎన్‌వి రమణ, యుయు లలిత్ కాలాన్ని పరిశీలించారు. జస్టిస్ ఖాన్‌విల్కర్ మానవహక్కుల విషయంలో వ్యవహరించిన తీరును విమర్శనా పాత్రంగా తెలిపారు. 'ఉపా' చట్టం కింద ఎవరినైనా చట్ట వ్యతిరేకిగా ముద్రవేసి ప్రాసిక్యూషన్ మోపిన కేసులో నిర్దోషిత్వం నిరూపించుకునే బాధ్యత వారిపైనే మోపడం దారుణమైన విషయం. జరూర్ వతలి కేసులో ఢిల్లీ హైకోర్టు అందుకే కేసు మూలాల్లోకి వెళ్లి అది లోపభూయిష్టంగా ఉందని తేల్చింది. కాని జస్టిస్ ఖాన్‌విల్కర్ దీన్ని తప్పుపట్టారు. అంత లోతుల్లోకి వెళ్లాల్సింది కాదని తీర్పునిచ్చారు. మనీ లాండరింగ్ కేసులో తప్పుగా ఉన్న ప్రతి అంశాన్ని ఆయన సమర్థించారు. పోలీసుల హత్యాకాండపై నిరసన తెలిపినందుకు ఆదివాసులకు శిక్ష వేశారు. గుజరాత్ మతమారణకాండపై సిట్ నివేదికను సవాలు చేసినందుకు గాను తీస్తా సెతల్వాడ్‌పైకి పోలీసులు విరుచుకుపడటానికి కారకులైనారు. ఇన్ని కారణాల వల్ల ఖాన్ విల్కర్‌ను భాటియా అతి తీవ్రంగా విమర్శించారు. మీరు కోర్టుకు రావడానికి స్వాతంత్రం ఇవ్వగలను గాని వచ్చిన తర్వాత స్వతంత్రం ఉంటుందా లేదా గ్యారంటీ ఇవ్వలేను అన్న ఆయన వాక్యాన్ని 32వ అధికారణానికి ఎసరు పెట్టడం వంటిదిగానే పరిగణించారు. జస్టిస్‌లలిత్ హయాంలో జిఎన్ సాయిబాబాకు ముంబాయి హైకోర్టు ఉపశమనం కలిగిస్తే జస్టిస్ లలిత్ రాత్రికి రాత్రే దాన్ని తిరగదోడారు. ఇక జస్టిస్ జిఎంషా విషయానికొస్తే ఆయన సాయిబాబాను మళ్లీ జైలుకే పంపేందుకు హడావుడిగా ఆదేశాలిచ్చారు. మొత్తం మీద ఈ పుస్తకం చదివితే న్యాయవ్యవస్థ వాస్తవ రూపం, దాని అంతర్గత రాజకీయాలు, అధినేతల ఒత్తిళ్లు అనేకం ప్రజల దృష్టికి రాకుండా పోతున్నాయనే పరమ సత్యం అవగతమవుతుంది. ■

లంబోదర లకుమికర...

"లంబోదర లకుమికర/ అంబాసుత అమర వినుత" ఈ పాట లేకుండా వినాయక చవితి జరుగదు. పాడేవాళ్ళలో సగం మందికి అది రాసింది పురంధరదాసు అని తెలియదు. చిన్నప్పుడు ఆ లకుమికర అన్న పదం తెలియక, అర్థం కాక, లడ్డు మెక్కరా అని పాడుకుంటూ ఉంటే పెద్దోళ్ళు అరుస్తుంటే ఆ వినాయకచవితే వేరు. ఆ రోజు రాత్రి బయటకు రావాలంటే భయం, చంద్రుడు ఎక్కడ కనబడతాడో, మనం చూస్తామేమో అని. రాజ్యాంగ సవరణలు ఉన్నట్టే, ప్రతి దానికి ఒక పరిష్కారం పెట్టారు. చవితి చంద్రుడిని చూస్తే నీలాపనిందలు కలగకుండ శమంతకమణి చుట్టూ తిరిగే కథను వింటే ఇక దోషం ఉండదట. ఆ విషయం తెలిశాక డైరెక్టుగానే చూసేవాళ్ళం చంద్రుడిని. ఇప్పుడు డైరెక్టుగా చంద్రుడి మీదికి చంద్రయానునే పంపాము. ఆ కథ వింటే చాలు పాపాలన్నీ పోతాయి అని ఎవరైనా చెప్పుచ్చు. అయితే ఆ కథలో ఇస్రోను నెలకొల్పిన నెహ్రూ పేరు రాకూడదు అని ఒక కండిషనూ ఉండొచ్చు. ఏమైనా కండిషన్‌డ్ బెయిలు కూడా దొరకని గడ్డు రోజుల్లో ఉన్నాము. చంద్రుడైనా సరే ఏమీ చేయలేని పరిస్థితి. లంబోదర లకుమికర పాటలో నమో నమో అని కూడా వస్తుంది. దాన్ని ఆసరా చెసుకొని వినాయక చవితి సందర్భంగా దేశంలోని అన్ని పాఠశాలల్లో, కాలేజీల్లో ఒకటేమిటి కరోన సమయంలో వాయించిన గంటల్లాగా, పంద్రాగస్టుకు ఎగరేసిన జండాలాగా, ఈ నమో నమో ఓ మోత మోగించి ఉంటే ఎంత బాగుండేది అన్న ఆలోచన రాలేదేమో నాయకులకు.




జంధ్యాల రఘుబాబు
9849753298

లంబోదరుడు అంటే పెద్ద పొట్ట కలవాడు అంటే వినాయకుడు అని ఆ పాటలోని అర్థం. అయితే అలాంటి పొట్ట పెట్టుకున్న నాయకులే ఒక తరం ముందు ఎక్కువగా కనిపించేవాళ్ల. ఇప్పుడు బీపీలు, మధుమేహాలు ఎక్కువవుతున్నాయని నాయకులు కూడా నాజూగ్గా తయారవుతున్నారు. స్లిమ్ ఫిట్ బట్టల్లో ఒదిగిపోతున్నారు. మామూలు ప్యాంటు, షర్టు వేసుకున్న ముఖ్యమంత్రుల్నీ చూస్తున్నాం. తమదైన స్టయిల్లో ఖరీదైన బట్టలు, అద్దాలు, చెప్పులు ఇలా అన్నీ వేసుకుంటున్న నిరాడంబరులనూ చూస్తున్నాం, అతి నిరాడంబరులనూ చూస్తున్నాం. అసలు మనుషులకు ఈ పొట్ట ఎలా పెరుగుతుంది, ఎందుకు పెరుగుతుంది అని ఆలోచిస్తే తిండి ఎక్కువై, ఆ ఎక్కువగా తీసుకున్న ఆహారం కొవ్వు రూపంలో పొట్టలో స్థలాన్ని ఆక్రమిస్తుంది. మానవ పరిణామ దశలో అందరూ సమంగా కష్టపడి సమంగా తిన్నప్పుడు అందరి బొజ్జలూ సాపుగా ఉండేవి. తరువాత కాలంలో మిగులు ఏర్పడ్డాక కొందరు కూచొని తింటూ ఇతరులతో పనిచేయించడం మొదలు పెట్టినాక ఈ బొజ్జ అనేది పెరగడం మొదలు పెట్టిందని గమనించాలి.

భూలోకం ఎలా ఉందోనని చూసి రమ్మంటే బ్రహ్మచారి అయిన వినాయకుడు బయలుదేరి బాగా పూజలు చేయించుకొని నిమజ్జనమయ్యాక మళ్ళీ కైలాసం చేరుకొని శివుడికి, పార్వతికి రిపోర్టు ఇస్తాడు భూలోకంలో అంతా బాగున్నారని. ఈ ఫార్ములాను పట్టుకొని ప్రతిపక్షంలో ఉన్న నాయకులు కొందరు దేశమంతా తిరిగి ప్రజల కష్ట సుఖాలను తెలుసుకోడానికి బయలుదేరతారు. వాళ్ళు బ్రహ్మచారులు కావచ్చు, కాకపోవచ్చు అది వేరే సంగతి. అయితే అధికారంలో ఉన్నవాళ్ళు ఈ పాద యాత్రలు చేయరెందుకు అన్న అనుమానం రావచ్చు. అదీ చెప్పుకుందాం. అధికారంలో ఉన్న నాయకులు తమ పాలనలో అంతా చల్లగా ఉన్నారని, తాము ప్రవేశపెట్టిన పథకాల వల్ల ప్రజలు చాలా సుభిక్షంగా ఉన్నారని తమ రిపోర్టులు తామే ఇచ్చుకుంటూ ఉంటారు కాబట్టి ఆ పనిపై తిరుగుతూ ఉంటారు. అయితే ఆ తిరుగుడు మంచి మంచి వాహనాల్లో, హెలికాప్టర్లలో ఉంటుంది. అంతే తేడా, మిగతాదంతా...

సురుకు



మా మిత్రుడు తనకు కొరుకుడు పడని విషయమొకటుందని చెబుతూ కొందరికి బొజ్జ పెరుగుతుంది కొందరికి పెరగదు ఎందుకు అన్న ప్రశ్నవేశాడు. ఇంకో మిత్రుడు బాగా కొరుకుడు పడితే ఇంకా బాగా తిన్నాడని అర్థం, అటువంటి వాళ్ళకు బొజ్జ పడుతుంది, అని ప్రశ్నలోనుండే జవాబుని లాగాడు. నిజంగానే ఇది కొరుకుడు పడని విషయంగా అనిపించినా బాగా ఆలోచిస్తే కరెక్టే అనిపించింది. ఉన్నవాడికి తింటే అరగదు, లేనివాడికి తిండే దొరకదు అని సినారె గారు ఎప్పుడో రాశారు. హెచ్చుతగ్గులు తొలగేరోజు ఎప్పుడొస్తుందో ఏమో అనీ అంటారాయన. రిక్షా తొక్కేవాడికి పొట్టే ఉండదు, అందులో ఎక్కి తిరిగేవాడికి బాన పొట్ట, ఇంట్లో సైకిలు తొక్కుతాడు, ఇది పూర్వపు పరిస్థితి. ఇప్పుడు ఆ రిక్షాలు లేవు కాని కష్టపడేవాళ్ళు వేరే విధాలుగా కష్టపడుతూనే ఉన్నారు. ఏమైనా ఈ బొజ్జ అనేది సుఖానికి, అనారోగ్యానికి గుర్తుగా భావించాలి. తిష్టజీవి సాపాటు కష్టజీవికి గ్రహపాటు అని ఇంకో కవి రాశాడు. ఇలా చెప్పుకుంటూ పోతే బొజ్జలున్నోళ్ళంతా కళ్లగట్టే అవకాశముంది. అందుకే వాళ్ళకు ఓ సూచన, ఇకనైనా దాన్ని తగ్గించుకొండి అని.

ఈ వినాయక చవితి సమయంలో స్వామివారికి రకరకాల నైవేద్యాలు పెడతారు. తరువాత ప్రసాదంగా తామే తిని బ్రేవ్‌మని త్రేనుస్తారు. స్వామి తిననే తినడు. కోతులు లాంటివి రాకుండా స్వామి దగ్గర కాపలా కూడా ఉంటారు. అందుకే లేటెస్టు వినాయకుడు తన ముందు అన్నీ పెట్టి మళ్ళీ తామే తినేశారు అని రిపోర్టివ్వాలి పేరెంట్సుకి. భూలోకంలో ఏమైనా స్కిల్స్ నేర్చుకొచ్చావా? అని వాళ్ళడిగితే, తనకు నారదుడు ఎదురై భూలోకంలో నీకు స్కిల్సు నేర్పుతామని ఎవరైనా చెబితే వద్దు అని సూటిగా అనమన్నాడని గుర్తు చేశాడు లంబోదరుడు. వద్దులే నాన్నా ఆ భూలోకంలో నీవు స్కిల్సు నేర్చుకుని తరువాత కష్టాలు పడుతుంటే మేము మారువేషాలతో వచ్చి చూడటం అంత బాగుండదు, అయినా అక్కడ ఎవరికీ ఎటువంటి స్కీముల గురించి చెప్పడం లాంటిది చేయలేదు కదా! అవే తరువాత స్కాములుగా మారతాయి అన్న అమ్మ ప్రశ్నలకు బ్రేకు వేసి ఆకలవుతుంది ఏదైనా పెట్టమ్మా అన్నాడు వినాయకుడు. నేను భూలోకంలో ఎవ్వరితోనూ ఎటువంటి ఒప్పందాలు చేసుకోలేదులే భయపడొద్దు అన్నాడు వినాయకుడు. శివుడు ముసిముసి నవ్వులు నవ్వుతున్నాడు. తనకు ప్లాస్టిక్ సర్జనుగా భూలోకంలో పేరు రావడం వెనుక ఎన్ని స్కీములు దాగున్నాయో అనీ అనుకున్నాడు లోలోపల. ■

ఆప్యాయతలు.. ఆలింగనాలు...

'దేనికైనా టైం రావాలి బ్రో...' అనేది ఇప్పుడు మనం వింటున్న ఓ కామన్ డైలాగ్. ప్రస్తుతం బీఆర్‌ఎస్‌లోని అసంతృప్త నేతలు, అసమ్మతివాదులకు ఆ టైం వచ్చింది.. అది కూడా మాంచిగా కలిసొస్తోంది. లేకపోతే మొన్నటి దాకా సీటివ్వలేదని సీఎం కేసీఆర్ సాబ్ మీద కారాలు మీరాలు నూరిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య... ఏకంగా అక్కడ సీటు సంపాదించుకున్న మాజీ మంత్రి కడియం శ్రీహరిని దగ్గరుండి మరీ గెలిపిస్తానని చెప్పటమేంటి..? నేను లేస్తే మనిషిని కాదంటూ సీఎం మీద శివాలెత్తిన జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని కేసీఆర్ పిలిచి మరీ ఆర్టీసీ చైర్మెన్‌గా చేయటమేంటి..? ఈ సీట్లో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరరెడ్డిని గెలిపిస్తానంటూ చేతిలో చెయ్యేసి ముత్తిరెడ్డి చెప్పటమేంటి..? ఏంటంటే... నథింగ్ బట్... అంతా ఎన్నికల మాయ అంటున్నారు బీఆర్‌ఎస్ జనాలు. ఇక్కడ గమ్మత్తేమంటే... మొన్నటిదాకా ప్రగతి భవన్ తలుపు కాడ బాస్ అపాయింట్‌మెంట్ కోసం ఎదురు చూసి, చూసీ కండ్లు కాయలుగాసిన ఇలాంటి నేతలకు సార్ దర్శనభాగ్యం కలగలేదు. కానీ ఎన్నికలు దగ్గర పడుతుండటం, మైనంపల్లి హన్మంతరావులాంటి వారు రాజీనామాలు చేయటం, కాంగ్రెస్ స్పీడ్ పెరగటం తదితర పరిణామాలతో ప్రగతిభవన్ తలుపులు ఒక్కసారిగా తెరుచుకోవటం మొదలుపెట్టాయి. సారు ఆగ్రహాలు, అసంతృప్తుల ఆవేశాల స్థానంలో ఆప్యాయతలు, ఆలింగనాలు షురూ అయ్యాయి. ఆ వెంటనే అసమ్మతి నేతలను పదవులు వరిస్తున్నాయి. అబ్బ... మస్తు రంజుగుంది రాజకీయం.

-బి.వి.యన్.పద్మరాజు

రిపోర్టర్స్ డైరీ

'కొట్టినట్టు... ఏడ్చినట్టు'

ఈసారి ఎన్నికలకు ఎలాంటి ఎజెండా లేకపోవటమో.. లేక బిల్లును ప్రవేశపెట్టి, దానికి మెలికలు పెట్టేందుకు చేశారో తెలియదు గానీ... మొత్తానికి ఎన్నో ఏండ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న మహిళా బిల్లుకు పార్లమెంటులో మోక్షం లభించింది. దీంతో ఊరూ వాడా ఏకమై మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. దీంతో సంబరాలు అంబరాన్ని తాకాయి. ఈ సంగతిని కాసేపు పక్కనబెడితే... అసలు ఈ మహిళా బిల్లు రావటానికి తానే కారణమనీ, తాను చేసిన పోరాటం వల్లే (ప్రస్తుత పార్లమెంటు సమావేశాలకు కొద్ది రోజుల ముందు హడావుడి చేశారు లెండి...) మోడీ సర్కార్ తలొగ్గి బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిందంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ తనయ, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తున్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, సీనియర్లు, జూనియర్లనే తేడా లేకుండా గులాబీ పార్టీ నేతలు ఆమెను ప్రశంసిస్తూ పుష్పగుచ్ఛాలతో ముంచెత్తుతున్నారు. ఈ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్న రాజకీయ పండితులు మాత్రం... 'ఇటీవల బీఆర్‌ఎస్, బీజేపీ రాసుకుని పూసుకుని తిరుగుతున్న క్రమంలో 'నువ్వు కొట్టినట్టు నటించు, నేను ఏడ్చినట్టు నటిస్తా...' అన్నట్టుగా ఈ వ్యవహారం ఉందంటూ ఎద్దేవా చేస్తున్నారు. మహిళా బిల్లు లోక్‌సభలో ప్రవేశపెడతారని ముందుగా తెలిసే... కవిత ఈ మధ్య ఆ బిల్లుపై హడావుడి చేశారంటూ వారు సెటైర్లు విసురుతున్నారు. లేకపోతే ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న బిల్లును కవిత ఒక్క ధర్నా చేయగానే దాన్ని ఆమోదించటానికి బీజేపీ ఏమైనా తెలివి తక్కువ పార్టీ అనుకున్నారా..? అంటూ కవిత మీద విమర్శల దాడి మొదలైంది. 'కవితక్క ఒక్కసారి ఆందోళన చేస్తేనే ఢిల్లీలోని మోడీ సర్కారు దిగొచ్చినప్పుడు... అదే హైదరాబాద్‌లోని కేసీఆర్ ప్రభుత్వానికి ఆమె ఒక్క మాట చెబితే... దళితులకు మూడెకరాల భూమి, కేజీ టూ పీజీ ఉచిత విద్య, నిరుద్యోగ భృతి, అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళిత, బీసీ, మైనారిటీ బంధు పథకాలు బ్రహ్మాండంగా అమలవుతాయి కదా? హైదరాబాద్‌లోని జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కూడా వస్తాయి కదా..? అంటూ మరికొందరు వ్యాఖ్యానిస్తున్నారు. నిజమే.. ఈ అంశాలపై కవితక్క ఒక్కసారి స్పందిస్తే ఎంత బావుంటుందో...

-కే.నరహరి

క్రాస్‌రోడ్‌లో 'కారు' దిగుతారా..?

ఏపీ మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ స్కీమ్‌లో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో ఆయన పట్ల సానుభూతి చూపించేవారు ఉన్నారు. విమర్శించేవాళ్లూ ఉన్నారు. సానుభూతి చూపించేవారి వాదన మాత్రం.. ఈ వయసులో ఆయన పట్ల జగన్ ఇంత ఘోరంగా ప్రవర్తిస్తారా? ఆయనో సైబరాబాద్ సృష్టికర్త, అమరావతి నిర్మాత, స్వర్ణాంధ్ర సాధకుడు. అలాంటి మహానేతపై జగన్ కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారంటూ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు ప్రతిరోజూ ఏదో ఓచోట నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఆయన త్వరగా బయటకు రావాలంటూ కొంత మంది అభిమానులు పూజలు, ప్రార్థనలు కూడా చేస్తున్నారు. కొన్ని రాజకీయ పార్టీల నేతలు మాత్రం చంద్రబాబు అరెస్టును ఖండించారు. ఆయన కోసం సొంత పార్టీలోళ్లు నిర సనలు తెలపవచ్చు, ఖండించనూవచ్చు. కానీ ఇక్కడ వింత ఏంటంటే, టీడీపీ మాజీ నేత, ప్రస్తుత బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు...చంద్రబాబు జైల్లో ఉంటే తెగబాధపడిపోతున్నారు. ఎన్టీఆర్ ఘాట్‌కు వెళ్లి ఆవేదన చెందారు. ఆదివారం దీక్ష చేస్తానని ప్రకటించారు. మోత్కుపల్లి తీరు ప్రజలను సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తున్నది. చంద్రబాబు అరెస్టును బీఆర్‌ఎస్ ఖండించి వదిలేసింది. కానీ ఆ పార్టీకి చెందిన మోత్కుపల్లి మాత్రం దీక్ష చేస్తానడంతో ఆయన దారి ఎటువైపు? అంటూ సోషల్‌మీడియాలో ట్రోల్ అవుతున్నాయి. టీడీపీ, బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు తిరిగిన ఆయన...స్వతంత్ర అభ్యర్థిగా కూడా ఎమ్మెల్యేగా గెలిచారు. బీఆర్‌ఎస్ నాయకుడిగా ఉన్నప్పటికీ బాబు కోసం పడే తపన చూస్తే ఆయన క్రాస్‌రోడ్‌లో 'కారు' దిగి 'సైకిల్' ఎక్కుతారా ఏంది? అనే చర్చ నడుస్తోంది...

- గుడిగ రఘు

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల నిర్మాణంపై భిన్నస్వరాలు

- ప్రచారంలోనే వేగం..పనుల్లో తీవ్ర జాప్యం
- స్థానికులు, సాగునీటిరంగ నిపుణుల్లో అసంతృప్తి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

పాలమూరు-రంగారెడ్డి సాగునీటి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం చెబుతున్నట్టుగా పనుల్లో వేగం లేదనీ, తీవ్ర జాప్యం జరుగుతున్నదనే అభిప్రాయాలు వెల్లు వెత్తుతున్నాయి. మొత్తం తొమ్మిది మోటర్లకుగాను కేవలం ఒకటే మోటర్‌ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. 2015లో శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టుకు రకరకాల సాంకేతిక సమస్యలు, జలవివాదాలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత తదితర అంశాలు అడ్డంకులుగా ఉన్న విషయం విదితమే. దీంతో అనవసరంగా జాప్యమవుతున్నది. కృష్ణాజలాలను శ్రీశైలం జలాశయం నుంచి తీసుకువచ్చి 12.30 లక్షల ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. దాదాపు ఆరు జిల్లాలు లబ్ధిపొందనున్నాయి. ప్రతిరోజూ రెండు టీఎంసీలను శ్రీశైలం జలాల నుంచి ఎత్తిపోసేందుకు ఈ ప్రాజెన్టును ఉద్దేశించారు. మొత్తం ఐదు చొప్పున రిజర్వాయర్లు లిఫ్టులు ఏర్పాటు చేశారు.

7.15 టీఎంసీల తాగునీరు, 79 టీ ఎంసీల సాగునీటి కోసం కేటాయింపులు చేశారు. కాళేశ్వరాన్ని మించిన ప్రాజెక్టుగా ప్రభుత్వం చెప్పు కుంటున్నది. కానీ, వాస్తవంలో ప్రాజెక్టు పరిస్థితి భిన్నంగా ఉందంటూ స్థానికంగా ప్రజల్లో ప్రచారం జరుగుతున్నది. రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు, సాగునీటి రంగ నిపుణులు సైతం ఈ విషయాన్ని అంగీకరిస్తున్నారు.



ఏడేండ్ల తర్వాత..

శంకుస్థాపన చేసిన ఏడేండ్ల తర్వాత ప్రాజెక్టుపై ప్రేమ పుట్టుకొచ్చిందంటూ విమర్శలు చేస్తున్నారు. త్వరలో ఎన్నికలు ఉండటమే ఇందుకు కారణమంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఒకవైపు ప్రభుత్వం 80 శాతం పనులు పూర్తయ్యాయని ప్రచారం చేసుకుంటుండగా, వాస్తవంలో 30 నుంచి 40 శాతం పనులే జరిగాయని స్థానిక ప్రజలు, సాగునీటిరంగ నిపుణులూ చెబుతున్నారు. పంపుల దగ్గర నుంచి మొదలెడితే మోటర్ల వరకు చాలా పనులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి.

ఇటీవల వెట్‌రన్ చేపట్టినా, మొ త్తం తొమ్మిది పంపులకుగాను ఒకటే పంపు ద్వారా నీళ్లను వదిలారు. ఈ నీళ్లు సైతం ప్రవహించడానికి ఇంకా కాలువలే తవ్వలేదు. వారం రోజుల క్రితమే వాటి కోసం టెండర్లు పిలిచారు.

మూడు రెట్లు పెరిగిన వ్యయం

ప్రాజెక్టును సర్కారు రెండు ఫేజులుగా చేపట్టింది. ఫేజు-1 కింద ప్రధాన పనులు, ఫేజు-2 కింద కాలువల తవ్వకం, ఇతర పనుల చేసేందుకు టెండర్లను పిలిచింది. . సీడబ్ల్యూసీ నుంచి సైతం అనుమతులు సైతం పూర్తిగా రాలేదు. చివరకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)సైతం ఇంకా పరిశీలనకు నోచుకోలేదు. కృష్ణాజలాల విషయంలో ఏపీ వేసిన కేసును జస్టిస్ బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ ఇటీవలే కొట్టేసింది. దీంతో త్వరలో డీపీఆర్‌ను పరిశీలించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏపీతో పెండింగ్‌లో ఉన్న అనేక జలవివాదాల్లో ఇదొకటి. ప్రాజెక్టుకు రూ.35,200 కోట్లకు అనుమతులు ఇవ్వగా, ఇప్పటివరకు రూ.26, 262 కోట్లు ఖర్చుపెట్టినట్టు వెట్‌రన్ సందర్భంగా ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం కాళేశ్వరంపై పెట్టిన శ్రద్ధ, పాలమూరుపై పెట్టకనే తీవ్ర ఆలస్యమైందనే విమర్శలు వస్తున్నాయి. అందుకే అంచనా వ్యయం సైతం మూడు రెట్లు పెరిగిందని అంటున్నారు. దాదాపు రూ. 85 వేల కోట్లకు చేరినట్టుగా సాగునీటి శాఖ చెబుతున్నది. ఈ విషయమై కూడా స్థానిక ప్రజలు, రాజకీయ పార్టీల నేతలు, సాగునీటిరంగ నిపుణుల నుంచి ఆరోపణలు, విమర్శలు వస్తున్నాయి. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు రీడిజైన్ చేయడం ద్వారా ప్రాజెక్టు దశ-దిశను మార్చేశారనే విమర్శలు ఇప్పటికే ఉన్నాయి. అందుకే కోర్టు కేసులు సైతం జాప్యానికి కారణమని అంటున్నారు. కాగా పనుల్లో నాణ్యత లేదని నిపుణులు చెబుతున్నారు.

బాహుబలి మోటర్లు

బాహుబలి మోటర్ల తయారీ బాధ్యత బీహెచ్‌ఈఎల్‌కు అప్పగించినప్పటికీ, ఏడేండ్లు దాటినా చివరిదశకు పనులు చేరకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఏడాది చివరలో ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో హడావిడిగా డ్రైరన్, వెట్‌రన్ చేపట్టారంటూ మాజీ మంత్రులు నాగం జనార్ధన్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు విమర్శించిన సంగతి తెలిసిందే. కాలువల పనులు చేపట్టకుండానే ప్రాజెక్టు ప్రారంభోత్సవం చేయడం ప్రజలను మోసగించడానికేనని ఆరోపించారు. ఇది సరికాదని మీడియాలో పలుమార్లు వ్యాఖ్యానించారు. నిజానికి ప్రాజెక్టు పనులు 30 నుంచి 40 శాతమే పూర్తయ్యాయని సాగునీటిరంగ నిపుణులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ మరోసారి కరువుబారిన పడే ప్రమాదముందన్నారు. రీడిజైన్ చేసినా ప్రయోజనం కలగలేదన్నారు. పంటకాలువలు, బ్రాంచ్ కెనాళ్ల పనులు ఇంకా ప్రారంభమే కాలేదని గుర్తు చేశారు. పాత ప్రాజెక్టులైన కల్వకుర్తి, నెట్టెంపాడు ఆయకట్టే పూర్తిగా సాగులోకి రాలేదని వివరించారు. రాష్ట్రంలో ప్రభుత్వం రూ.1.30 లక్షల కోట్లు ఖర్చుపెడితే సగం ఆయకట్టు కూడా ఖాస్తులోకి రాకపోవడం పట్ల ఆశ్చర్యం వ్యక్తంచేశారు.

ఎంపీ బిధూరి వ్యాఖ్యలకు బీజేపీదే బాధ్యత బీఎస్పీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తమ పార్టీ ఎంపీని ఉద్దేశించి పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీ రమేష్ బిధూరి చేసిన వ్యాఖ్యలకు బీజేపీనే బాధ్యత వహించాలని బీఎస్పీ మైనార్టీ విభాగం కన్వీనర్లు అబ్రార్ హుసేన్ ఆజాద్, మౌలానా షఫీ మసూది డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అధికార ప్రతినిధులు సాంబశివగౌడ్, అరుణతో కలిసి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు.లోక్‌సభలో బీఎస్పీ ఎంపీ కున్వర్ డానిష్ అలీని ముల్లా టెర్రరిస్ట్ అంటూ బిధూరి చేసిన వ్యాఖ్యలు అహంకార పూరితమైనవన్నారు. ఉద్దేశపూర్వకంగా చేసిన వ్యాఖ్యలు,వాడిన భాష ఒక మతాన్ని కించపర్చేలా ఉన్నాయని తెలిపారు. తక్షణమే బీజేపి ఎంపీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలనీ, అనర్హుడిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. దేశంలో రాజ్యాంగ విలువలు, మత సామరస్యాన్ని దెబ్బతీయటమే బీజేపీ పనిగా ఉందని విమర్శించారు.

సీఎం కేసీఆర్ నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలి

- వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఎం కేసీఆర్ నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉద్యమ కాలంలో గ్రూప్-1 రాయకుండ్రి, మనయ్ మనమే రాసుకుందామంటూ రెచ్చగొట్టిన కేసీఆర్..స్వరాష్ట్రంలో కొలువులు ఎక్కడికి పాయే అని విమర్శించారు. తొమ్మిదేండ్లు గడిచినా ఉద్యోగ నోటిఫికేషన్లు వేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 503 పోస్టులకు రెండు సార్లు పరీక్షలు నిర్వహించి వాటిన రద్దు చేసిన ఘటన ఇక్కడే జరిగిందని ఎద్దేవా చేశారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడటం మానుకోవాలని హితవు పలికారు.

'ఆధార్' ఆధారిత చెల్లింపు వద్దు

- ఆర్బీఐ గవర్నర్‌కు బ్యాంక్ బచావో ఫోరమ్ లేఖ
- బ్యాంకు మోసాలపై ఆందోళన

న్యూఢిల్లీ : ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్‌ను వ్యతిరేకిస్తూ 'బ్యాంక్ బచావో దేశ్ బచావో మంచ్' స్పందించింది. ఈ మేరకు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్‌కు లేఖ రాసింది. ఈ చెల్లింపు వ్యవస్థ ద్వారా జరిగే బ్యాంకు మోసాలపై మంచ్ ఆందోళన వ్యక్తం చేసింది. 'బ్యాంక్ బచావో దేశ్ బచావో మంచ్' ఖాతాదారులకు ఆధార్ కార్డ్ మోసం నుంచి రక్షణ కల్పించాలని లేఖలో అభ్యర్థించింది. తగు చర్యలు తీసుకోవాలని ఆర్బీఐ గవర్నర్‌ను కోరింది. ఆధార్ కార్డును ఉపయోగించి వినియోగదారుల వేలిముద్రలను అనుకరిస్తూ మోసగాళ్లు ఇప్పుడు బ్యాంకుల నుంచి డబ్బును దోచుకుంటున్నారు అని వివరించింది.

అసోసియేషన్ జాయింట్ కన్వీనర్లు బిశ్వ రంజన్ రాయ్, సౌమ్య దత్తాలు లేఖ రాసినవారిలో ఉన్నారు.

రాష్ట్రంలో సింటెక్స్ రూ.350 కోట్ల పెట్టుబడులు

- అందుబాటులోకి రానున్న 1000 ఉద్యోగాలు
- 28న శంకుస్థాపన

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రానున్నది. ప్రముఖ ప్లాస్టిక్ నీటి ట్యాంక్‌ల తయారీ కంపెనీ సింటెక్స్ రాష్ట్రంలో రూ.350 కోట్ల పెట్టుబడిని పెట్టనున్నది. వెల్‌స్పన్ గ్రూప్ కంపెనీ భాగస్వామిగా ఉన్న సింటెక్స్ ఇక్కడ తయారీ యూనిట్‌ను నెలకొల్పడానికి ముందుకు వచ్చింది. ఈ పెట్టుబడి ద్వారా సుమారు 1000 ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. రంగారెడ్డి జిల్లా చందన్వల్లిలో సింటెక్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ ప్లాంట్‌లో సింటెక్స్ వాటర్ ట్యాంకులను, ప్లాస్టిక్ పైపులను, ఆటో కాంపోనెంట్స్; ఇతర పరికరాలను తయారు చేయనుంది. ఈ కంపెనీ తయారీ ప్లాంట్ శంఖుస్థాపన కార్యక్రమం ఈ నెల 28 తేదిన జరగనున్నది. వెల్‌స్పన్ కంపెనీ చైర్మన్ బికె గోయెంకా, మంత్రి కెటిఆర్ ఈ కార్యక్రమానికి హజరుకానున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో భారీగా పెట్టుబడి పెట్టి విజయవంతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వెల్‌స్పన్ గ్రూప్ తెలంగాణ రాష్ట్రంలో మరింత విస్తరించనున్నడం పట్ల మంత్రి కెటిఆర్ హర్షం వ్యక్తం చేశారు. సింటెక్స్ కంపెనీ అదనపు పెట్టుబడులకు కంపెనీకి ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన మౌలిక వసతుల వలన అనేక నూతన పెట్టుబడులు రాష్ట్రానికి తరలి వస్తున్నాయని, అయితే ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్రంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీలు తమ కార్యకలాపాలను, తమ పెట్టుబడులను విస్తరించడాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా తెలుసుకున్నదని మంత్రి కెటిఆర్ తెలిపారు.

నీరా కేఫ్ బిడ్లను ఉపసంహరించుకోవాలి

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులుఎంవీ రమణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన నీరా కేఫ్‌కు సంబంధించి బిడ్లను కోరుతూ నోటిఫికేషన్ వేయటం సరికాదనీ, దాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ రమణ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇటీవలే ప్రారంభమైన ఆ కేఫ్ టూరిజం శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్నదని తెలిపారు. కానీ..ఆ సంస్థ కేఫ్‌ను నడపకుండా వైదొలిగి బిడ్లు వేయాలని కోరడం సరికాదని పేర్కొన్నారు. తద్వారా ప్రభుత్వం తమ బాధ్యతనుంచి తప్పుకుంటోందని తెలిపారు. ఆ కేఫ్‌ను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్రను మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. టాడి కార్పొరేషన్ ద్వారా దాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. నీరా కేఫ్ సెంటర్లకు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని విజ్ఞప్తి చేశారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా

- నల్ల బెలూన్లతో ఆందోళన



నవతెలంగాణ-హైదరాబాద్

తెలుగుదేశం అధినేత చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు నిరసన తెలియజేయడం మా హక్కు అని, ఆ హక్కుని కాలరాయవద్దని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నట్టు ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు అన్నారు. బెంగుళూరు లాంటి మహా నగర్లోనే కాకుండా ప్రపంచంలోని అనేక దేశాలలో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తే అక్కడి పోలీసులు అడ్డు చెప్పలేదని గుర్తు చేశారు. కానీ తెలంగాణలో మాత్రం నిరసనను అణచివేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపు మేరకు శనివారం ఎన్టీఆర్ భవన్ లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా నల్ల బెలూన్లు ఎగురవేసి నిరసన తెలిపారు. ఏపీ సీఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జాతీయ క్రమ శిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చంద్రబాబును ఏ తప్పు చేయకుండా అక్రమంగా అరెస్టు చేసి జైలుకు తరలించడాన్ని ప్రజలందరూ నిరసిస్తునారని గుర్తు చేశారు. ప్రజానాయకుడైన చంద్రబాబు కి జైలులో సరైన సౌకర్యాలు ఇవ్వకుండా, దోమల మధ్యలో ఉంచడాన్ని తీవ్రంగా ఖండించారు. జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుని అరెస్టు చేస్తే అవినీతి బయటకు వస్తుందని జగన్ అనుకున్నాడనీ, .కానీ ఆయన చేసిన అభివద్ధి బయటకు వచ్చిందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు అజ్మీరా రాజునాయక్,గడ్డి పద్మావతి, జక్కిలి ఐలయ్య యాదవ్, జీవీజీ నాయుడు, అనుబంధ సంఘాల అధ్యక్షులు షకీలారెడ్డి, శ్రీపతి సతీష్, పోలంపల్లి అశోక్, హరికష్ణ తదితరులు ప్రసంగించారు.

జర్నలిస్టుల ఇండ్లస్థలాల సమస్యను పరిష్కరించండి

- మంత్రి మహేందర్‌రెడ్డికి ఫెడరేషన్ వినతి
- పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పిన నేతలు



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర సమాచార, గనులు, భూగర్భవనరుల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. ఇండ్ల స్థలాల కోసం జర్నలిస్టులు ఏండ్ల తరబడి ఎదురుచూస్తున్నారని గుర్తు చేసింది. శనివారం మంత్రి మహేందర్‌రెడ్డి పుట్టిన రోజు నేపథ్యంలో ఆయనకు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి.బసవపున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శి ఇ.చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, హెచ్‌యూజే నేత పి.నాగవాణి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వడానికి అభ్యంతరం లేదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లోని జర్నలిస్టులకు వెంటనే ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని సూచించారు. హైదరాబాద్‌లోని జేఎన్‌జే, జూబ్లీహిల్స్, గ్రేటర్ హైదరాబాద్, దక్కన్ హౌసింగ్, తెలంగాణ హౌసింగ్ సొసైటీల్లో సభ్యత్వం ఉన్న జర్నలిస్టులతోపాటు లేనివారికి కూడా ఇండ్లస్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకుపోతానని మంత్రి ఫెడరేషన్ నాయకులకు హామీ ఇచ్చారు.

భారీ వర్షం..పిడుగుపాటుకు ఇద్దరు మృతి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

భారీ వర్షంతో పిడుగులు పడిన ఘటనలో కుమురంభీం-ఆసిఫాబాద్ జిల్లాలో ఇద్దరు మృతిచెందారు. ఆసిఫాబాద్ మండలం హీరాపూర్ గ్రామంలో బోయిరే విట్టు పొలంలో యూరియా వేసేందుకు కుటుంబ సమేతంగా వెళ్లాడు. యూరియా వేస్తున్న క్రమంలో ఆకస్మాత్తుగా పిడుగు పడటంతో భార్య బోయిరే మీనా అక్కడికక్కడే చనిపోయింది. ఆమె తల్లి లక్ష్మి గాయాలతో బయటపడింది. ఆమె జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. చిర్రకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని గుట్టచెల్మ గ్రామంలో పొలం దున్నుతున్న దేవ్‌రావు పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. ఇద్దరి మృతదేహాలను ఆసిఫాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. జిల్లాలో శనివారం సాయంత్రం ఒక్కసారిగా భారీ వర్షం పడింది. అడ, వట్టి వాగు ప్రాజెక్టుకు సంబంధించిన రెండేసి గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నారు.

ఎస్సీ వర్గీకరణకు మద్దతివ్వొద్దు

- సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజాకు మాలమహానాడు విజ్ఞప్తి



న్యూఢిల్లీ : ఓటు బ్యాంక్ రాజకీయాల కోసమే ఎస్సీ వర్గీకరణ చేయాలని చూస్తున్నారనీ, అలాంటి నిర్ణయాలకు మద్దతివ్వొద్దని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య జాతీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం నాడిక్కడ సీపీఐ ప్రధాన కార్యదర్శి డీ. రాజాను కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం చెన్నయ్య మాట్లాడుతూ ఉషా మెహ్రా కమిషన్ పేర్కొన్నట్టు తెలంగాణలో మాల, మాదిగల్లో ఎవరు అభివృద్ధి చెందారో శాస్త్రీయంగా అధ్యయనం చేసేందుకు జ్యూడిషీయల్ కమిషన్ వేయాలని డిమాండ్ చేశారు. అలాగే దళితుల జనాభాకు అనుగుణంగా ఎస్సీ రిజర్వేషన్లను 20 శాతానికి పెంచాలన్నారు. కాలం చెల్లిన వర్గీకరణ డిమాండ్ ను పక్కన పెట్టి అండేడ్కర్ కలలుకన్న రాజ్యాధికారం కోసం కలిసి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

వర్గీకరణ పేరుతో రాజ్యాధికారానికి దూరం చేస్తున్రు...

ఎస్సీ వర్గీకరణ పేరుతో అన్నదమ్ముల్లా ఉన్న మాల, మాదిగల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి నైతికతతో వారిని రాజ్యాధికారం అనే లక్ష్యానికి దూరం చేస్తున్నారని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ అన్నారు. ఉభయ రాష్ట్రాల్లో ఎస్సీలపై అనేక దాడులు, హత్యలు జరుగుతున్నాయన్నారు. గతంలో యూపీఏ, బీజేపి లు అధికారంలో ఉన్నా ఎందుకు వర్గీకరణ చేయలేదో ఎస్సీ సోదరులు ఆలోచించాలన్నారు.

కొన్ని వారాల ముందే భారత్‌కు చెప్పాం

- నిజ్జార్ హత్యపై కెనడా ప్రధాని ట్రుడో
- తీవ్రంగా ఆందోళన చెందుతున్నాం : అమెరికా

ఒట్టావా : సిక్కు వేర్పాటువాద నేత హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్యలో భారత ప్రభుత్వ ఏజెంట్ల పాత్ర వుందనడానికి సంబంధించిన నిఘా సమాచారాన్ని కొన్ని వారాల క్రితమే భారత్‌తో పంచుకున్నామని కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడో తెలిపారు. సోమవారం భారత్ గురించి తాను చేసిన విశ్వసనీయమైన ఆరోపణల వ్యవహారాన్ని చాలా వారాల క్రితమే భారత్‌కు తెలియజేశామని చెప్పారు. ఒట్టావాలో పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత్‌తో కలిసి నిర్మాణాత్మకంగా పనిచేయడానికి ఎదురుచూస్తున్నామన్నారు. ఈ నిఘా సమాచారం ఏ గూడచారి సంస్థ ఇచ్చిందన్న వివరాలు ఆయన వెల్లడించడం లేదు.

దర్యాప్తు పూర్తికావడమే ముఖ్యమైన అంశం : అమెరికా

నిజ్జార్ హత్యలో భారత్ పాత్ర వుందంటూ వచ్చిన ఆరోపణలపై తాము తీవ్రంగా ఆందోళన చెందుతున్నామని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ చెప్పారు. ఈ సంఘటనకు సంబంధించి జవాబుదారీతనం కోసం ఎదురుచూస్తున్నామన్నారు. ఈ దర్యాప్తులో కెనడాతో భారత్ కలిసి పనిచేయడం కీలకంగా వుంటుందని బ్లింకెన్ విలేకర్లతో వ్యాఖ్యానించారు. దర్యాప్తు విషయంలో కెనడాకు సహకరిస్తామని చెప్పారు. ఈ దర్యాప్తు ముందుకు సాగి, పూర్తి కావడమే జరగాల్సిన అత్యంత ముఖ్యమైన అంశంగా వుందని తెలిపారు.

కెనడియన్లకు వీసాల జారీ నిలుపుదల

భారత్, కెనడాల మధ్య వివాదం ముదురుతున్న నేపథ్యంలో కెనడియన్లకు వీసాలను భారత్ నిలుపుచేసింది. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ వున్నప్పటికీ కెనడియన్లకు భారత్ వీసాలను జారీ చేసేది లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ వారం నుంచే ఇది అమల్లోకి వస్తోంది. కెనడాలోని భారత్ ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలకు బెదిరింపులు వస్తున్నాయని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి తెలిపారు. అందువల్ల తాత్కాలికంగా వీసాల జారీని నిలిపివేస్తున్నామని చెప్పారు. ఇ వీసాలు కూడా సస్పెన్షన్ పరిధిలోకే వస్తాయని తెలిపారు.

మూడో రోజుకు బక్సర్ పవర్ ప్లాంట్ నిరవధిక సమ్మె

- వేతనాల పెంపు, ఎనిమిది గంటల పనికి కార్మికుల డిమాండ్

పాట్నా: బీహార్‌లోని చౌసా గ్రామంలో నిర్మాణంలో ఉన్న బక్సర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన దాదాపు 3,000 మంది కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మూడో రోజుకు చేరుకున్నది. వేతనాలు పెంచాలనీ, ఎనిమిది గంటల పని మాత్రమే ఉండాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఇక్కడ తక్కువ వేతనాలు, 12 గంటల పనిని నిరసిస్తూ కార్మికులు ఈనెల 21 న ఆకస్మికంగా సమ్మెకు దిగారు. కాగా, కార్మికులు శనివారం తమ నివాస కాలనీల్లో నిరసనకు దిగారు. "విద్యుత్ ప్లాంట్ అధికారులు, ఎల్ అండ్ టీ, కాంట్రాక్టర్లు మా డిమాండ్లను నెరవేర్చడం గురించి మాకు రాతపూర్వక హామీ ఇస్తే తప్ప మేము సమ్మెను, నిరసనను విరమించము" అని వర్కర్ లీడర్ గౌరవ్ రాయ్ అన్నారు. 12 గంటలు పనిచేస్తున్నా కార్మికులకు 8 గంటలకే జీతాలు ఇస్తున్నారనీ, రిజిస్ట్రేషన్ చేయించుకోలేదని రాయ్ ఆరోపించారు. కార్మికులు నమోదు చేసుకుంటే, వారికి ప్రాథమిక హక్కులు మరియు సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. "మేము ఎల్ అండ్ టీ, దాని కాంట్రాక్టర్లచే నియమించబడిన కాంట్రాక్టు కార్మికులు" అని నిరసన తెలిపిన కార్మికుడు రాజు సింగ్ అన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో వందలాది మంది రైతులు తమకు పరిహారం చెల్లించాలంటూ రోజుల తరబడి నిరసనలు చేపట్టారు. 660 మెగావాట్ల రెండు యూనిట్లను కలిగి ఉన్న 1,320 మెగావాట్ల ప్లాంట్‌ను 1,283 ఎకరాల్లో సత్లుజ్ జల్ విద్యుత్ నిగమ్‌కు చెందిన పూర్తి అనుబంధ సంస్థ అయిన ఎస్‌జేవీఎన్ థర్మల్ ప్రయివేటు లిమిటెడ్ నిర్మిస్తున్నది. రాష్ట్ర ఇంధన శాఖ అధికారుల సమాచారం ప్రకారం.. రెండో యూనిట్ నిర్మాణం కేంద్రం యొక్క అతిపెద్ద ప్రాజెక్ట్. అయితే, బక్సర్ ప్లాంటులోని కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని యూనియన్లు సైతం మద్దతు తెలిపాయి.

నియామకాలు, ప్రమోషన్లలో 'ఏకపక్ష' విధానాలు

- జేఎన్‌యూ యంత్రాంగం తీరుపై
- టీచర్స్ యూనియన్ ఆరోపణలు

ఢిల్లీ: ప్రతిష్టాత్మకమైన జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)లోని అధ్యాపకులు వర్సిటీ యాజమాన్యంపై అసంతృప్తిని వ్యక్తం చేసింది. నియామకాలు, ప్రమోషన్లలో ఏకపక్ష విధానాలు అవలంభిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేసింది. క్యాంపస్‌లోని జేఎన్‌యూ టీచర్స్ అసోసియేషన్ (జేఎన్‌యూటీఏ) కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చినప్పటికీ ఢిల్లీ పోలీసుల నాసిరకం ఛార్జిషీట్ ఆధారంగా అసమ్మతి ఉపాధ్యాయుల పదోన్నతులను ప్రభుత్వం నిలిపివేసినట్టు చెప్పారు.జేఎన్‌యూ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డీకే లోబియాల్ మాట్లాడుతూ.. పరిపాలనకు పూర్తి గౌరవం ఇచ్చిన ఉపాధ్యాయులకు ఎంపిక చేసిన పదోన్నతులు అందజేశామన్నారు. "మా సహోద్యోగులకు ప్రమోషన్లు నిరాకరించబడటం మేముచూస్తు న్నాము. అయితే కొంతమంది ఉపాధ్యాయులకు వైస్-ఛాన్సలర్ పదవీకాలం దాటి చైర్ పర్సన్‌లుగా, డీన్‌లుగా పొడిగింపులు ఇవ్వబడ్డాయి" అని అతను చెప్పాడు. "ఫిబ్రవరి 2022 నుంచి జేఎన్‌యూలోని వివిధ పాఠశాలల డీన్‌ల పద్నాలుగు నియామకాలు జరిగాయి. వాటిలో ముగ్గురిలో ఆ కార్యాలయంలో గతంలో ఉన్నవారు మూడోసారి కూడా అదే స్థానంలో తిరిగి నియమించబడ్డారు. మరో 10 కేసులలో, వారిలోని సీనియర్ సహోద్యోగులు సంబంధిత పాఠశాలలు బైపాస్ చేయబడ్డాయి. డీన్‌ని సంబంధిత పాఠశాల వెలుపలి నుంచి నియమించవలసి వచ్చినప్పుడు ఒంటరిగా మినహాయించారు. మరో మాటలో చెప్పాలంటే, సీనియారిటీ క్రమం ప్రకారం రొటేషన్ ఒక్క సందర్భంలో కూడా అనుసరించబడలేదు" అని ఆయన అన్నారు.రిక్రూట్‌మెంట్ కోసం ఉపాధ్యాయులను ఇంటర్వ్యూ చేయడానికి వస్తున్న నిపుణుల గురించి వివిధ పాఠశాలలు, సెంటర్‌ల చైర్మెన్‌లకు తెలియని పరిస్థితి నెలకొన్నదని సెంటర్ ఫర్ ఎకనామిక్ స్టడీస్ అండ్ ప్లానింగ్ ఎకనామిక్స్ ప్రొఫెసర్ సూరజిత్ మజుందార్ అన్నారు.

విశ్వ విద్యాలయం చట్టాలను అలాగే యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) రూపొందించిన నిబంధనలను పూర్తిగా విస్మరించడాన్ని చూస్తున్నా మన్నారు.

చంద్రబాబు అరెస్ట్‌పై కేసీఆర్ స్పందించాలి

- మాజీ మంత్రి మోత్కుపల్లి విజ్ఞప్తి
- రాజకీయాలకు అతీతంగా స్పందించాలని వ్యాఖ్య
- నేడు ఎన్టీఆర్‌ఘాట్ దగ్గర దీక్ష

నవతెలంగాణ-హైదరాబాద్

తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి అరెస్ట్ విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు స్పందించాలని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు ప్రభుత్వంలో కేసీఆర్ పనిచేశారనీ, నేను ఎన్టీఆర్ ప్రభుత్వంలో పనిచేశానని చెప్పారు. రాజకీయాలు పక్కనబెట్టి కేసీఆర్ స్పందిస్తే ప్రజాస్వామ్యానికి మంచిదని అభిప్రాయపడ్డారు. నేను బీఆర్ఎస్‌లోనే ఉన్నాను, కానీ, వ్యక్తిగతంగా చంద్రబాబు అరెస్ట్‌పై స్పందించానని చెప్పారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు కచ్చితంగా గెలుస్తారని వ్యాఖ్యానించారు.చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఆదివారం ఎన్టీఆర్ ఘాట్‌లో నిరసన దీక్ష చేపడతానని ప్రకటించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిరసన దీక్ష చేయనున్నట్టు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అందరూ ఖండించాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబును అరెస్ట్ చేసినందుకు ఏపీ సీఎం జగన్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. శనివారం హైదరాబాద్‌లో ఎన్టీఆర్‌ఘాట్ వద్ద దివంగత ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు. అనంతరం మీడియా మాట్లాడుతూ జైలులో చంద్రబాబుకు ఏదైనా జరిగితే జగన్‌దే బాధ్యతని హెచ్చరించారు. . జగన్‌ను నమ్మి ఆంధ్రప్రదేశ్ ప్రజలు పూర్తిగా మోసపోయారని అభిప్రాయపడ్డారు. దళితులపై గతంలో ఎన్నడూలేనివిధంగా ఘోరాలు జరుగుతున్నాయని చెప్పారు. ఏపీ సీఎం జగన్ దళిత ద్రోహి అని విమర్శించారు. జగన్ వైఖరిని ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని సూచించారు. చంద్రబాబు లాంటి నేతలను తీసుకెళ్లి జైలులో పెట్టి రాక్షసానందం పొందుతున్నారని అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సైతం ఇలాంటి పరిపాలన ఎప్పుడూ చేయలేదని గుర్తు చేశారు. దళిత డ్రైవర్‌ను చంపి మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లి అప్పగించారని ఆరోపించారు. పులివెందులలో దళిత మహిళపై అత్యాచారం చేసి చంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల కోసం ఐదేండ్లల్లో బడ్జెట్‌లో రూ. 7 నుంచి 8 లక్షల కోట్లు ఖర్చు చేసిన పెద్దమనిషి చంద్రబాబు అని కొనియాడారు. ముష్టి రూ. 300 కోట్లకు ఆశపడతారా ? అని ఏపీ ప్రభుత్వాన్ని మోత్కుపల్లి నిలదీశారు.



విద్యార్థులను రాజకీయాలకు దూరంగా ఉంచటం ఒక కుట్ర

- యూనివర్సిటీల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులను వినియోగించాలి
- కేంద్రీకృత చర్యలతోనే ఉన్నత విద్యా పరిరక్షణ సాధ్యం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యార్థులను రాజకీయ భాగస్వామ్యానికి దూరంగా ఉంచటాన్ని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ ఒక కుట్రగా అభివర్ణించారు. దీని పర్యవసనాలు సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం అనేక రంగాల్లో ప్రగతిపథంలో దూసుకెళుతోందని ఆయన అన్నారు. అయితే ఉన్నత విద్య, వైద్యరంగాల్లో ఇంకా చేయాల్సింది చాలా ఉందని అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీల అభివృద్ధి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులను వినియోగించాలని ఆయన సూచించారు. సమాజ కేంద్రీకృత చర్యలతోనే ఉన్నత విద్యారంగాన్ని పరిరక్షించగలుగుతామని ఆయన నొక్కి చెప్పారు. తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల అధ్యాపకుల మూడో సమావేశం శనివారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఉన్నత విద్య, సమకాలీన అంశాలు అనే అంశంపై బోయినపల్లి ముఖ్యవక్తగా ప్రసంగించారు. విద్యార్థులు అప్రెంటిషిప్ ల ద్వారా వాస్తవిక అనుభవాన్ని పొందేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో టీఎస్ పీఎస్సీ మాజీ చైర్మెన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, టీఎస్ యుటీఏ అధ్యక్షులు ప్రొఫెసర్ జీ.మల్లేశం, ప్రొఫెసర్ మల్లికార్జున్ రెడ్డి (కేయూ), ప్రొఫెసర్ సీహెచ్. శ్రీనివాస్, ప్రొఫెసర్ గుంటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఏ లోగోను వారు ఆవిష్కరించారు.

ఐసీడీఎస్ మంత్రి తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలి

- లేదంటే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం: పి.జయలక్ష్మి, ఎన్.కరుణకుమారి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంగన్‌వాడీ సమ్మెను ఉద్దేశించి రాష్ట్ర ఐసీడీఎస్ మంత్రి చేసిన వ్యాఖ్యలను ఆయా సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పి.జయలక్ష్మి (సీఐటీయూ) ఎన్.కరుణకుమారి (ఏఐటీయూసీ) తీవ్రంగా ఖండించారు. తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలనీ, సమ్మెలో ఉన్న సంఘాలతో చర్చలు జరపాలని వారు కోరారు. లేదంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఒక ప్రకటనలో హెచ్చరించారు. అంగన్ వాడీ ఉద్యోగుల సమస్యలన్నింటినీ పరిష్కరించామంటూ మంత్రి మాట్లాడటం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఆగస్టు 18న అదే మంత్రి చర్చలు జరిపి నిర్దిష్టంగా కొన్ని అంశాలపై హామీలను ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం చేసిన మోసాన్ని కప్పిపుచ్చి అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన సమ్మెపై దాడి చేయడం సరికాదని హెచ్చరించారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతుంటే ఆ అంశాన్ని పక్కన పెట్టి కేంద్రం చుట్టూ తిప్పాలని చూడటం సరైంది కాదని పేర్కొన్నారు. కేంద్రంతో సంబంధం లేకుండా అనేక రాష్ట్రాలు వారికి పలు సౌకర్యాలు అందిస్తున్నాయని వివరించారు. ఇతర రాష్ట్రాల గురించి మాట్లాడే మంత్రి తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లోని అంగన్ వాడీ పర్మినెంట్ గురించి ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. రిటైర్ మెంట్ బెనిఫిట్లను రూ.4 లక్షలు ఇస్తున్న అస్సాం గురించి, రూ.3 లక్షలు ఇస్తున్న బెంగాల్ గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. సంక్షేమబోర్డుతో పాటు పెన్షన్ ఇస్తున్న కేరళ గురించి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇస్తున్న కర్ణాటక గురించి ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. అనేక రాష్ట్రాల్లో ఇస్తున్న వేతనాలను తక్కువగా చేసి చూపిస్తూ పచ్చి అబద్ధాలు మాట్లాడటం సరికాదని విమర్శించారు. 2018లో కేంద్ర ప్రభుత్వం వేతనాలు పెంచితే ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఏమి పెంచలేదని చెప్పడం మంత్రి హోదాలో సరైంది కాదని వారు విమర్శించారు.

మహిళా బిల్లుపై బీజేపీకి చిత్తశుద్ధి లేదు

- ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు లేవు
- టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీకి చిత్తశుద్ధిలేదని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. ఆ బిల్లులో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రత్యేక రిజర్వేషన్లు లేవన్నారు. ఇదే విషయాన్ని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ అడిగితే బీజేపీ జవాబు చెప్పలేదని తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ అధికార ప్రతినిధులు రియాజ్, హర్షవర్ధన్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బలమూరి వెంకట్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. మహిళా బిల్లు ప్రవేశపెట్టిన ఘనత మాదే అన్నట్టు మోడీ ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఎప్పుడో అమలయ్యే బిల్లును ఇప్పుడే అమలు చేస్తున్నట్టు హడావిడి చేస్తున్నారని విమర్శించారు.

జీవో 142ను రద్దు చేయాలి

- రేపు కలెక్టరేట్ల ముందు ధర్నాలు
- జీవో 142 రద్దు పోరాట కమిటీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వైద్య ఆరోగ్య శాఖలోని జీవో 142ను రద్దు చేయాలని ఆ శాఖలోని డాక్టర్లు, పారామెడికల్ ఉద్యోగుల యూనియన్ల, అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఏర్పడిన 'జీవో 142 రద్దు పోరాట రాష్ట్ర కమిటీ' డిమాండ్ చేసింది. ఈ మేరకు కమిటీ నాయకులు కే యాదానాయక్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జీవో రద్దు కోసం సోమవారం కలెక్టరేట్ల ముందు ధర్నాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. పోరాట కమిటీ సమావేశాన్ని శనివారం హైదరాబాద్‌లోని డైరెక్టర్ అఫ్ హెల్త్ కార్యాలయంలో నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు సాయిరెడ్డి, శ్యాంసుందర్, వెంకటేశ్వర రెడ్డి, నెహ్రూచంద్, రాబర్ట్ బ్రూస్, రామలక్ష్మి, చంద్రప్రకాష్, పసియుద్దీన్, రాజశేఖర్, దేవ్‌సింగ్, ప్రసాద్, సత్యనారాయణ,సుదర్శన్, బలరాం, అనసూర్య, సుజాత, మహేల, రామేశ్వరి మాట్లాడుతూ...వైద్య ఆరోగ్య ఉద్యోగులకు, రాష్ట్ర ప్రజలకు, జీవో 142 గొడ్డలి పెట్టులాంటిదని తెలిపారు. దీన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేవారు. మానవ వనరుల హేతుబద్ధీకరణ అనేది జనాభా ప్రాతిపదికన ప్రజలకు మెరుగైన వైద్య, ఆరోగ్య సేవలు అందించడం కోసం ఉండాలని సూచించారు. కానీ ప్రభుత్వం విడుదల జీవోలో అందుకు విరుద్ధంగా ఉందని తెలిపారు. క్షేత్ర స్థాయి సమాచారాన్ని, సలహాలను తీసుకోకుండా ఏకపక్షంగా ప్రభుత్వం జీవో విడుదల చేయటం తగదని హితవు పలికారు.

బీసీ మహిళలకు ప్రాతినిధ్యం లేని మహిళా బిల్లు : దాసు సురేశ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీసీ రిజర్వేషన్లు లేకుండా మహిళా రిజర్వేషన్లు అర్థరహితమని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని తమ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో, దేశంలో బీసీల నాయకత్వాన్ని ప్రధాన పార్టీలు అడుగడుగునా వంచించే కుట్ర చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా బిల్లు బీసీలపై అగ్రవర్ణాలు పన్నిన కుట్ర అని పేర్కొన్నారు. మహిళా బిల్లు రెండింటిలోనూ అగ్రవర్ణ ప్రయోజనాలకోసమేనని విమర్శించారు. బీసీ మహిళలకు సబ్ కోటా లేని మహిళా బిల్లు మాకొద్దని బీసీ రాజ్యాధికార సమితి మహిళా నాయకులు భండారు పద్మావతి నేతృత్వంలో మహిళా రిజర్వేషన్ల బిల్లును కాల్చివేశారు.. అగ్రవర్ణ మహిళల రాజకీయ ఆరంగేట్రం కోసమే ప్రధాన పార్టీలు ఈ మహిళా బిల్లుకై తాపత్రయ పడుతున్నాయని విమర్శించారు. మహిళా బిల్లుతో బీసీ మహిళలకు ఒరిగేదేంటని ప్రశ్నించారు. పేదవర్గాల మహిళలు చట్టసభల్లో ప్రవేశించకుండా ప్రధాన పార్టీలు ఇప్పటికే ఎన్నికలను ధనమయం చేశాయని తెలిపారు. కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి జనరల్ సెక్రెటరీ పైరసాని దుర్గేష్ , విశ్రాంత ప్రొఫెసర్ తాటికొండ వెంకటరాజం తదితరులు పాల్గొన్నారు.

మోడీజీ...ఈ ప్రశ్నలకు జవాబివ్వండి?

ఇంధన ధరల విధానం దోపిడీమయం

- లాభాలు దండుకున్న చమురు కంపెనీలు
- వినియోగదారులకు రిక్తహస్తం



న్యూఢిల్లీ : దేశంలో ఇంధన ధరలు స్థిరంగా పెరుగుతున్న నేపథ్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ద్రవ్యోల్బణం గరిష్ట స్థాయికి చేరుతోంది. దీనికి అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు చమురు కంపెనీలు కూడా బాధ్యులే. ముడి చమురు ధరలు తక్కు వగా ఉన్నప్పుడు చమురు కంపె నీలు దానిని చౌకగా కొనుగోలు చేశా యి. ఆ తర్వాత వినియోగదారులకు ఒక్క రూపాయి కూడా బదిలీ చేయకుండా లాభాల మూటలు నింపుకు న్నాయి. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలు కనిష్ట స్థాయిలో ఉంటే ప్రభుత్వమేమో ఇంధనంపై పన్ను పెంచి, తద్వారా ఖజానాను నింపుకుంది. చివరికి చమురు కంపెనీలతో పాటు ప్రభుత్వం కూడా ఇంధన వినియోగదారులకు కుచ్చుటోపీ పెట్టింది.

> **ఈ ప్రశ్నలకు బదులేది?**
>
> అంతర్జాతీయ చమురు ధరలు తగ్గినా, రష్యా నుండి చౌకగా ముడి చమురును దిగుమతి చేసుకున్నా ముడి చమురు దిగుమతి ధరల బిల్లులో కేంద్రానికి ఆర్థిక ప్రయోజనం ఎలా చేకూరింది? చమురు, గ్యాస్, పెట్రోలియం, పెట్రో కెమికల్ కంపెనీలు చౌకగా ముడి చమురును దిగుమతి చేసుకోవడం ద్వారా ఏ మేరకు లాభాలు దండుకునేందుకు ప్రభుత్వం అనుమతించింది? ఆ కంపెనీలు పొందిన లాభాలలో కొంత మేరకైనా వినియోగదారులకు ఎందుకు బదిలీ చేయలేదు ?
> ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సింది మోడీ ప్రభుత్వమే.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధ సమయంలో రష్యా నుండి ముడి చమురును చౌకగా దిగుమతి చేసుకున్నప్పటికీ వినియోగదారులకు ఆ ప్రయోజనాలు దక్కలేదు. దీనివల్ల ఆహార ద్రవ్యోల్బణం మామూలుగానే ఉన్నప్పటికీ మొత్తంగా ద్రవ్యోల్బణ రేటు పెరిగింది. ఇప్పుడు ఆహార ద్రవ్యో ల్బణం కూడా పెరుగుతోంది. అది వేరే విషయం. అసలు దేశంలో ఇంధన ధరలను ఎవరు నిర్ణయిస్తారు ? ఈ ప్రశ్నకు సెంటర్ ఫర్ న్యూ ఎకనమిక్ స్టడీస్ (సీఎన్ఈఎస్) బృందం ఇచ్చిన సమాధానం ఏమిటంటే...

ఎక్సైజ్ సుంకాల రూపంలో...

మన దేశంలో చమురు దిగుమతులకు గత కొన్ని సంవత్సరాలుగా డిమాండ్ స్థిరంగా పెరుగుతోంది. 2014-2022 మధ్యకాలంలో ముడి చమురు, ఇతర పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతులు సుమారు మూడు రెట్లు పెరిగాయి. 2014 ఏప్రిల్‌లో రూ.78,281 కోట్ల విలువైన చమురు ఉత్పత్తులను దిగుమతి చేసుకోగా 2022 జూలైలో రూ.1,68,226 కోట్ల విలువైన చమురు ఉత్పత్తుల దిగుమతి జరిగింది. గత సంవత్సరం అంతర్జాతీయ చమురు ధరలు పడిపోయాయి. కానీ మన దేశంలో మాత్రం ప్రభుత్వం పన్ను విధానాన్ని ఉపయోగించి పెట్రోల్, డీజిల్ వంటి చమురు ఉత్పత్తుల ధరల పెంపును కొనసాగించింది. చమురు, పెట్రోలియం ఉత్పత్తులపై విధించే పన్నులు చిల్లర ధరలలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. వీటి భారాన్ని వినియోగదారులు భరించాల్సిందే. ఉదాహరణకు రాజధాని ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.96.72. లీటరు డీజిల్ ధర రూ.89.62. ఈ ధరలపై ఎక్సైజ్ సుంకం 36%గానూ, వ్యాట్ 31%గానూ ఉంది. 2021 అక్టోబర్‌లో ఇంధన ధరలు అధికంగా ఉన్నప్పుడు ఈ పన్నులు 54%, 49% వరకూ వెళ్లాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే వ్యాట్ కంటే కేంద్రానికి వెళ్లే ఎక్సైజ్ సుంకాలు అధికంగా ఉంటాయి. పెట్రోలియం రంగం నుండి ఖజానాకు చేరే ఆదాయంలో పెట్రోల్, డీజిల్‌పై విధించే ఎక్సైజ్ సుంకాలు 75-90% వరకు ఉంటున్నాయి.

> **2014 తర్వాత...**
>
> 2002 వరకూ పెట్రోల్, డీజిల్ ధరలను అడ్మినిస్టర్డ్ ప్రైస్ మెకానిజమ్ నిర్ణయించేది. అనంతరం ఆ యంత్రాంగాన్ని రద్దు చేసినప్పటికీ ప్రభుత్వ రంగంలోని చమురు మార్కెటింగ్ కంపెనీలైన ఐఓసీఎల్, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్ వినియోగ దారుల ప్రయోజనాలను కాపాడుతూ వచ్చాయి. అయితే 2014 తర్వాత పరిస్థితి మారిపోయింది. అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలకు అనుగుణంగా దేశీయ ప్రభుత్వ చమురు కంపెనీలు ఇంధన ధరలను రోజువారీగా నిర్ణయించడం మొదలు పెట్టాయి. కోవిడ్ సమయంలో ఇంధన ధరలు పెరగడంతో ఈ కంపెనీల లాభాలు కూడా బాగా పెరిగాయి. గ్యాస్ ధరల మాదిరిగానే పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలను మోడీ ప్రభుత్వం తొలుత అనుమతించింది. దీంతో ఇటు ప్రభుత్వ ఆదాయం, అటు కంపెనీల లాభాలు పెరిగాయి. ప్రభుత్వం ఇప్పటికే ఎక్సైజ్ సుంకాల రూపంలో అధిక ఆదాయాన్ని పొందింది. 2018 నుండి ఈ సంవత్సరం ప్రారంభం వరకూ చమురు ధరలలో వ్యత్యాసాలు ఉన్నప్పటికీ ద్రవ్యోల్బణం అధి కంగా ఉంది. అధిక పన్నులు, సెస్సుల కారణంగా ఇంధన ధరలు పెరగడంతో చమురు కంపెనీలు లబ్ది పొందాయే తప్ప వినియోగదారులకు ఒరిగిందేమీ లేదు.

గ్రూప్-1 మళ్లీ రద్దు

(మొదటిపేజీ తరువాయి)

టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ జనార్ధన్‌రెడ్డి బహిరంగంగా అంగీకరించినా రాష్ట ప్రభుత్వం అందుకనుగుణంగా తగు చర్యలు తీసుకోలేదన్న విమర్శలు వెల్లువెత్తాయి. టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ పీఏ ప్రవీణ్ లీకేజీకి ప్రధాన సూత్రధారిగా ఉన్న విషయం తెలిసిందే. ఇంకా విచారణ కొనసాగుతూనే ఉన్నది. అరెస్టుల పర్వం ఆగడం లేదు. అయినప్పటికీ టీఎస్‌పీఎస్సీ చైర్మెన్, కార్యదర్శి, పాలక మండలి సభ్యులు ఇలా ఎవరిపైనా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. దీంతో రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన సంఘాలు, నిరుద్యోగులు ప్రభుత్వ తీరును తప్పుపడుతున్నారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

అటకెక్కిన 80,039 కొలువుల భర్తీ

రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 80,039 పోస్టులను భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా గతేడాది మార్చిలో ప్రకటించారు. అందులో ఒక్క పోస్టునూ భర్తీ చేయలేదంటే అతిశయోక్తి కాదు. దీన్ని బట్టి రాష్ట్ర ప్రభుత్వం, టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయో అర్థమవుతున్నది. ఆ పోస్టుల్లో ఇప్పటి వరకు సుమారు 40 వేల కొలువుల భర్తీకి మాత్రమే నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. అవి వివిధ దశల్లో ఉన్నాయి. రాతపరీక్షలను సమర్థవంతంగా నిర్వహించి మెరిట్ జాబితా ప్రకటించి ఉద్యోగాలు మాత్రం ఇంకా ఇవ్వకపోవడం గమనార్హం. అంటే 80,039 పోస్టుల భర్తీ ప్రక్రియ అటకెక్కినట్టేనని తెలుస్తున్నది. దీంతో ప్రభుత్వ తీరు పట్ల నిరుద్యోగులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు.

టీఎస్‌పీఎస్సీ చైర్మెన్, సభ్యులను తొలగించాలి : సీపీఐ

టీఎస్‌పీఎస్సీ చైర్మెన్, సభ్యులను వెంటనే తొలగించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీలో నమోదైన వారందరికీ అక్టోబర్ నుంచి రూ.3,016 నిరుద్యోగ భృతి చెల్లించాలని కోరారు. టీఎస్‌పీఎస్సీ, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం, అసమర్థత కారణంగానే రెండోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దయ్యిందని విమర్శించారు. యువజన, విద్యార్థి సంఘాలు, విద్యావేత్తలు, రాజకీయ పార్టీలతో అఖిలపక్షం నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

గ్రూప్-1 వివరాలు

నోటిఫికేషన్ విడుదల	: 2022, అక్టోబర్ 26
మొత్తం పోస్టులు	: 503
దరఖాస్తు చేసిన అభ్యర్థులు	: 3,80,081
రాతపరీక్షల వివరాలు	
పరీక్ష తేదీ	అభ్యర్థుల హాజరు
2022, అక్టోబర్ 16	2,85,916
2023, జూన్ 11	2,33,506

టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయాలి : విద్యార్థి, యువజన సంఘాలు

గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దులో ప్రభుత్వ, టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యాన్ని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, పీడీఎస్‌యూ, పీవైఎల్ విమర్శించాయి. నిరుద్యోగులకు రూ.లక్ష నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఆయా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, కోట రమేష్, కసిరెడ్డి మణికంఠరెడ్డి, వలీ ఉల్లా ఖాద్రీ, పెద్దింటి రామకృష్ణ, కె కాశీనాథ్, టి నాగరాజు, ఆనగంటి వెంకటేష్, పుట్ట లక్ష్మణ్, కె ధర్మేంద్ర, నామాల ఆజాద్, కెఎస్ ప్రదీప్ వేర్వేరుగా ప్రకటన విడుదల చేశారు. కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగులకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. గ్రూప్-1 అభ్యర్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడిందని తెలిపారు. టీఎస్‌పీఎస్సీని తక్షణమే ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. చైర్మెన్ జనార్ధన్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలని కోరారు. నియామకాల ప్రక్రియను ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

హరీశ్వర్‌రెడ్డి మృతికి సీఎం సంతాపం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్‌రెడ్డి మరణం పట్ల ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు సంతాపం ప్రకటించారు. పరిగి నియోజకవర్గం నుంచి పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజాభిమానం పొందిన సీనియర్ రాజకీయ నాయకుడని ఆయన సేవలను సీఎం కొనియాడారు. ప్రజలకు ఎంతో సేవ చేశారని తెలిపారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని సీఎం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. హరీశ్వర్‌రెడ్డి కుమారుడు, పరిగి ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. అందుకనుగుణంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని కేసీఆర్ ఆదేశించారు.

పండితులు, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలి

- మంత్రి సబితకు పీఆర్టీయూటీఎస్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత కొన్నేండ్లుగా పెండింగ్‌లో ఉన్న పండితులు, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలని పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేనను శనివారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. పండితులు, పీఈటీల అప్‌గ్రెడేషన్ సమస్యకు సంబంధించి కోర్టు తుదితీర్పు వెలువరించినందున దాన్ని అనుసరించి ప్రస్తుతం ఉపాధ్యాయులకు జరుగుతున్న పదోన్నతుల షెడ్యూల్‌లోనే వారికి కూడా ప్రమోషన్లు కల్పించాలని సూచించారు. ఇందుకు మంత్రి అంగీకరించారని తెలిపారు. ఏర్పాట్లను త్వరగా చేయాలంటూ విద్యాశాఖ అధికారులను ఆదేశించారని పేర్కొన్నారు. 317 జీవో అమలు అనంతరం కోర్టు కేసులు, అక్రమ ఉత్తర్వులు తదితర కారణాల వల్ల రంగారెడ్డి, మేడ్చల్ సహా పలు జిల్లాల్లో ఉపాధ్యాయ ఖాళీలు పూర్తిగా లేకుండా పోవడంతో పదోన్నతులు, నిరుద్యోగులకు ఇబ్బంది కలుగుతున్నదని పేర్కొన్నారు. దీంతో ఈ జిల్లాలకు అదనపు పోస్టులను మంజూరు చేయాలని కోరారు.

పదోన్నతులతోపాటు బదిలీలు చేపట్టాలి : ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మల్టీజోన్-2లోని ప్రధానోపాధ్యాయుల పదోన్నతులను కోర్టు ద్వారా అనుమతి తీసుకుని ప్రక్రియ చేపట్టాలని ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి కోరారు. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణను శనివారం హైదరాబాద్‌లో ఆయన కలిశారు. ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు మల్టీ జోన్-2లోని 14 జిల్లాల నుంచి స్కూల్ అసిస్టెంట్ సీనియార్టీని పరిగణనలోకి తీసుకుని తయారు చేస్తారని తెలిపారు. ప్రధానోపాధ్యాయుల పదోన్నతులకు న్యాయపరంగా ఎలాంటి సమస్య లేదని పేర్కొన్నారు. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు ప్రస్తుత షెడ్యూల్‌లోనే నిర్వహించాలని కోరారు. హైకోర్టు తీర్పునకు అనుగుణంగా పండితులు, పీఈటీలకు పదోన్నతులు ప్రస్తుత షెడ్యూల్‌లోనే చేపట్టాలని సూచించారు. సీఎం అసెంబ్లీలో ప్రకటించిన విధంగా పది వేల పీఎస్‌హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

బదిలీలు, పదోన్నతులు ఏకకాలంలో నిర్వహించాలి : తపస్

బదిలీలు, పదోన్నతులు ఏకకాలంలో నిర్వహిం చాలని తపస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హన్మంతరెడ్డి, నవాత్ సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

హైకోర్టు తీర్పు చారిత్రాత్మకం : టీఎస్‌పీటీఏ

భాషాపండితుల పోస్టులపై హైకోర్టు తీర్పు చారిత్రాత్మకమని టీఎస్‌పీటీఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ షౌకత్‌అలీ, పిట్ల రాజయ్య తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీ, ఉర్దూ పోస్టులను కామన్ సీనియార్టీ ద్వారా భర్తీ చేయాలంటూ తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

సామాజిక, ఆర్థిక అసమానతలపై కలిసి పోరాడాలి

- మార్క్స్, అంబేద్కర్లు మన మార్గదర్శకులు పుస్తకావిష్కరణలో
- బీ.వీ.రాఘవులు, జే.బీ.రాజు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సామాజిక, ఆర్థిక అసమానతలపై కలిసి పోరాటం చేయాల్సిందేనని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీ.వీ.రాఘవులు, సీనియర్ అంబేద్కరిస్టు జే.బీ.రాజు అభిప్రాయపడ్డారు. లాల్-నీల్ మైత్రి వేదిక ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మార్క్స్-అంబేద్కర్ మన మార్గదర్శకులు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. మొదటి ప్రతిని ఎంసీపీఐ (యు) ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ్ పరివార్ శక్తుల మనువాద పోకడలు, ఫాసిజం ప్రమాదం ఎదుర్కొనేందుకు మార్క్సిస్టులు, అంబేద్కరిస్టులు నేటితరంలో చైతన్యం పెంచాల్సిన అవసరముందని తెలిపారు.

బీ.వీ.రాఘవులు మాట్లాడుతూ కుల, వర్గ వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో కమ్యూనిస్టులు, అంబేద్కరిస్టులతో పాటు అన్ని రకాల అణచివేతల వ్యతిరేక పోరాట శక్తులతో ఐక్యంగా ముందుకెళ్లాలని సూచించారు. లాల్-నీల్ మైత్రి భావన మంచిదనే అభిప్రాయం వ్యక్తం చేస్తూనే అదే సమయంలో అణచివేతకు గురవుతున్న వారంతా మన మిత్రులేనని తెలిపారు. అణచివేత, దోపిడీ వ్యవస్థలకు పరస్పరం సంబంధం కలిగి ఉన్నాయనీ, దోపిడీ వ్యవస్థలు కులాన్ని అంతం కాకుండా కాపాడుతున్నదని తెలిపారు. పితృస్వామిక వ్యవస్థను నిర్మూలించకుండా కులవ్యవస్థను నిర్మూలించలేమని తెలిపారు. అందుకే కుల, వర్గ వ్యవస్థలకు వ్యతిరేకంగా రెండు పోరాటాలు కొనసాగాల్సిందేననీ, ఆయా సందర్భాలను బట్టి పోరాటాల ప్రాధాన్యతలుంటాయని వివరించారు. కారంచేడు లాంటి సందర్భాల్లో కులవ్యవస్థపై, సమ్మె జరిగే సందర్భాల్లో వర్గపోరాటం ప్రాధాన్యతగా ఉంటుందని ఉదహరించారు.

బీజేపీని ఓడించడం చిన్న మజిలీ అన్నారు. మనువాదాన్ని ఓడించేందుకు దీర్ఘకాలిక పోరాటం గురించి ఆలోచించాలని సూచించారు. ఆర్ఎస్ఎస్‌పై పోరాటం అంత సులభమేమి కాదనీ, దాని ప్రభావం దక్షిణాది కన్నా ఉత్తరాదిలో చాలా ఎక్కువగా ఉన్నదని తెలిపారు. విప్లవం రావాలంటే కుల, పితృస్వామిక వ్యవస్థలపై పోరాటం తప్పనిసరి అని రాఘవులు తెలిపారు. వాటిని విస్మరించి వర్గపోరాటం సాధించలేమనీ, రెండూ మిళితంగా సాగాల్సిందేన్నారు.

జే.బీ.రాజు మాట్లాడుతూ అణగారిన వర్గాల విముక్తికి అంబేద్కర్, మార్క్స్ ఇద్దరూ అవసరమని అభిప్రాయపడ్డారు. భారతదేశంలో విప్లవం సాధించడానికి కులం పెనుభూతంలా అడ్డుపడుతున్నదన్న అంబేద్కర్ మాటలను ఉటంకించారు. అంబేద్కర్ ఏనాడూ మార్క్సిజాన్ని గానీ, కమ్యూనిస్టులను గానీ వ్యతిరేకించలేదని తెలిపారు. కమ్యూనిస్టులతో కలిసి అంబేద్కర్ పోరాడిన సందర్భాలున్నాయని గుర్తుచేశారు. వర్కర్ల హక్కుల పోరాటంలో వారిద్దరు కలిసి పోరాడారని తెలిపారు. సోషలిస్టులతో కలిసి అంబేద్కర్ తన చరమాంకంలో పార్టీ పెట్టాలని ప్రయత్నించారన్నారు.

పాలక వర్గాలు మళ్లీ మనువును, గోల్వాల్కర్‌ను తెస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం మార్పే పెనుప్రమాదం ఆపాలంటే మార్క్సిస్టులు, అంబేద్కరిస్టులు కలిసి పోరాడాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ సభలో మద్దికాయల అశోక్ ఓంకార్, ప్రొఫెసర్ కాశీం, గాదె ఇన్నయ్య, ఎంసీపీఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదెపల్లి రవి, టీపీఎస్కే అధ్యక్షులు జి.రాములు, బీసీ సాధికారత నాయకులు ఇంద్రవెల్లి రమేష్, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు మాట్లాడారు. కార్యక్రమంలో పుస్తక ఆవిష్కరణ కమిటీ సభ్యులు నల్లా సూర్యప్రకాష్, బొజ్జా భిక్షమయ్య, వనం సుధాకర్ పాల్గొన్నారు. చంద్రశేఖర్ లాల్-నీల్ మైత్రి వేదిక ఆవిర్భావం, ఆవశ్యకత, ఉద్దేశాలను వివరించారు.

మహిళలంటే కాంగ్రెస్‌కు చులకన

- తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహిళలంటే కాంగ్రెస్ పార్టీకి చులకన అని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ విమర్శించారు. తెలంగాణకు చెందిన ఆ పార్టీ ఎంపీలు మహిళా బిల్లు సమయంలో ఓటేయలేదని ఆయన ఒక ప్రకటనలో విమర్శించారు. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లను కల్పించాలంటూ సీఎం కేసీఆర్ ప్రధాని మోడీకి గతంలో లేఖ రాశారని తెలిపారు. ఇదే అంశంపై ఎమ్మెల్సీ కవిత దేశంలోని అన్ని పార్టీలకూ లేఖలు రాసి... ఆ బిల్లుకు మద్దతు కూడగట్టారని వివరించారు. కాంగ్రెస్ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించిందని తెలిపారు. పార్లమెంటులో బిల్లుపై ఓటింగ్ జరిగినప్పుడు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఓటేయకుండా దొడ్డిదారిన బయటకు వెళ్లిపోయారని విమర్శించారు.

ఆ ముగ్గురూ నమ్మక ద్రోహులు : దాసోజు శ్రావణ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని కాంగ్రెస్ ఎంపీలైన ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మహిళలకు నమ్మకద్రోహం చేశారని బీఆర్ఎస్ సీనియర్ నేత డాక్టర్ దాసోజు శ్రావణ్ విమర్శించారు. వారు మహిళా బిల్లుకు ఓటేయకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మహిళలను ఓట్లడిగే నైతిక హక్కును వారు కోల్పోయారని తెలిపారు. మహిళా లోకానికి వారు తక్షణం క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

27న రాష్ట్రవ్యాప్తంగా ప్రపంచ పర్యాటక ఉత్సవాలు

మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ వెల్లడి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఈనెల 27న రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తున్నట్టు ఎక్సైజ్, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వీ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో ఈనెల 25, 26, 27 తేదీల్లో హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళా వేదికలో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అలాగే మహబూబ్‌నగర్‌లోని శిల్పారామంలోనూ, అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలోకల ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. శనివారంనాడిక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం రోజున ఆ రంగంలో విశేష సేవలు అందించిన 37 విభాగాలకు అవార్డులు అందిస్తామన్నారు. రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి చేపడుతున్న పలు కార్యక్రమాల్ని వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, టూరిజం డైరెక్టర్ నిఖిల, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ ఎమ్‌డీ మనోహర్ పాల్గొన్నారు.

సమ్మెను నీరుగార్చడానికే అంగన్‌వాడీల అక్రమ అరెస్టులు

- యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి

నవతెలంగాణ- ఆదిలాబాద్‌టౌన్

అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెను నీరుగార్చడం కోసమే వారిని ఆదిలాబాద్‌లో రోజువారీగా అరెస్టు చేస్తున్నారని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనుకోకుండా జరిగిన ఘటనను సాకుగా చూపి అంగన్వాడీలను జైలుకు పంపి వారి మనోధైర్యాన్ని దెబ్బతీసే కుట్రలో భాగమే అరెస్టులన్నారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కామ సునీత, జిల్లా అధ్యక్షులు ధోనిపెల్లి వెంకటమ్మ, నాయకులు రమణ, పార్వతి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, నిర్మల్ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్, ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న, ఏఐటీయూసీ నాయకులు సులోచన, రాధ, మెస్రం భాస్కర్‌ను అరెస్టు చేసి కోర్టుకు తరలించారని వివరించారు. ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పూనుకోకుండా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మె విరమణకు చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. అరెస్టులతో అంగన్వాడీలను భయభ్రాంతులకు గురిచేసి సమ్మె విచ్ఛిన్నం చేయొచ్చను కుంటే అది ప్రభుత్వ మూర్ఖత్వం అవుతుందని పేర్కొన్నారు. వెంటనే జేఏసీ నాయకులను చర్చలకు పిలిచి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : డీసీపీ



నవతెలంగాణ - హయత్ నగర్

పర్యావరణ పరిరక్షణ అందరీ బాధ్యత అని ఎల్బీనగర్ జోన్ డీసీపీ సాయిశ్రీ అన్నారు. శనివారం ఎల్బీనగర్‌లోని బస్ స్టాండ్ వద్ద ప్రయాణికులకు పర్యావరణ హిత బ్యాగులు అందజేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకూ ఎదో ఒక రూపంలో ప్లాస్టిక్ కవర్లను వాడుతున్నామని చెప్పారు. అందుకే ప్రతి ఒక్కరూ భాధ్యతగా భావించి చేతి సంచులు, జ్యూట్ బ్యాగులు, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగ పడే వాటిని మాత్రమే వాడాలని కోరారు. ఆమె వెంట ఎల్బీనగర్ జోన్ అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు, వనస్థలిపురం ఏసీపీ భీమ్ రెడ్డి, ఎస్ ఐ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన



నవతెలంగాణ - వనస్థలిపురం

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శనివారం డివిజన్‌లోని హుడా సాయి కాలనీలో చేపట్టిన సీసీ రోడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పరిశీలనలో వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేష్, బీజేపీ నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం



- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ - హస్తినాపురం

రానున్న ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు తిరుగులేదని..బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లోహిత్ రెడ్డి, ఆయన అనుచరులు సుమారుగా 50 మంది శనివారం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. హస్తినాపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆందోజు సత్యం చారి అధ్యక్షతన ఈదులకంటి రాం రెడ్డి పంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీతోనే పేదలకు మేలు జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో 974 కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఎల్బీనగర్ నియోజకవర్గం లోని అండర్ పాస్‌లు, ఫ్లై ఓవర్ లు నిర్మించి.. సిగ్నల్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి నిర్మాణ పనులు కనిపిస్తున్నాయని కొనియాడారు. మిషన్ భగీరథ, నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్..బడుగు, బలహీన వర్గాల కోసం ప్రవేశపెట్టారని చెప్పారు. మాజీ కార్పొరేటర్ పద్మ నాయక్ మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో సుధీర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రమావత్ పద్మ శ్రీనివాస్ నాయక్, గజ్జెల మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మే రెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు నారాగొని శ్రీనివాస్ యాదవ్, నల్ల నాగి రెడ్డి, విజయ్ కుమార్, భిక్షపతి, చారి తదితరులు పాల్గొన్నారు.

27న 'డబుల్' లబ్దిదారుల ఎంపిక

- జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్‌తో మంత్రి తలసాని సమీక్ష

నవతెలంగాణ-సిటీబ్యూరో

డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీలో భాగంగా ఈ నెల 27న హైదరాబాద్ కలెక్టరేట్‌లో లబ్దిదారుల ఎంపిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం ర్యాండమైజేషన్ పద్ధతిలో ఆన్‌లైన్‌లో డ్రా నిర్వహించనున్నట్లు వివరించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, హైదరాబాద్ కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌తో డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రెండు విడుతల్లో 24,900 ఇండ్ల పంపిణీ పూర్తి చేశామన్నారు. పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. మొదటి, రెండో విడతలకు సంబంధించి లబ్దిదారుల ఎంపిక కోసం అధికారులు మంత్రులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధుల సమక్షంలోనే 'ఎన్ఐసీ' రూపొందించిన ప్రత్యేక సాఫ్‌వేర్ ద్వారా ర్యాండమైజేషన్ పద్ధతిలో ఆన్‌లైన్ డ్రా నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ నెల 27 వ తేదీన నిర్వహించే డ్రాలో 3,4 విడతలకు సంబంధించి 21వేల మంది లబ్దిదారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 2న 10,500 మందికి, అక్టోబర్ 5న మరో 10,500 మంది లబ్దిదారుల ఇండ్లను పంపిణీ చేస్తామన్నారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా, పార్టీలకు అతీతంగా లబ్దిదారులను గుర్తించి డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేసే ప్రక్రియ కొనసాగుతుందన్నారు.

నకిలీ వైద్యుడు అరెస్టు



నవతెలంగాణ-సిటీబ్యూరో

నకిలీ వైద్యున్ని నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. శనివారం టాస్క్‌ఫోర్సు డీసీపీ రాధాకిషన్‌రావు తెలిపిన వివరాల మేరకు వెస్టుబెంగాళ్‌కు చెందిన తుహిన్ కుమార్ మండల్ 10వ తరగతి వరకు చదువుకున్నాడు. 2012లో చిత్తూర్‌కు ఉపాధికోసం వెళ్లి అక్కడ ఓ డాక్టర్ వద్ద పనిచేశాడు. పైల్స్, ఫిస్టులా, ఫిషర్‌లాంటి జబ్బులపై అవగాహన పెంచుకున్నాడు. వాటికి ఎలాంటి చికిత్సను ఇవ్వాలో నేర్చుకున్నాడు. 2012లో హైదరాబాద్‌కు వచ్చిన నిందితుడు డాక్టర్ టీ.కే.మండల్‌గా అవతారమెత్తాడు. మారేడ్ పల్లిలో 'గీతా క్లీనిక్' పేరుతో ఓ క్లీనిక్‌కు తెరిచాడు. రోగులకు చికిత్స అందిస్తూ పెద్దమొత్తంలో డబ్బులు సంపాదిస్తున్నాడు. అయితే నిందితుడిపై అనుమానం రావడంతో టాస్క్‌ఫోర్సు పోలీసులు ప్రత్యేక నిఘా వేశారు. డీసీపీ రాధాకిషన్‌రావు ఆదేశాలతో ఇన్‌స్పెక్టర్ కే.సైదులు తన బృందంతో కలిసి క్లీనిక్‌పై దాడి చేశారు. క్లీనిక్‌ను ఏర్పాటు చేసేందుకు ఎలాంటి పత్రాలు లేకపోవడంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నకిలీ డాక్టర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీసీపీ తెలిపారు.

విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ - సంతోష్ నగర్

విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఫర్ హైయర్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రీ, గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ వెంకట్ రెడ్డిలు అన్నారు. శాన్వి జూనియర్, డిగ్రీ, పీజీ కాలేజ్ ఫర్ ఉమెన్స్ సంతోష్ నగర్ హైదరాబాద్ ఐఎస్ సదన్ డివిజన్ మంద రాంరెడ్డి కన్వెన్షన్ హాల్లో జైన్ అస్ అండ్ ఎంజాయ్ దా ఫ్రెషర్ పార్టీ 2కే 23, 10వ యేట కళాశాలలో 2013-2023 బ్యాచ్‌కి చెందిన డిగ్రీ, పీజీ విద్యార్థినులకు శనివారం గ్రాడ్యుయేషన్ స్నాతకోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గౌతమి రెడ్డితో కలిసి వారు విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నవ సమాజం దేశ పురోగతి ఉజ్వల భవిష్యత్, అభివృద్ధి చెందాలంటే విద్యతోనే సాధ్యమని అన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలని సూచించారు. నేటి సమాజంలో ప్రతిభ, నైపుణ్యం, ఆత్మస్థైర్యాన్ని విద్యార్థులు పెంపుదించుకోవాలన్నారు. కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



నవతెలంగాణ -సంతోష్ నగర్

మలక్‌పేట్ నియోజకవర్గం లోని పలు డివిజన్ల కాలనీ లకు చెందిన లబ్దిదారులకు శనివారం ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బాలల, కార్పొరేటర్లు కలిసి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేశారని కొనియాడారు. అర్హులు ఈ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

'చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి'



నవతెలంగాణ-హయత్‌నగర్

ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో విద్యార్థులు సైతం చట్టాలపై అవగాహన కలిగి ఉంటేనే.. వారి తల్లిదండ్రులకు తెలియజేస్తారని హయత్ నగర్ 14వ అదనపు మెట్రోపాలిటన్ జడ్జి సల్మా ఫాతిమా అన్నారు. శనివారం హయత్ నగర్‌లో మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును ప్రత్యేక ఆదిమా వాసుల కాలేజీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని కోరారు. తర్వాత హయత్ నగర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, న్యాయవాది రామ్ మోహన్‌లు రాష్ట్ర స్థాయిలో క్రికెట్‌లో చక్కటి ప్రతిభ కనబర్చిన మల్లేష్ అనే ఆదిమా వాసి విద్యార్థికి రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

'రిసెర్చ్ అసిస్టెంట్, రిసెర్చ్ ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ కావలెను'

నవతెలంగాణ - ధూల్ పేట్

ప్రభుత్వ సిటీ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్.ఎల్. తిరుపతికి 2023 సంవత్సరానికి ఐసిఎస్ఎస్ఆర్ రిసెర్చ్ ప్రాజెక్ట్ మంజూరైందని ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్.ఎల్.తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్టులో భాగంగా పనిచేయడానికి ఒక రిసర్చ్ అసిస్టెంట్, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ కావాలన్నారు. ప్రతిభ ఉండి అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. రిసెర్చ్ అసిస్టెంట్‌గా పని చేయడానికి ఆసక్తి కలిగి, సామాజిక శాస్త్రాలలో 55 శాతం మార్కులతో పీజీ పూర్తిచేసిన అభ్యర్థులు, అర్హులు..వీరు ఎంఫిల్, నెట్, స్లెట్, హెచ్‌డిలలో ఏదైనా అదనపు అర్హత ఉండాలన్నారు. ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ గా ఆసక్తి కలిగిన వారు సామాజిక శాస్త్రాలలో పిజి 55 శాతం మార్కులతో పాసై ఉండాలన్నారు. ఆసక్తి, తగిన అర్హతలు కలిగిన పరిశోధక అభ్యర్థులు వారి బయోడేటాను ఈ క్రింద ఇచ్చిన ఈ-మెయిల్ ఐడి %minorresearchprojectps23@gmail.com కి ఈ నెల 30 లోపు పంపించాలని సూచించారు. పూర్తి వివరాల కోసం ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్.ఎల్.తిరుపతిని 8106014469లో సంప్రదించాలని కోరారు.

ఉచిత కరెంట్‌ను వర్తింపజేయాలన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి



నవతెలంగాణ- చైతన్యపురి

ముస్లిం ధోబీ ఘాట్, లాండ్రీ షాపులకు 250 యూనిట్ల ఉచిత కరెంట్ పథకాన్ని వర్తింపజేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ గాడ్గే రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెదవురే బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. ఆర్కేపురంలోని బీజేఆర్ భవన్ వద్ద తెలంగాణ గాడ్గే రజక సంఘం గ్రేటర్ అధ్యక్షుడు పగడాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. ముందుగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓవైసీని సంతోష పెట్టడానికి రజకుల వృత్తిని నాశనం చేయడానికి ఇలాంటి నిర్ణయాలకు పూనుకున్నారని విమర్శించారు. హిందూ సమాజంలోని కులవృత్తులను అణిచివేయాలని చూస్తున్నా రని మండిపడ్డారు. ఆ నిర్ణ యాన్ని వెంటనే వెనక్కి తీసుకోకపోతే..లేనిపక్షంలో తెలం గాణ రాష్ట్రం మొత్తం పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్లాల మడేల్, గణేష్, కొంగర నరసింహ, ఏకాంబరం, చందు, మహేష్, వీరన్న, గోపాల్, రమేష్, తిరుపతయ్య, శివ, నాగరాజు, మల్లేష్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు రాజకీయాలలో రాణించాలి




- ఉప్పల శ్రీనివాస గుప్త

నవతెలంగాణ - నాగోల్

ఆర్యవైశ్యులు వ్యాపారంలోనే కాకుండా సమాజ సేవలతో పాటు రాజకీయాలలో కూడా రాణించాలని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. ఐవీఎఫ్ హర్యానా రాష్ట్ర అధ్యక్షుడు రామ్ నివాస్ అధ్యక్షతన శనివారం హర్యానా రాష్ట్రంలోని కర్నాల్‌లో జరిగిన హర్యానా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు అశోక్ అగర్వాల్, సెంట్రల్ సీనియర్ ప్రెసిడెంట్ సురేందర్ గుప్తలతో కలిసి ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరై మాట్లాడారు. రాష్ట్ర, జిల్లా, గ్రామ స్థాయిలో ఐవీఎఫ్ బలోపేతానికి ఆర్యవైశ్య యువత కృషి చేయాలన్నారు. ఆర్యవైశ్యులు వ్యాపారం చేయడంలో మాత్రమే కాదు, సామాజిక సేవలోను ముందుంటారని అన్నారు. అలాగే రాజకీయాలలో కూడా రాణించాలని సూచించారు. ఎటువంటి పదవులు ఇచ్చినా నీతి నిజాయితీతో కష్టపడి పని చేస్తారని అన్నారు. సిద్ధిపేట ముద్దుబిడ్డ, సీఎం కేసీఆర్ కోటి రూపాయలు ఇచ్చి అయినా కోమట్లతో సోపతి చేయమని అన్నారని గుర్తుచేశారు. అన్ని కులాలు, మతాల వారితో సత్సంబంధాలు కలిగి ఉండే అవకాశం ఒక్క ఆర్యవైశ్య కులానికి మాత్రమే ఉంటుందన్నారు. త్వరలోనే వైశ్య కార్పొరేషన్ కూడా సీఎం కేసీఆర్ నాయకత్వంలో సాకారం కావడం ఖాయమని భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ జాతీయ కోశాధికారి దినేష్ గుప్తా, ఐవీఎఫ్ హర్యానా శాఖ అధ్యక్షులు, రామ్ నివాస్, ఐవీఎఫ్ హర్యానా మహిళా విభాగం అధ్యక్షురాలు సోనియా అగర్వాల్, ఐవీఎఫ్-డిస్ట్రిక్ట్ అధ్యక్షులు, కార్యదర్శిలు రాష్ట్ర కమిటీ సభ్యులు, మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌లో టికెట్ ఎవరికి..?



ఎల్బీనగర్‌లో కాంగ్రెట్ టికెట్ లొల్లి ఢిల్లీకి చేరింది. ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మల్ రెడ్డి రాంరెడ్డి, లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, ఐఎన్టీయూసీ నాయకుడు మిద్దుల జితేందర్‌లు కాంగ్రెస్ పార్టీకి ధరఖాస్తులు చేసుకున్నారు. అయితే ఇందులో కాంగ్రెస్ అధిష్టానం ఎవరికీ టికెట్ ఇస్తుందనేది ఎల్బీనగర్ లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఇందులోని నలుగురు నాయకులు ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దలను కలిసి రావడంతో ఇది ఇంకా చర్చనీయంశంగా మారింది. దీనిపై ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలు ఎవరిని నిర్ణయిస్తారో అని చాలా ఆశక్తిగా ఎదురుచూస్తున్నారు.

- ఢిల్లీకి వెళ్లిన ఎల్బీనగర్ టికెట్ లొల్లి
- పెద్దలు మా నలుగురిలో ఎవరికి టికెట్ ఇచ్చినా కలసి పనిచేస్తాం : దరఖాస్తుదారులు

నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ దరఖాస్తు చేసుకున్నారు. నాలుగేండ్లుగా ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా పని చేస్తున్న మల్ రెడ్డి రాం రెడ్డి కూడా ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీకి దరఖాస్తు చేసుకున్నారు. అదేవిధంగా లింగోజి గూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజ శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, ఐఎన్టీయూసీ నాయకులు మిద్దల జితేందర్‌లు కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. టికెట్ తనకే వస్తుందని మల్ రెడ్డి రాంరెడ్డి గంపెడు ఆశలు పెట్టుకుంటే.. బీసీ సామాజిక వర్గానికి చెందిన మధు యాష్కీ గౌడ్ ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకోవడంతో ఖంగు తిన్నాడు. అయితే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మధుయాష్కీ గౌడ్, రాం రెడ్డిల పేర్లను పరిశీలిస్తుందని తెలిసింది. దీంతో ఇటీవల ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న నలుగురు నాయకులు మల్ రెడ్డి రాంరెడ్డి, జక్కడి ప్రభాకర్ రెడ్డి, ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, మిద్దెల జితేందర్ లు ఢిల్లీకి వెళ్లి తమలో ఎవరికి అవకాశం కల్పించినా కలిసి పని చేస్తామని అధిష్టానాన్ని కోరారని వార్తలు వినిపిస్తున్నాయి. నాలుగేండ్లుగా నియోజకవర్గంలో పార్టీని బలోపేతనం చేశానని రాంరెడ్డి ఢిల్లీ పెద్దల దృష్టికి తీసుకెళ్లారని తెలిసింది.

ఎవరూ ఊహించని విధంగా మధుయాష్కీ గౌడ్ రావడంతో స్థానిక నేతలు అయోమయానికి గురవుతున్నారు. మధుయాష్కీ గెలిచి ఎల్బీనగర్ ప్రజలకు అందుబాటులో ఉండకపోతే ఎలా అని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆలోచనలో పడ్డారని.. మధు యాష్కీ గౌడ్ కు టికెట్ ఇస్తే ఇన్ని రోజులు పార్టీ జెండాను నిలబెట్టిన తమకు అన్యాయం జరుగుతుందని వాపోతున్నారు. మధు యాష్కీ గౌడుకు తాము వ్యతిరేకం కాదని, గతంలో రెండు సార్లు నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసి గెలిచారని వారు గుర్తు చేశారు. కానీ ఎల్బీనగర్ ప్రజల్లో స్థానికంగా పనిచేసిన నాయకుడికి అవకాశం కల్పించాలని ఆ నలుగురు నాయకులు అధిష్టానాని కోరుతున్నట్లు తెలిసింది. నాలుగేండ్ల నుండి పార్టీ కోసం ఎంతో ఖర్చు చేశామని, గెలిచిన ఎమ్మెల్యే కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరితే.. తిరిగి పార్టీని నిలబెట్టందుకు చాలా కష్ట పడ్డామని కాంగ్రెస్ పెద్దలకు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశం ఉందని.. సరైన అభ్యర్థికి అవకాశం కల్పించాలని కోరారు.

అధిష్టానం ఎల్బీనగర్ నియోజకవర్గంలో మధు యాష్కీ గౌడ్, మల్ రెడ్డి రాంరెడ్డి పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. అక్టోబర్ మొదటి వారంలో ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉంది. ముఖ్యంగా సునీల్ కొనుగోలు సర్వే ప్రకారం సీట్లను ఖరారు చేస్తున్నట్లు తెలిసింది. సర్వేలో లేని పేర్లను అధిష్టానం పరిశీలించడం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం పైన ప్రజల్లో వ్యతిరేకత ఉన్నదని ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఢిల్లీ పెద్దలు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ టికెట్ కోసం ఐదు మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. మరి అధిష్టానం ఎటు వైపు మొగ్గు చూపుతుందో చూడాలి.

హార్డ్ వేర్ పార్క్‌ను తొలగించాలని వినతి



నవతెలంగాణ - బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలో ఉన్న బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్, అదిబట్ల రెవెన్యూ పరిధిలో ఉన్న హార్డ్ వేర్ పార్క్‌ను తొలగించాలని హార్డ్ వేర్ పార్క్ వ్యతిరేక పోరాట కమిటీ జేఏసీ చైర్మన్, అడ్వకేట్ రామేశ్వర్ రావు, కో కన్వీనర్ దార సత్యంలు కోరారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హార్డ్ వేర్ పార్క్ వ్యతిరేక పోరాట కమిటీ జేఏసీ నాయకులు ఆదిబట్ల, యంయంకుంటా, నాదర్ గుల్ గ్రామంలలోని హార్డ్ వేర్ పార్కును తొలగించాలని కోరినట్లు తెలిపారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కే. రాంరెడ్డి, చంద్రారెడ్డి, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'మంత్రి సబితమ్మతోనే జల్‌పల్లి అభివృద్ధి'



నవతెలంగాణ- బడంగ్ పేట్

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో జల్‌పల్లి మున్సిపాలిటీని అభివృద్ధి చేసిందని జల్ పల్లి మున్సిపల్ రిప్రజెంట్ వైస్ చైర్మన్ యూసుఫ్ పటేల్ అన్నారు. ఉస్మానియా హోటల్ నుండి వీఐపీ స్కూల్ వరకు 6,8,28 వార్డులకు సంబంధించిన పలు కాలనీలలో రూ.66 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తునట్లు తెలిపారు. ముఖ్యంగా మున్సిపల్‌లో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సీసీ, బీటీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు, ఇంటింటికీ తాగునీటి సౌకర్యం తదితర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

శబరిమలై దేవస్థానం బోర్డు సలహాదారుగా వరకాంతం కళహర్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

శబరిమలై దేవస్థానం బోర్డు సలహాదారుగా తెలంగాణ నుంచి వరకాంతం కళహర్ రెడ్డి నియమితులయ్యారు. ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు శబరిమలై టెంపుల్ ప్రెసిడెంట్ ఆనంద గోపాలన్, సుధీర్ నంబోదరి, బైజు సెక్రెటరీ, మరికొంతమంది టీబీడీ సభ్యులు కలిసి హైదరాబా ద్‌లో వరకాంతం కళహర్ రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా కళహర్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన టీడీబీ సభ్యులులు, శబరిమలై దేవస్థానం బోర్డు వారికి కృతజ్ఞతలు తెలిపారు. తర్వలోనే బాధ్యతలు చేపడతామని తెలిపారు.

గణపతి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

మీర్పేట్ హెచ్.బి కాలనీ డివిజన్‌లోని పలు గణపతి మండపాల వద్ద గణపతి పూజ, అన్నదాన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, స్థానికబీఆర్ ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గరిక సుధాకర్, కాటిపల్లీ రవీందర్ రెడ్డి , రంగు ప్రసాద్ గౌడ్, నవీన్ రెడ్డి, చంద్ర శేఖర్, కాలనీవాసులు సురేష్, మల్లారెడ్డి, సుఖేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పల్లే శ్రీనివాస్ రెడ్డి, ముత్యం వెంకన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగడానికి సమిష్టి కృషి అవసరం

- ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రానున్న ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా జరగడానికి సమిష్టిగా కృషి చేయాలని ఎన్నికల అధికారి, జీహెచ ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. సెక్టోరల్ అధికారులు, పోలీస్ యంత్రాంగం సమిష్టిగా చర్యలు తీసుకోవాలన్నారు. శనివారం బంజారాహిల్స్ ఆదివాసి బంజారా భవన్‌లో సెక్టోరియల్ అధికారులు, పోలీస్ సెక్టోరియల్ అధికారులతో హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీ.వీ. ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ.ప్రతి 10 నుంచి 12 పోలింగ్ కేంద్రానికి ఒక సెక్టోరియల్ అధికారిని, పోలీస్ సెక్టోరల్ అధికారిని నియమించామన్నారు. సెక్టరియల్ అధికారులు పోలింగ్ స్టేషన్ల మ్యాపింగ్, వలనరేబుల్ ఏరియా మ్యాపింగ్ సెప్టెంబర్ 30 నాటికి పూర్తి సమాచారం అందించాలన్నారు. ప్రజలు సులువుగా ఓటు వేసేందుకు పోలింగ్ స్టేషన్ల రూట్ మ్యాప్‌ను రూపొందించాలన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద మహిళలకు, వద్దులకు ఇతరులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీటి సౌకర్యం, విద్యుత్తు, టాయిలెట్లు, రాంప్, ఎంట్రీ, సమస్యాత్మక, సున్నిత, అతి సున్నితమైన ప్రదేశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. ఓటు హక్కుకు సంబంధించి ఎలాంటి సందేహాలున్నా 1950 హెల్ప్ లైన్ ద్వారా పరిష్కారిఇస్తామని, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత 24 గంటలు హెల్ప్ లైన్ పనిచేస్తుందని అన్నారు. అనంతరం నగర పోలీస్ కమిషనర్ సీ.వీ. ఆనంద్ మాట్లాడుతూ పోలీస్ సెక్టోరియల్ అధికారులు పూర్తి సమాచారాన్ని ఎన్నికల పరిశీలకులకు వివరించాలన్నారు. ఈ సారి పోలింగ్ స్టేషన్ల సంఖ్య గతంలో కంటే ఎక్కువ పెరిగాయన్నారు. సున్నితమైన ఏరియాలపై పూర్తి సమాచారం సేకరించాలన్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్, ఖైరతాబాద్ ఆర్‌ఓ వెంకటేష్ ధోత్రే, ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ ఎలక్షన్ శంకరయ్య, జాయింట్ కమిషనర్ మంగతాయారు, డీసీపీ, ఏసీపీలు నియోజక వర్గాల ఆర్‌ఓ, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సెక్టోరియల్ అధికారుల తోపాటు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి



- సమస్యలు పరిష్కరించకుంటే అక్టోబర్ 2 నుంచి మళ్లీ సమ్మె
- సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్ సబిత

నవతెలంగాణ-ఘట్కేసర్

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని, జీవో 60 ప్రకారం కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్ సబిత డిమాండ్ చేశారు.శనివారం ఘట్‌కేసర్ మండలంలోని 10 పంచాయతీలలో ఉద్యోగ కార్మికులు కలిసి డిమాండ్స్ బ్యాడ్జీలు ధరించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమ్మె సందర్భంగా సమ్మె విరమిస్తే డిమాండ్లను పరిష్కరిస్తామని మంత్రి దయాకర్ రావు, ప్రభుత్వం హామీ ఇచ్చి నెల రోజులు గడిచినప్పటికీ పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తున్నదని, సామాజికంగా ఎస్సీ, ఎస్టీ బీసీ అట్టడుగు వర్గాలు గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారని చెప్పారు. సమ్మె కాలం నాటి వేతనాలు చెల్లించాలన్నారు. సమ్మెలో పాల్గొంటున్న కార్మికులకు సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులు సంపూర్ణ మద్దతు తెలిపి పూర్తిగా సహకరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక అణచివేత, వివక్షతకు గురి చేస్తున్నదన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది పట్ల కక్ష సాధింపు ధోరణి సరి కాదన్నారు. అక్టోబర్ 2 నుంచి మళ్లీ సమ్మెలోకి పోతున్నట్టు తెలిపారు. 25వ తేదీ లోపు సంతకాల సేకరణ జరిపి మద్దతు కూడాగడతామని చెప్పారు. మూడు రోజులపాటు జిల్లా కేంద్రంలో ధర్నా దీక్షలు చేపడతామని అన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే అక్టోబర్ ఒకటో తేదీన వేలాది మందితో హైదరాబాద్‌లో సభా జరుపుతామని తెలిపారు. అయినా ప్రభుత్వం స్పందించకుంటే అక్టోబర్ 2 నుంచి నిరావధిక సమ్మె కొనసాగిస్తామని ఆమె హెచ్చరించారు. కనకరాజు, రవి, రాజు, భిక్షపతి, మహేష్, ఎల్లమ్మ, అంజమ్మ, యాదమ్మ సుజాత, టి. శోభ, టి. లావణ్య, బి జయమ్మ తదితరులు పాల్గొన్నారు

టీఎస్‌పీఎస్సీ బోర్డును తక్షణమే ప్రక్షాళన చేయాలి



- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్

నవతెలంగాణ-కాప్రా

టీఎస్‌పీఎస్సీ వైఫల్యంతోనే గ్రూప్ 1 పరీక్ష రద్దయిందని.. కావున టీఎస్‌పీఎస్సీ బోర్డును తక్షణమే ప్రక్షాళన చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ కాప్రా మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ వైఫల్యంతోనే రెండోసారి గ్రూప్ 1 పరీక్షను కోర్టు రద్దు చేయడం జరిగిందన్నారు. మొదటిసారి టీఎస్‌పీఎస్సీ నిర్వాకంతో పేపర్ లీకేజీ వల్ల అభ్యర్థులు తీవ్రంగా మనోవేదనకు గురయ్యారని తెలిపారు. అప్పులు చేసి కోచింగ్ తీసుకున్న అభ్యర్థులకు వరుస తప్పిదాలు చేస్తున్న టీఎస్‌పీఎస్సీపై నమ్మకం పోయి నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం రెండో సారి అధికారంలోకి వచ్చే ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భతి చెల్లిస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యానికి ప్రభుత్వమే బాధ్యత వహిస్తూ ప్రతీ అభ్యర్థికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తరుచూ వివాదాలకు కారణమవుతున్న టీఎస్‌పీఎస్సీ బోర్డును ప్రక్షాళన చేసి నూతన బోర్డును ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని కోరారు. కాప్రా మండల అధ్యక్ష కార్యదర్శులు శ్యామ్, అరుణ్, మండల ఉపాధ్యక్షులు అనిల్, నిఖిల్, శివ, పూజిత, మండల సహాయ కార్యదర్శి కళ్యాణి, సుస్మిత, విజయ్ పాల్గొన్నారు.



ఉచిత వైద్య సేవలు అభినందనీయం

- జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య

నవతెలంగాణ-జవహర్‌నగర్

స్వచ్ఛంద సేవ సంస్థల ఉచిత సేవలు పేదలకు ఎంతో మేలు చేస్తాయని మేయర్ మేకల కావ్య అన్నారు. కార్పొరేషన్ లోని 15వ డివిజన్ ఆనందరనగర్ కాలనీలో శ్రీ సాయి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆశ్రమం హాండ్ ఆఫ్ హెూప్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆధునిక జీవితంలో ప్రజలు ఆరోగ్యాన్ని పట్టించుకోక రకరకాల రోగాలు శరీరం దరిచేరి అనారోగ్యానికి గురౌతున్నారని తెలిపారు. ఆరోగ్యం బాగుంటేనే మనం ఏదైనా సాధించవచ్చున్నారు. హాండ్ హెూప్ స్వచ్ఛంధ సంస్థ సేవలు అభినందనీయమన్నారు. వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గొడుగు వేణు, బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్రామ్, డివిజన్ అధ్యక్షుడు నాగభూషణం, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

చట్టంపై అవగాహన పెంపొందించుకోవాలి



- జిల్లా సీనియర్ సివిల్ జడ్జి డీ. కిరణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-ఘట్కేసర్

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి డీ. కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. మండల పరిధి కొర్రెముల కమ్యూనిటీ భవనంలో శనివారం రాష్ట్ర న్యాయ సేవా సదన్ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయపరమైన అంశాలు తెలియక గ్రామీణ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, గ్రామాలలో ఉచిత న్యాయ సలహాలు ఇస్తున్నట్టు గుర్తుచేశారు. ప్రతిఒక్కరు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆస్తిలో వాటాలపై ఉన్న చట్టాలు, వ్యవసాయ చట్టాలు, రైతు సంక్షేమ పథకాలు తెలుసుకోవాలన్నారు. లోక్‌అదాలత్ పరిధిలో చాలా సమస్యలు పరిష్కారం అవుతున్నాయని గుర్తు చేశారు. న్యాయం, చట్టం దృష్టిలో అందరు సమానమేనన్నారు. 1వ ఆడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి విక్రం, 2వ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి మహేష్ నాథ్, మేడ్చల్-మల్కాజిగిరి బార్ కౌన్సిల్ ఆధ్యకుడు కీర్తిరెడ్డి, కార్యదర్శి రాజుయా డవ్, హైకోర్టు న్యా యవాది కీర్తి, సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్, ఉప సర్పంచ్ కందుల రాజు, వార్డు సభ్యులు ఎరుకల దుర్గరా జుగౌడ్, భాస్కర్, మాజీ సర్పంచ్ నాగరాజు, ప్యారా లీగల్ సెల్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

ఎల్బీనగర్ రంగారెడ్డి కోర్టులో అన్నదానం కార్యక్రమం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎల్బీనగర్ రంగారెడ్డి కోర్టులో న్యాయవాదులు బార్ కార్యవర్గ సభ్యులు ప్రతి ఏటా నిర్వహించే వినాయకుడి మండపానికి సంబంధించి అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. దాదాపు వేలాది మంది భక్తులు తరలివచ్చి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. రంగారెడ్డి జిలా డిస్ట్రిక్ట్ కోర్టు న్యాయమూర్తి ఎస్ శశిధర్ రెడ్డి వచ్చి వినాయకుడి విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. న్యాయమూర్తులు పూజా కార్యక్రమంలో



పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం అభినం దనీయం అని కొనియాడారు. ఏమాత్రం ఖర్చుకు వెనక్కి కాకుండా అన్నదాన కార్యక్రమం ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం ఆదర్శప్రాయమని కితాబిచ్చారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి కొండా రవీందర్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పటోళ్ల మాధవ రెడ్డి, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



ఆడపిల్లలను రక్షించండి.. ఆడపిల్లలను చదివించండి

- కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్ గౌడ్

నవతెలంగాణ-కీసర

ఆడపిల్లలను రక్షించండని...ఆడపిల్లలను చదివించండని దమ్మాయిగూడా మున్సిపల్ 5 వ వార్డు కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్ గౌడ్ అన్నారు. కీసర మండలం అహ్మద్ గూడ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస ఉత్సవాలలో భాగంగా భేటీ బచావో భేటీ పడవో కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా సాధికరత బందం ఆధ్వర్యంలో మహిళలకి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ ప్రియాంక మాట్లాడుతూ బాలికలను చదివిస్తే మహిళా సాధికరతక సాధ్యమవుతుంద ని పేర్కొన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు,గహహింస చట్టం , పోక్సో యాక్ట్, చైల్డ్ లైన్ , సఖి సెంటర్, భరోసా సెంటర్ ,అలాగే హెల్ప్ లైన్ నెంబర్ 181,100,1098 పైన అవగాహన కల్పించారు. సభ్యులు వాసవి, సవిత , సీడీపీఎఓ ఉదయశ్రీ , ఐసీడీఎస్ సూపర్వైజర్ అంజమ్మ, అంగన్వాడీ టీచర్ అనంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యతోపాటు విద్యార్థులు క్రీడల్లో ముందుండాలి



నవతెలంగాణ-ఘట్కేసర్

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో ముందుండాలని ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని గురుకుల కళాశాల మైదానంలో 67వ స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్‌జీఎఫ్ఐ, ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో కబడ్డీ ఆటల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, సర్కిల్స్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఘట్కేసర్ మండల పరిధిలో సుమారు 250 ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాల బాలికలు, బాలులు కలిసి ఈ ఆటల పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు చెప్పారు. ఈ క్రీడా పోటీల్లో అండర్ 14, అండర్ 17 బాలుర, బాలికలకు గేమ్స్, స్పోర్ట్స్‌లో ఎంపికలు నిర్వహించినట్టు తెలిపారు. సుమారు 700 మందికి భోజనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బర్ల శశికళ దేవేందర్ ముదిరాజ్, కడుపోల్లా మల్లేష్ , బత్తుల నరేష్ యాదవ్ , కుతాది రవీందర్, క్రీడా పోటీల నిర్వాహకులు శ్రీరాములు వినోద్ , తిరుమలరెడ్డి , బీఆర్ఎస్ మహిళ నాయకులు శశిబేగం , జహంగీర్ ఫాయుమ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణే సీఎం కేసీఆర్ విజన్ : డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-జవహర్ నగర్

ఆరోగ్య తెలంగాణే సీఎం కేసీఆర్ విజన్ అని, వైద్య రంగంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని, ప్రజల వద్దకే వైద్యాన్ని దగ్గర చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. కార్పొరేషన్‌లోని 8వ డివిజన్ పాపయ్యనగర్‌కు చెందిన మల్లేష్ అనారోగ్యానికి గురకాగా సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. ఈ మేరకు మంజురైన చెక్కు రూ. 80వేలను ఆయనకు శనివారం డిప్యూటీ మేయర్ అందజేశారు. ఈసందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ తెలంగాణలో సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరికీ లబ్ది చేకూరుతుందని అన్నారు. ప్రతీ పల్లెకు, పట్టణానికి దవాఖానాలను తీసుకువచ్చి పేద ప్రజలకు రూపాయి ఖర్చులేకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తూ. మందులు అందజేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రభుత్వ పాఠశాల విఘ్నేశ్వరుడి నిమజ్జన మహోత్సవం



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విఘ్నేశ్వరుడి నిమజ్జన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వినాయకుడికి పూజలు నిర్వహించి విద్యా, సిద్ధి బుద్ధులు ప్రసాదించాలని స్వామిని వేడుకున్నట్టు తెలిపారు. ప్రధానో పాధ్యాయుడు రామారావు,ఉపాధ్యాయులు గడప నవీన్, పద్మలత, వసీం, ఉమాభారతి, స్వరూప దేవి, రేణుక, శ్రీదేవి, అభిలాష్, సోనీ, ప్రవీణ్ లు పాల్గొన్నారు.

ఉస్మానియా మెడికల్ కాలేజీలో వినాయక చవితి ఉత్సవాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉస్మానియా మెడికల్ కాలేజీలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలో విగ్రహ దాత డాక్టర్ రాజీవ్ నాయక్ పల్మోనాలోజిస్ట్‌తోపాటు ఉస్మానియా డాక్టర్స్, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాలను 2019 ఎంబీబీఎస్ స్టూడెంట్స్ నిర్వహించారు. కుల, మతాలకి అతీతంగా జరిగే ఈ ఉత్సవాలను ఇంత ఘనంగా జరుపకోవడం చాలా ఆనందంగా ఉందని, అందరి నుంచి హర్షం వ్యక్తం అవుతుందని, లడ్డు వేలంలో కూడా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారని డాక్టర్ రాజీవ్ తెలిపారు.

నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో సెమినార్



నవతెలంగాణ-శామీర్‌పేట

శామీర్ పేట మండల కేంద్రంలోని నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయంలో శనివారం "ఇండియా అండ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఎనలైజింగ్ ది లీగల్, ఎకనామిక్ అండ్ పాలసీ డైమెన్షన్స్" అనే పేరుతో - అంతర్జాతీయ వాణిజ్యానికి సంబంధించి భారతదేశం స్థానం, విధానం , అవకాశాలపై ఒక రోజు సెమినార్‌ను నిర్వహించింది. జస్టిస్ జీవన్ రెడ్డి సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ ట్రేడ్ అండ్ బిజినెస్ లాస్ (జేజేఆర్-సీఐటీబీఎల్), సెంటర్ ఫర్ కమర్షియల్ లాస్ అండ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ (సిసిఎల్‌డిఆర్) నల్సార్ వారి ఆధ్వర్యం లో ఈ సెమినార్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా జెజెఆర్-సిఐటిబిఎల్ డైరెక్టర్ డాక్టర్ పి.ఎస్.రావు సెమినార్ ప్రధాన లక్ష్యాలను వివరించారు. నల్సార్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు ప్రారంభోపన్యాసం చేశారు. ప్రతిపాదిత సెమినార్‌ను మూడు సెషన్‌లుగా విభజించారు. మొదటి సెషన్‌లో దేశానికి అంతర్జాతీయ వాణిజ్యం విస్తత ప్రాముఖ్యత, దానితో సంబంధం ఉన్న సమస్యలను చర్చించారు. రెండో సెషన్‌లో అంతర్జాతీయ వాణిజ్యం, పర్యావరణం మధ్య పరస్పర చర్యను విశ్లేషించారు. ఎందుకంటే వాణిజ్య ఒప్పందాలను రూపొందించడంలో పర్యావరణం ఇప్పుడు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అలాగే మూడవ సెషన్ వ్యవసాయంపై దష్టి సారించింది. సెంటర్ ఫర్ కమర్షియల్ లాస్ అండ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ సెంటర్ అధ్యక్షులు డాక్టర్ రాజేష్ కపూర్ సమావేశం సారాంశాన్ని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి ప్రధాన వక్తలకు, విషయ నిపుణులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ గణపతి మండపాలను బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి అండ్ కంటోన్మెంట్ మాజీ ఇన్‌ఛార్జి గొల్లూరి అంజయ్య సందర్శించారు. వినాయకున్ని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గొల్లూరి అంజయ్య మాట్లాడుతూ గణపతి ఆశీస్సులతో తెలంగాణ ప్రజల విఘ్నాలు తొలగించి విజయాలు సాధించాలని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యలతో వర్ధిల్లాలని వేడుకున్నారు. అనంతరం గొల్లూరి అంజయ్యని పెద్దలు, యూత్ సభ్యులు కాలనీ వాసులు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముతెం వెంకన్న గౌడ్ , రామ్ ప్రదీప్, వీర రెడ్డి, పెరిక రాజు, రాజేశ్వర చారి, సతీశ్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కాప్రా



బీజేపీ మేడ్చల్ జిల్లా యువమోర్చ కార్యదర్శి రాఘవ రెడ్డి, ప్రముఖ వ్యాపార వేత్త శాంతన్ గుప్తాల పుట్టినరోజు సందర్భంగా జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు గౌరారం జగన్ గౌడ్ శనివారం వారికి శాలువా కప్పి సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఘట్కేసర్ ఎంపీపీ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదర్శన్ రెడ్డి, నాయకులు నాగుల రాజేష్ పటేల్,సురేష్ రెడ్డి,సిద్ధిరాములు గౌడ్,రాజిరెడ్డి,సుధాకర్ గౌడ్,మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ దాస్,మండల కార్యదర్శి మహేష్,బీజేవైఎం మెదక్ ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. నవ తెలంగాణ- మేడ్చల్



మంత్రి పట్నం మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. నవతెలంగాణ-కాప్రా



చర్లపల్లి డివిజన్‌లోని సాయి నగర్, నాగార్జున కాలనీ రోడ్ నెంబర్ 1, 2 గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు ,కాలనీ వాసులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కాప్రా

'భూబకాసురులను పట్టించుకోని అధికారులు'



నవతెలంగాణ-మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుతారి గూడెం చెరువు అలుగును కొంతమంది ప్రయివేటు వ్యక్తులు కబ్జా చేస్తున్నా మున్సిపల్,ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడంలేదని కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గువ్వ రవి ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం చెరువు అలుగు కబ్జా స్థలాన్ని పరిశీలించిన ఆయన మాట్లాడుతూ పట్టపగలు టిప్పర్ల ద్వారా మట్టిని పోస్తూ కబ్జా చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సూతరిగూడెం చెరువు నిండి అలుగు పోస్తూ మేడ్చల్ చెరువుకు వెళ్లే కాలువకు రెండు వైపులా 30 మీటర్లు సెట్ బ్యాక్ లేకుండా నాలానే కబ్జా చేస్తూ అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా కాలువను మట్టితో నింపి కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో చెరువులు నిండినప్పుడు నాలాలు కబ్జా అవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కాబట్టి తక్షణమే మున్సిపల్ కమిషనర్,ఇరిగేషన్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడి కేంద్రం నుండి అందజేస్తున్న పోషక విలువలు గల పౌష్టిక ఆహారం తీసుకోవాలని అంగన్వాడి జగద్గిరిగుట్ట సెక్టార్ సూపర్వైజర్ శ్రీదేవి తెలిపారు. శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి రాజీవ్ గృహకల్ప కాలనీ ప్రాంతంలో అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "పోషణ్ మహాన్" కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫాస్ట్ ఫుడ్ పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఎర్ర విజయలక్ష్మి, జరీనా బేగం, తులసి, ఈశ్వరమ్మ, అరుణ రెడ్డి తో పాటు టీచర్లు, సిబ్బంది, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ,పూల బస్తీలో కోరుకొండ గ్రీన్స్ , కే.ఎస్.ఆర్ టవర్స్ వద్ద, సీసీ రోడ్డు నిర్మాణ కొసం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో రూ.55 లక్షలతో కూడిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ,డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, అజయ, సుబ్బారావు, శేఖర్,ప్రేమ కుమార్ , ఫాయాజ్, జవీద్ పాల్గొన్నారు.

ప్రపంచకప్ మ్యాచ్‌లకు భద్రత కట్టుదిట్టం చేస్తాం



- రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ప్రపంచకప్-2023 క్రికెట్ మ్యాచ్‌లు జరగనున్న నేపథ్యంలో పోలీస్ అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. మ్యాచ్‌ల సందర్భంగా భద్రతను కట్టుదిట్టం చేస్తామని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తెలిపారు. శనివారం ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో 'బీసీసీఐ', 'హెచ్‌సీఏ' అధికారులతో కమిషనర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. నగరంలో జరగనున్న మ్యాచ్‌లకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతతోపాటు పూర్తి ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రపంచ కప్ క్రికెట్ మ్యాచ్‌లు ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతను కట్టుదిట్టం చేస్తామన్నారు. హెూంగార్డు నుంచి డీసీ, అదనపు సీపీ స్థాయి అధికారుల వరకు భద్రతలో భాగస్వాములవుతారని తెలిపారు. మ్యాచ్‌లను తిలకించేందుకు దేశవిదేశాల నుంచి క్రీడాభిమానులు, స్థానికులు, ప్రముఖులలు హాజరయ్యే అవకాశముంద న్నారు. పకడ్బందీ ఏర్పాట్లు చేసేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. 29న జరిగే వార్మప్ మ్యాచ్‌కు ప్లేయర్స్, బీసీసీఐ/ ఐసీసీ అధికారులు తప్ప ప్రేక్షకులను ఎవరినీ అనుమతించటం లేదన్నారు. ఈ విషయాన్ని అందరూ గుర్తించి పోలీసు వారికి సహకరించ వలసిందిగా కోరారు. ఈ సమావేశంలో డీజీపీ(పీఆర్‌పీఎఫ్ రిటైర్డ్) దుర్గాప్రసాద్, డీసీపీలు అభిషేక్ మహంతి, గిరిధర్, శ్రీబాల, ఏసీపీలు నరేష్ రెడ్డి, శ్రీనివాస్, ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ గోవింద రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎన్.అశోక్, బీసీసీఐ, హెచ్‌సీఏ అధికారు లతోపాటు డీఎస్‌ఏ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.61 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణా పనులు



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌తో కలిసి రూ.61 లక్షల వ్యయంతో పలు సీసీ రోడ్డు నిర్మాణాల పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలకు కావల్సిన మౌలిక సదుపాయాల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా నిధుల కొరత లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఎంతో సహకరిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే పాదయాత్రలో వచ్చిన సమస్యలను దృష్టిలో ఉంచుకుని అక్కడక్కడ పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసుకుంటూ వస్తున్నామన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా మార్చడమే తన లక్ష్యమని అన్నారు.

బీఆర్ఎస్ టికెట్ స్థానికులకు ఇవ్వాలి



- బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మల్కాజిగిరి

స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు బీఆర్ఎస్ పార్టీకి శుక్రవారం రాజీనామా చేయడంతో నియోజకవర్గ పరిధిలోని నాయకులు, ముఖ్యంగా మల్కాజిగిరి బీఆర్ఎస్ నాయకులు స్థానికులకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అందులో భాగంగానే శనివారం లక్ష్మి సాయి గార్డెన్స్ లో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఉద్యమ నాయకులు, జేఏసీ నాయకులు బద్దం పరుశారం రెడ్డి, జితేందర్ రెడ్డి, ఖలీల్, వెంకన్న పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ఉద్యమంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొని కేసులలో ఇరుక్కున్న వారున్నారు. పార్టీ నాయకత్వం ఎవరికి టికెట్ ఇచ్చినా సమిష్టితో పనిచేసి పార్టీని, పార్టీ అభ్యర్థిని గెలిపించుకున్నామని అన్నారు. గెలిచిన నాయకులు వారి స్వలాభం చుసుకున్నారని, ఉద్యమ నాయకులను, కార్యకర్తలను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సాయన్న, కనకారెడ్డి, ఇపుడు మైనంపల్లి హన్మంతరావును గెలిపించామన్నారు. ఇప్పుడైనా ఆలోచించి స్థానిక నాయకులకు టికెట్ కేటాయించలని అన్నారు. స్థానికేతా రులకు టికెట్ ఇస్తే వారికి సహకరించేది లేదని స్పష్టం చేసారు. తెలంగాణా ఉద్యమంలో ఎన్నో కేసుల్లో పోలీసు స్టేషన్‌కు వెళ్ళామని, జైలుకు వెళ్ళామని అన్నారు. నియోజవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉందని అధిష్టానం స్థానికులకు టికెట్ కేటాయించినట్లైతే ఎమ్మెల్యేను గెలిపించుకున్నామని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు బీఆర్ఎస్ టికెట్ ఇవ్వాలి

- తెలంగాణ ఉద్యమ నాయకుడు పరమేష్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



తెలంగాణ ఉద్యమ కారులకే ఈసారి బీఆర్ఎస్ మల్కాజిగిరి టికెట్ ఇవ్వాలని తెలంగాణ ఉద్యమ నాయకుడు ఢిల్లీ పరమేష్ డిమాండ్ చేశారు. శనివారం అల్వాల్‌లోని జేఏసీ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పార్టీకి రాజీనామా చేయడంతో ఈసారైనా తెలంగాణ ఉద్యమకారు లకు బీఆర్ఎస్ టికెట్ ఇవ్వాలని కోరారు. గతంలో ఇతర పార్టీల నుండి వచ్చిన కనక రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు లకు పార్టీ టిక్కెట్లు ఇచ్చిందని తెలిపారు. ఇకపై స్థానికేతరులు గాని ఉద్యమంతో సంబంధం లేని వారికి గాని పార్టీ టికెట్లు ఇస్తే వారికి సహక రించేది లేదని తేల్చి చెప్పారు. డబ్బులు ప్రధానంగా కాకుండా వ్యక్తులు, ఉద్యమ నేపథ్యం గల వారికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఉద్యమ కారులకు టికెట్ ఇవ్వకుండా, ఇతర పార్టీల నుండి గాని, సానికే తరులకు గాని టికెట్ ఇస్తే మద్దతివ్వబోమని నియోజకవర్గ ఉద్యమకారులందరం నిర్ణయించుకున్నా మని తెలిపారు. ఈ విషయాన్ని గుర్తించి అధిష్టానం తగు నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తు న్నట్లు ఆయన తెలిపారు. 2011 నుండి కేసీఆర్ వెంట ఉన్న తనకు టికెట్ ఇవ్వాలని కోరారు.

గణనాథుడికి ప్రత్యేక పూజలు



- గజ్జెల యోగానంద్ గుప్త

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

యాంత్రిక జీవనానికి అలవాటు పడిన ప్రతి మనిషికి ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత దొరుకుతుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు గజ్జెల యోగానంద్ గుప్త అన్నారు. శనివారం జగద్గిరిగుట్ట పరిధిలోని పాపిరెడ్డి నగర్‌లో గల రాజధాని హైస్కూల్లో కరస్పాండెంట్ యాద నరేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడికి ఆయనతోపాటు కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన వైశ్య సంఘం సలహాదారులు చెరుకు కుమారస్వామితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ యాద రేణుక, అకాడమిక్ డైరెక్టర్ యాద కార్తీక్, పిఈటి ఉదయ్, స్థానిక బీజేపీ నాయకులు భూపాల్ రెడ్డి ,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వివేకానంద విద్యా మందిర్‌లో ఘనంగా "గ్రాండ్ పేరెంట్స్ డే"



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్ లో శనివారం గ్రాండ్ పేరెంట్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యా యులు మండవ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతు...తాతయ్య, అమ్మమ్మ, నానమ్మలకు మారుతున్న కాలాన్ని అనుసరిస్తూ కాలంతో పాటు మనం మారాలని అన్నారు. కుటుంబాలకు అనుకూలంగా జీవించాలి అన్నారు. పిల్లలకు ప్రేమ ఆప్యాయతలు పంచాలని తెలిపారు. గ్రాండ్ పేరెంట్స్ గొప్పతనం, ప్రాధాన్యత ఎంతో ఉందని, వారి నుంచి మంచి నైతిక విలువలు నేర్చుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ పేరెంట్స్ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు గ్రాండ్ పేరెంట్స్ కు సరదా ఆటల పోటీలు పెట్టారు. మండవ శ్రీనివాస్ గౌడ్ వారందరికీ శాలువులతో సన్మానించి, బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరెస్పాండెంట్ ఎం. సునీత, వైస్ ప్రిన్సిపాల్ లత, అధ్యాపక బృందం, విద్యార్థులు, గ్రాండ్ పేరెంట్స్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలో రూ. వేల కోట్లతో అభివృద్ధి



- ఎమ్మెల్యే మధువరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అభివృద్ధిని చూసి ప్రజలు రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మరోసారి పట్టాభిషేకం కడతారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ప్రజా సమస్యలపై శనివారం 41వ రోజు కేపీహెచ్‌బీ కాలనీలో స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావుతో కలిసి ఎమ్మెల్యే పలు కాలనీలలో పాదయాత్ర చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని అందులో భాగంగానే కేపీహెచ్‌బీ డివిజన్‌లో పార్కులను, రోడ్డు ,డ్రయినేజీలు ఇండోర్ స్టేడియంల ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలను కలిగించామన్నారు. 74 పార్కులను ఇప్పటివరకు అభివృద్ధి చేశామని, వ్యాయామ శాలలు సైతం ఏర్పాటు చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చేయని అభివృద్ధిని ముఖ్యమంత్రి కేసీఆర్ వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గణనాథుడికి ఘనమైన పూజలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్, గాజులరామారం గ్రామంలో స్థానికులు ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహాన్ని శనివారం బీజేపీ నాయకులు, కేకేఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కూన శ్రీనివాస్ గౌడ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తాం : సీఐటీయు

నవతెలంగాణ-మల్కాజిగిరి



అంగన్ వాడి సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం చేస్తామని సీఐటీయు మండల కార్యదర్శి బంగారు నర్సింహారావు అన్నారు. శనివారం అంగన్వాడి మల్కాజిగిరి మండల కన్వీనింగ్ కమిటీని సీఐటీయు ఏర్పాటు చేశారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని మల్కాజిగిరి సీఐటీయు ప్రధాన కార్యదర్శి బంగారు నర్సింగరావు తెలియజేశారు. అంగన్వాడి టీచర్ అండ్ హెల్పర్స్ (సీఐటియు అనుబంధం) యూనియన్ మల్కాజిగిరి మండల కన్వీనర్‌గా కే.భాగ్య రేఖ, కో-కన్వీనర్ గా పి. రేణుక. కమిటీ నాయకులుగా ఆర్.రమాదేవి, ఎం.రాజ్యలక్ష్మీ, ఎస్.రేణుక ,ఎస్. సంధ్య, ఎం. కే. మమత , ఎస్. విజయలక్ష్మి , ఎం. సరిత ,ఎస్.కె షాహిన, మానస, ఎండి సలీమా, ఆలియా తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ కన్వీనర్ భాగ్యరేఖ మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని గత 13 రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. అయినా ప్రభుత్వంలో చలనం లేదని చెవిటి వారి ముందు శంఖం ఊదిన చందంగా వ్యవహరిస్తుందన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించలేని గత ప్రభుత్వాలు కూలిపోవడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం కూడా న్యాయమైన తమ డిమాండ్ల పరిష్కారం కాని సమక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే ప్రగతి భవన్ ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. నూతన కమిటీకి సీఐటీయు మల్కాజిగిరి మండల ప్రధాన కార్యదర్శి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శోభారాణి జిల్లా నాయకులు శివరాణి తదితరులు పాల్గొన్నారు.

రహదారికి పక్కనే ఉన్న డివిజన్ అభివృద్ధి శూన్యం

- సురభి రవీందర్ రావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ సుమిత్ర నగర్ కనకదుర్గమ్మ దేవాలయం నుండి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు మార్పు కోసం బీజేపీ అనే నినాదంతో, ప్రజా సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ సుమిత్ర నగర్, బాగ్ మీరు ప్రాంతాలు జాతీయ రహదారికి పక్కనే ఉన్న అభివృద్ధిలో మాత్రం అంతంత మాత్రంగానే కనబడుతున్నాయనీ అన్నారు. గల్లీలలో డ్రయినేజీ వ్యవస్థ సరిగ్గా లేక కొద్దిపాటి వర్షం కురిస్తే మాన్ హెూల్స్ పొంగి దుర్వాసన ఏర్పడి, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నప్పటికి సంబంధిత అధికారులు పట్టించుకోవట్లేదని ప్రజలు వాపోతున్నారని పేర్కొన్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు స్వచ్ఛత పైన అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయకపోవడం, మరొక్క దిక్కు పరిసరాలను పరిశుభ్రత పాటించకపోవడం వలన ప్రజలు నివాసం ఉండే పరిసరాలలో చెత్తా, చెదారం పేరుకోవడం వలన అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి, బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ , 121 డివిజన్ అధ్యక్షులు భోపాల్ రెడ్డి, వివేకానంద నగర్ డివిజన్ సీనియర్ నాయకులు వి.రంగారావు, మనోజ్, రాజు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాల్లో పాల్గొన్న జైహింద్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

భక్తి భావంతోనే శాంతియుత సమాజం నెలకొల్పవచ్చని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ యువ నాయకులు కొలుకుల జైహింద్ అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జగద్గిరిగుట్ట, రంగారెడ్డి నగర్ డివిజన్‌ల పరిధిలోని భూదేవి హిల్స్ ,మగ్దుం నగర్, జగద్గిరి నగర్, మైసమ్మ నగర్ ,గురుమూర్తి నగర్, సీసాల ప్రాంతాలలో శనివారం ఆరవ రోజు సందర్భంగా పలు వినాయక మండపాల్లో బీఆర్ఎస్ నాయకులు, మిత్ర బృందంతో కలిసి ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో ఉండాలని, స్నేహభావంతో మెలగాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కోటగడ్డ శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు సరస్వతి నరేందర్ రాజు, కొలుకుల సత్యనారాయణ, నారా నరేందర్ నేత, విటల్ గౌడ్, సుధాకర్, బొగ్గుల సురేష్, ధోపతి సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం.. అధికారుల పర్యవేక్షణ లోపం..



- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ ఉమామహేష్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం , అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా కబ్జాదారులు ఇష్టారాజ్యంగా చలామణి అవుతున్నారని ఇది ప్రజలు ప్రయాణికుల పాలిట శాపంగా మారిందని సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కార్యదర్శి ఈ . ఉమామహేష్ మండిపడ్డారు. శనివారం గాజుల రామారం డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో సీపీఐ నేతలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసలే మట్టి రోడ్డు ఆపైన వర్షాలకు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షపు నీరు స్తంభించిపోయి ప్రజలు రాకపోకలకు ఇబ్బందిపడుతుంటే గాజులరామరం ప్రాంతంలో కబ్జాదారులు క్వారీలను అర్ధరాత్రి సమయంలో పెద్దపెద్ద తిప్పర్ల ద్వారా అధిక లోడ్డుతో వెళ్లడం వల్ల రోడ్డు ధ్వంసం అవుతున్నాయని దీనికి ఉదాహరణ గలిపోచమ్మ బస్తీలో రాత్రి తిరిగిన టిప్పర్ల వల్ల ప్రధాన రోడ్డు బురదమయం అయ్యిందన్నారు. స్కూలుకు వెళ్తున్న పిల్లలు ,ప్రయాణికులు పడిపోవడంతో తీవ్ర గాయలై ఆసుపత్రికి వెళ్లడం జరిగిందని తెలిపారు. ఇది ముమ్మాటికి ప్రజాప్రతినిధుల, అధికారుల పాపమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం పై గతంలో అధికారులను అడిగితే కుత్బుల్లాపూర్ మండల తహసిల్దార్‌ని అడిగితే పోలీస్ ప్రొటెక్షన్ కు అడిగమని, పోలీస్ అధికారులను అడిగితే తహసిల్దార్ నుండి ఎటువంటి ఫిర్యాదులు రాలేదని సమాధానాలు వస్తున్నాయే తప్ప ప్రభుత్వ భూమి మాత్రం కాపాడబడటం లేదని అన్నారు. ప్రజా ప్రతినిధుల ,అధికారుల అండదండలతో ప్రభుత్వ భూములు మొత్తం కబ్జాల పాలవుతుందని అధికారులు కబ్జాదారుల పై ఒకవేళ ప్రేమ ఉంటే మార్చుకోవాలని వెంటనే కబ్జాలను తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో అన్ని పార్టీలను కూడగట్టి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



- గొట్టిముక్కల పాండురంగారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

రాంకీ పెరల్‌లోని గణేష్ లడ్డు రూ.1లక్ష 33 వేల116 లకు గొట్టిముక్కల పాండురంగ రావు దక్కించుకున్నారు. కూకట్‌పల్లి హెచ్‌ఎంటీ శాతవాహన నగర్ కాలనీలోని, రాంకీ పెరల్ విల్లాస్‌లోని గణనాధుడి నిమజ్జనం కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మెన్ గొట్టిముక్కల పాండురంగ రావు కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి లడ్డు వేలం పాటలో వినాయకుడి లడ్డు ప్రసాదం గొట్టిముక్కల పాండురంగ రావు 1లక్ష 33వేల116 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని ప్రసాదం లడ్డు దక్కించకోవడం చాలా సంతోషకారంగా వుందని అలాగే స్వామి వారి దీవెనలు ప్రజల పై ఎల్లప్పుడూ ఉండి సుఖ సంతోషాలతో అయుర్ ఆరోగ్యాలతో వుండేలా స్వామి వారిని వెడుకున్నట్టు తెలిపారు. స్వామి వారి లడ్డు దక్కించుకున్న గొట్టిముక్కల పాండురంగ రావుని ప్రసాదంతో పాటు వినాయకుడి మండపం నుండి వారి గృహనికి డప్పు వాయిద్యాల నడమ ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, మహిళలు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చెరువులో డ్రయినేజీ నీరు కలవకుండా చర్యలు తీసుకోవాలి

- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



చెరువులో డ్రయినేజీ నీరు కలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అధికారులకు తెలియజేశారు. డివిజన్ పరిధిలోని కిందికుంట చెరువు సుందరీకరణలో భాగంగా శనివారం చెరువు ఔట్ లేట్ (తూము)ను ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ చెరువు చుట్టూ పక్కల కాలనీ వాసులు ఇబ్బంది పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నా రు. మురుగు నీరు కలిసే చోట కాలనీల ఇన్ లేట్, ఔట్ లేట్ సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. ఔట్ లెట్ ద్వారా వెలువడుతున్న నీటి ప్రవాహం ద్వారా చెరువు దిగువన గల కాలనీలు, లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా ఇరిగేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం తలపించేలా చెరువుల సుందరీకరణ పనులను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ విశ్వం, వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్, కాలనీ వాసులు అప్పి రెడ్డి, మహేష్ రెడ్డి, సాయి బాబు, శివారెడ్డి పాల్గొన్నారు.



గణేష్ నవరాత్రుల సందర్బంగా ,శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలో పంచమి కాలనీ , జయశంకర్ కాలనీ,పీజేఆర్ నగర్,గణేష్ నగర్, తదితర కాలనీల్లో డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్ నేత వినాయక మండపాలను దర్శించుకొని తదనతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది, ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, భక్తులు, యువకులు, అధికసంఖ్యలో పాల్గొన్నారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి



వినాయక చవితి సందర్భంగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ డివిజన్ పరిధిలోని తులసి నగర్, ఆదిత్య నగర్, కాకతీయ కాలనీ, ఉజ్జయిని మహంకాళి నగర్, జయ నగర్, ఎల్లమ్మబండ జయశంకర్ కాలనీలలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను సందర్శించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాసుదేవరావు, ప్రదీప్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వినాయక మండపాల కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-కూకట్‌పల్లి

మధుయాష్కిని కలిసిన గంటా సుధీర్ కుమార్

నవతెలంగాణ-బేగంపేట్



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ సభ్యుడిగా నియమితులైన పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిని బోయినపల్లి మార్కెట్ యార్డు కమిటీ మాజీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంటా సుధీర్ కుమార్ కలిసి అభినందించారు. మధుయాష్కి గత కొన్ని దశాబ్దాల నుంచి బీసీ, బడుగు వర్గాల సంక్షేమం. అభివృద్ధి కోసం పాటుపడుతూ వస్తున్నారని అలాగే ఎంపీగా తన నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. రానున్న రోజుల్లో మధుయాష్కి మరెన్నో ఉన్నత పదవులు అదిరోహించాలని ఆకాంక్షిస్తూ బొకే, శాలువాతో సత్కరించారు.

బంజారాహిల్స్‌లో క్రాస్ మసాజ్.. యువతుల అరెస్ట్

నవతెలంగాణ-బంజారాహిల్స్



క్రాస్ మసాజ్ నిర్వ హిస్పా సెంటర్లో విధులు నిర్వహిస్తున్న వారిని నిర్వాహకులను పలువురిని బంజారా హిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం బంజారా హిల్స్ పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం... బంజారాహిల్స్‌లోని లుమినాస్ మసాజ్ సెంటర్లో క్రాస్ మసాజ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించిన సీసీఎస్ పోలీసులు సోదాలు నిర్వహించారు.ఇద్దరు నిర్వాహకులతో సహా 10 మంది యువతులు,ఇద్దరు కస్ట మర్లను అరెస్ట్ చేసినట్లు సమాచారం.

కోర్టు ఆర్డర్‌తో కేసు నమోదు

- సూరీడుతోపాటు ఇతర అధికారులపై కేసు నమోదు
- తనకు జరిగిన అన్యాయన్ని గుర్తించి కేసు నమోదు చేయాలని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు



నవతెలంగాణ-బంజారాహిల్స్

తనపై తప్పుడు కేసులు నమోదు చేయించడంతో పాటు తాను ఇచ్చిన ఫిర్యాదులను పట్టించుకోలేదంటూ వైద్యుడు ఇచ్చిన ఫిర్యాదుతో ఏపీ మాజీ ముఖ్యమంత్రి సహాయకుడిగా పనిచేసిన సూరీడుతోపాటు అతడికి సహకరించారన్న ఆరోపణలతో ఏపీకి చెందిన ఐపీఎస్ అధికారితో సహా మరో ఇద్దరు అధికారులపై బంజారా హిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. కడపకు చెందిన పోతిరెడ్డి సురేంద్రనాథ్ రెడ్డి అనే వైద్యుడికి జూబ్లీహిల్స్ రోడ్‌నం.10లోని ఎంపీ, ఎమ్మెల్యే కాలనీలో నివాసం ఉంటున్న దివంగత నేత మాజీ సీఎం వైఎస్. రాజశేఖరెడ్డి వ్యక్తిగత సహాయకుడు ఎర్రంరెడ్డి సూర్య నారాయణ రెడ్డి అలియాస్ సూరీడు కుమార్తెతో వివాహం జరిగింది. అయితే 2014లోనే భర్త తనను వేధిస్తున్నా డంటూ బాధితురాలు సురేంద్రనాథ్ రెడ్డిపై గృహ హింస కేసు పెట్టారు. కాగా, కుమార్తెను చూసేందుకు కాలనీలోని సూరీడు నివా సానికి వెళ్లిన సురేంద్రనాథ్ రెడ్డి 2021 మార్చి 23వ తేదీన అతడి ఇంటికి వెళ్లడం తోపాటు తనతో తెచ్చుకున్న క్రికెట్ బ్యాట్‌తో దాడికి పాల్ప డ్డాడని, గతంలో కూడా ఇదే విధంగా తన ఇంట్లోకి వచ్చా డని, తనను హత్య చేసేందుకు ప్రయత్నించా డంటూ సూరీడు ఇచ్చిన ఫిర్యాదుతో జూబ్లీహిల్స్ పోలీసులు సు రేం ద్రనాథ్ రెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. కాగా, తనపై తప్పుడు ఫిర్యాదు చేసిన సూరీడుతోపాటు అతడికి సహకరించిన ఏపీకి చెందిన ఐపీఎస్ అధికారి పాలరాజు, ఆ సమయంలో జూబ్లీహిల్స్ డ్యూటీలో ఉన్న రాజశేఖరెడ్డి, ఎస్‌ఐ నరేశ్‌లపై చర్యలు తీసుకోవాలంటూ ఇటీవల సురే ంద్రనాథ్‌రెడ్డి 3వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్‌ను ఆశ్రయించారు. కోర్టు ఆదేశానుసారం సు మోటోగా కేసు స్వీకరించిన 120బి,167, 307,380, 382సెక్షన్ కింద బంజారాహిల్స్ పోలీసులు సూరీడు , తోపాటు ఇతర అధికారులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అత్యవసర చికిత్సతో ప్రాణాలకూ భరోసా

- స్టార్ ఆస్పత్రి సీఓఓ డాక్టర్ రాహుల్ మెదక్కర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

తెల్లాపూర్ "నైబర్హుడ్ అసోసియేషన్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో 24/7(ఎన్ఈఎఎస్) నెట్‌వర్క్ అపార్టుమెంటు నివాసితులకు సేవలు అందించడానికి స్టార్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్రత్యేకమైన అంబులెన్సు ప్రారంభించారు. శనివారం హైదరాబాద్‌లో సీఓఓ డాక్టర్ రాహుల్ మెదక్కర్, ఎన్ఎఈఎస్ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డిలు ఇతర అసోసియేషన్ సభ్యులతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లా డుతూ అత్య వసర పరిస్థితుల్లో సరైన సమయానికి అంటే (గోల్డెన్ టైంలో) వైద్యం అందించకపోతే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఎక్కువగా ఉంటుందని, అన్నిసౌకర్యాలతో తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియే షన్‌లోని నివాసితులు ఏదైనా పరిస్థితుల్లో అత్యవసరంగా వైద్య సహాయం పొందడానికి వీలుగా ఉంటుందన్నారు. ఈ అం బులెన్స్ అడ్వాన్స్ కార్డియాక్ లైఫ్ సపోర్ట్ ప్రాణాంతక పరిస్థి తులను సమర్థవంతంగా పరిష్కరించడమే ముఖ్య లక్ష్యమని అదే తమ ప్రయత్నం సమాజ శ్రేయస్సు, భద్రతను మెరుగుపరు స్తుందన్ని యోచిస్తూ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రస్తుతం ఈ అంబులెన్స్‌లో అధునాతన కార్డియాక్ లైఫ్ సపోర్ట్ చర్యలు రౌండ్-ది-క్లాక్ పారామెడికల్ సర్వీస్ 24/7 పారామెడికల్ కవరేజీతో,అంబులెన్స్ సేవ అవసరమైనప్పుడు వేగవంతమైన ప్రతిస్పందన నిరంతరం సహాయాని చేయడానికి సిద్ధంగా ఉంటుందని సూచించారు. ప్రస్తుత జీవనశైలికి ఎక్కువగా సంభవించే హార్ట్ ఎటాక్లు,స్ట్రోక్లు, ట్రామా కేసులు, మరిన్నింటితో సహా వివిధ అత్యవసర పరిస్థితులను నిర్వహించడానికి అంబులెన్స్ రోగులకు ఆసుపత్రికి వెళ్లే మార్గంలో తక్షణ సంరక్షణ అందేలా చూస్తుందనీ రిమోట్ టెలి-మెడిసిన్ సేవలు ఈ అం బులెన్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. టీనా నివాసితులు ఈ సేవల ఉపయోగం కోసం 918536853853ని సంప్రదించాలన్నారు.

ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో రూ. కోట్లు వసూలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో కోట్లాది రూపాయలు వసూలు చేసి మోసగించిన మహేంద్రకుమార్ అగర్వాల్‌పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలంటూ బాధితులు ఆదోళన చేపట్టారు. బంజారాహిల్స్ రోడ్ నెం.4 గ్రీన్‌వ్యాలీలో ఉన్న ఆయన నివాసం ఎదుట బాధితులు శనివారం బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ 2017 సంంవత్సరంలో అప్పటి గతి ట్రాన్స్‌పోర్ట్ అధినేత మహేం ద్రకుమార్ అగర్వాల్ తమ వద్ద మహేంద్ర ఇన్వెస్ట్‌మెంట్‌తో పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేశారని, డబ్బులు అడుగుతున్న ప్రతీసారి దాటవేస్తూ వస్తున్నాడని ఆరోపించారు. సుమారు 100 మంది వద్ద నుంచి 133 కోట్ల రూపాయల వరకు మహేంద్రకుమార్ అగర్వాల్ వసూలు చేసినట్లు తెలిపారు. తమ డబ్బులతో పెట్టుబడులు పెట్టి మంచి లాభాలు ఇప్పిస్తానని మభ్యపెట్టి మోసగించారని తెలిపారు. పలుమార్లు చర్చలకు పిలిచి చెక్కులు కూడా ఇచ్చారని ఆయా అకౌంట్లలో డబ్బులు లేకపోవడంతో అవి బౌన్స్ అయ్యాయని వివరించారు. ఈ ఘటనపై బంజారాహిల్స్ పోలీసులకు కూడా ఫిర్యాదు చేశామని బాధితులు సందీప్‌షా, రాజేష్‌కుమార్ తివారి తెలిపారు.తమకు న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

లాస్య నందిత గెలుపునకు కృషి చేయాలి : మర్రి రాజశేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితను భారీ మెజార్టీతో గెలిపించుకోవడమే ఏకైక ధ్యేయమని మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన ఆధ్వర్యంలో లాస్య నదిత క్యాంప్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సమావేశంలో మాజీ బోర్డు సభ్యులుతో పటు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ మేరకు రాజశేఖర్ రెడ మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల దీవెన లాస్య నందిత విజయం సాధిస్తారని, దివంగత ఎమ్మెల్యే సాయన్న బాటలో లాస్య నందిత కూడా ప్రజలందరికీ అందుబాటులో ఉంటున్నార న్నారు.కాగా ఈ సమావేశంలో ఎన్నికల్లో అనుసరించా ల్సిన వ్యూహాలపై చర్చించారు. క్షేత్రస్థాయిలో పర్యటనలను మరింత ముమ్మరంగా నిర్వహించాలని, ఇంటింటికీ తిరిగి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైఎస్ ప్రెసిడెంట్ జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, శ్యాంకుమార్, లోకనాథం, పలువురు సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తొలిపూజలు అందుకునే ఆది దేవుడు గణనాథుడు

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

ప్రతి శుభాకార్యంలోను తొలిపూజలు అందుకునే ఆది దేవుడు గణనాథుడు అని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా సనత్ నగర్ డివిజన్ పరిధిలోని లోధా అపార్ట్మెంట్, నెహ్రూ పార్క్, శ్యామలకుంట, ఆదిత్య నగర్, సుభాష్ నగర్, రవీందర్ నగర్ తదితర ప్రాంతాలలో కొలువుదీరిన వినాయక మండపాలను శుక్రవారం రాత్రి మంత్రి సందర్శించి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఆయా మండపాల వద్ద పూజల అనంతరం మంత్రిని నిర్వహకులు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే హైదరా బాద్ లో నిర్వహించే గణేష్ ఉత్సవాలకు ఎంతో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు ప్రభుత్వం అన్ని పండుగలు, ఉత్సవాల నిర్వహణ కోసం అవసరమైన ఏర్పాట్లను చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.విగ్రహాల శోభాయాత్ర, నిమజ్జనంకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా, ప్రశాంత వాతావ రణంలో నిర్వహించే విధంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి, పటేల్, పుట్ట శేఖర్, సరాఫ్ సంతోష్, భూపాల్ రెడ్డి, సురేష్ గౌడ్, రాజేష్ ముదిరాజ్, వేణుగోపాల్, సుబ్బారావు, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లంబాడీల చట్టబద్ధతపై బహిరంగ చర్చకు సిద్ధమా!

- గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎంపీ సోయం బాబు రావు, ఖానాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నేత హిడ్మా బొజ్జు తదితరులు పాల్గొని తెలంగాణ మాట్లాడరని, ఈ వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని శరత్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శని వారం మాట్లాడిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో ఇద్దరూ ఎక్కడ ఏ పార్టీ తరఫున రాబోయే ఎన్నికల్లో నిలబడ్డ వారిని చిత్తుచిత్తుగా ఒడగొట్టే కార్యక్రమం గిరిజన శక్తి, లంబాడి బిడ్డలు తీసుకుంటారని హెచ్చరించారు. అదేవిధంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఎంపీ సోయం బాబురావు పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి హిడ్మా బొజ్జు సస్పెండ్ చేయాలని లేదంటే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను లంబాడి ద్రోహి పార్టీగా ముద్ర వేసి రాబోయే ఎన్నికల్లో ఎక్కడ వారి అభ్యర్థులను నిలుచున్న చిత్తుచిత్తుగా ఓడిస్తామని కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీలను హెచ్చరించారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట జరిగిన విలేఖరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన బిడ్డల మధ్యన తమ రాజకీయ స్వలాభం కోసం మళ్లీ ఎన్నికలవేళ ఇలాంటి వ్యాఖ్యలు చేసి రెచ్చగొట్టే ప్ర యత్నం చేస్తున్నారు, ప్రజలందరూ కూడా గమనిస్తున్నారు ఇలాంటి చిల్లర రాజకీయాలు ఇప్పటికైనా మానకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని శరత్ నాయక్ హెచ్చరించారు. లంబాడీల చట్టబద్ధత గురించి బహిరంగ చర్చకు ఓయూ వేదికగా సిద్ధమా అని ఎంపీ సోయం బాబురావును, కాంగ్రెస్ నేత హిడ్మా బొజ్జును సవాల్‌కు విసిరారు. అనవసరమైన వ్యాఖ్యలు చేసి శాంతిభద్రతలకు భంగం కలిగే విధంగా మరొకసారి వ్యాఖ్యలు చేస్తే లంబాడి బిడ్డలు సహించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశోధక విద్యార్థి సుబ్బు నాయక్, గిరిజననేత రమేష్‌రాథోడ్,మేడ్చల్ మల్కాజిగిరిజిల్లా అధ్య క్షుడు నరేష్‌నాయక్, ఓయుఅధ్యక్షులు హనుమంతు నా యక్, సికింద్రాబాద్‌నియోజకవర్గ అధ్యక్షులు గణేష్ నాయక్, శ్రీనివాస్‌నాయక్, మహేష్,బంతిలాల్, చరణ్ , పాల్గొన్నారు.

ఘనంగా వినాయకుడికి పూజలు



నవతెలంగాణ-బేగంపేట

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వెస్ట్ మారేడపల్లిలోని ఎల్ఐసీ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అధ్యక్షులు దుబ్బాక కిషన్ రావు, జనరల్ సెక్రెటరీ కపాడి కోశాధికారి నందయ్య, రవి, నందల్, గుప్తా మనోజ్, నాగభూషణం,దుబ్బాకసాయికిరణ్, సాయి సంతోష్ పూజలు నిర్వహించారు.

వినాయక నిమజ్జన వేడుకలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఈస్ట్ మారేడపల్లి కింబో కిడ్స్ పాఠశాలలో శనివారం గణపతి నిమర్జనం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ కొంతం దీపిక ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పాఠశాల చిన్నారులతో గణేశుడికి పూజలు చేయించి ఉట్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.



వినాయక నవరాత్రులను పురస్కరించుకుని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఖైరతాబాద్ నియోజకవర్గం బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 13 గాంధీపురా బస్తీలో వినాయక మండపంలో విగ్నేశ్వర స్వామివారికి పూజలు నిర్వహించారు.అనంతరంస్వామివారి ఆశీస్సులు తీసుకొని అన్నదానంలో పాల్గొన్నారు.
-నవతెలంగాణ-బంజారాహిల్స్



గణపతి నవరత్న ఉత్సవాలు భాగంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రామ్ గోపాల్పేట్ డివిజన్ కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.
నవతెలంగాణ-బేగంపట

ఘనంగా ఎమ్మెల్యే చందర్ పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-ఓయూ

ఉద్యమాల పోరుగడ్డ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట శనివారం బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి క్యాదాసి రవి కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు,రామగుండం నియోకవర్గ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జన్మదినం సం దర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం మొక్క నాటారు. రవికుమార్ మాట్లాడుతూ కేసిఆర్ సారధ్యంలో కోరుకంటి చందర్ నాయకత్వంలో రామగుండం నియోకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, అను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించే నాయకుణ్ణి రామగుండం ప్రజలు మరొకసారి గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక మంలో బీఆర్ఎస్వీ నాయకులు రాము యాదవ్,విజయ్,శివ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ముగిసిన ఓయూ సీఎఫ్ఆర్డీ రీసెర్చ్ బేస్డ్ పెడగోగికల్ వర్క్‌షాప్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని సెంట్రల్ ఫెసిలిటీస్ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (సిఎఫ్ఆర్‌డి)లో లైఫ్‌సైన్స్ ఉపాధ్యాయుల కోసం పరిశోధన ఆధారిత బోధనా సాధనాలు అనే అంశంపై గత మూడు రోజుల వర్క్‌షాప్ శనివారం విజ యవంతంగా ముగిసింది. ప్రముఖ మోటివేషనల్ వక్త మరియు సినీ నటుడు, కెవి ప్రదీప్ మాట్లాడుతూ 'స్కినేజర్స్' అయిన నేటి విద్యార్థులను ఉపాధ్యాయులు, వారి ఇష్టాలు మరియు ప్రాధాన్యతలను స్వీకరించడం ద్వారా సమతుల్య మార్గంలో ఎలా తీర్చిదిద్దాలో వివరించారు. ఓయూ లోని సైకాలజీ విభాగంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ పి స్వాతి, విద్యార్థిని మెరుగైన అభ్యాసకుడిగా ఎదగడానికి సహాయపడే బోధనా వ్యూహాలలో భావోద్వేగ మేధస్సు, తాదాత్మ్యం ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్య అతిథిగా, హైదరాబాద్‌లోని ఐసీఎంఆర్-ఎన్ఐఎన్ సైంటిస్ట్, గ్రూప్ లీడర్ అయిన డాక్టర్ కె రాజేందర్ రావు, గ్రామంలోని పాఠశాల రోజుల నుండి తన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అక్కడ వర్క్యుషాప్ ప్రాముఖ్యతను ఆయన వివరించారు. అయిన నిర్వాహకులను అభినంది ంచారు. సెషన్‌కు గౌరవ అతిథిగా సైన్సు కళశాల ప్రిన్సిపాల్ ప్రొ. బి వీరయ్య మాట్లాడుతూ. యుసిఎస్, ఒయు, పరిశోధన ఆధారిత బోధనలో ఉపాధ్యాయుల అంకితభావం ప్రాముఖ్యతను వివరించారు. సిఎఫ్ఆర్డీ, ఓయూ కన్వీనం, డైరెక్టర్ ప్రొ. సందీప్త బూర్గుల వర్క్‌షాప్ ప్రొసీడింగ్‌లను వివరించారు. ఓయూలోని మైక్రోబయాలజీ విభాగంలో వర్క్‌షాప్ కోఆర్డినేటర్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్ డాక్టర్ హమీదా బీ అధ్యక్షత వహించి, సైన్స్ సబ్జెక్టుకే పరిమితం కాకుండా ఉపాధ్యాయులందరికీ ఇటువంటి వర్క్‌షాప్‌ల ప్రాముఖ్యతను తెలిపారు.

జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎంపికైన ఉస్మానియా విద్యార్థులు



నవతెలంగాణ-ఓయూ

తాజాగా విడుదలైన జూనియర్ సివిల్ జడ్జి ఫలితాలు ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. అందులో తొలి ప్రయత్నం లోనే దీక్ష, నిరోష, ఫరీహా, తరని విజయం సాధించారు. తొలుత బిటెక్ చేసిన వీరు, లాసెట్ లో ఉన్నత ర్యాంకు సాధించి ఉస్మానియాలో ఎల్.ఎల్.బి,ఎల్. ఎల్.ఎంలో పూర్తి చేశారు. కళాశాలలో కూడా వీరు గోల్డ్ మెడల్ కోసం తీవ్రంగా పోటీపడేవారని సహ విద్యార్థులు తెలిపారు.వీరితో పాటుగా సుమలత అనే విద్యార్థిని ఆంధ్రప్రదేశ్ జూనియర్ సివిల్ జడ్జి గా ఎంపికయ్యారు. వీరిని ఓయూ లా కళాశాల ప్రిన్సిపాల్ డా.రాధిక యాదవ్, డీన్ ప్రొ.విజయ లక్ష్మి, హెడ్ ప్రొ.వెంకటేశ్వర్లు తదితర ప్రొఫెసర్లు న్యాయ కళాశాల విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

దేశ ఔన్నత్యాన్ని కోరుకుంటున్నాం

- భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ సంజయ్ అగర్వాల్



నవ తెలంగాణ-బంజారాహిల్స్

దేశ ఔన్నత్యాన్ని కోరుకునే పార్టీలు అరుదుగా ఉన్నాయని ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కులను కాలరాసే విధానం సమసిపోవాలన్నదే తమ లక్ష్యమని వ్యవస్థాపకులు అధ్యక్షులు సంజయ్ అగర్వాల్ అన్నారు. భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం లక్డీకపూల్‌లో జాతీయ స్పోక్ పర్సన్ ఆర్‌కెఎం, రాజుతో కలిసి మాట్లాడారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన దేశంలో ప్రజలు నాయకులనూ తమ పనుల నిమిత్తం కలవడానికి పడిగాపులు కాసే దుస్థితికి తీసుకొచ్చారని విమర్శించారు. డయిల్-200 ద్వారా ఏ విధమైన సమస్యనైనా నివాసనికి వెళ్లి పరిష్కారం చేసి అక్కడే అక్నాలెడ్జ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల సంక్షేమంతో పాటు వారి హక్కులను హరించే పనులు చేయవద్దని అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు. అన్న వర్గాల,జాతుల, సంఘ, కులాల న్యాయమైన డిమాండ్లనూ నెరవేర్చడానికి కృషి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని 31 మంది లిస్టును ప్రకటించిన ఆ పార్టీ అధినేత త్వరలోనే 119 నియోజకవర్గాల లిస్టు సైతం ప్రకటిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 31 నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులు పార్టీ ఇన్చార్జి రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

సదరం సర్టిఫికెట్ల జారీలో జాప్యం లేకుండా అర్హులకు సకాలంలో అందించాలి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ- సిటీబ్యూరో

సదరంసర్టిఫికేట్ల జారీలో జాప్యం లేకుండా అర్హులకు సకాలంలో సర్టిఫికేట్లను అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, సదరం క్యాంపులు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలనిహైదరాబాదులో వారానికి 6క్యాంపులు నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లాలోని అన్ని ప్రభుత్వ బోధన ఆసుపత్రుల సూపరింటెండెంట్ విద్యాధికారులు,ల తో నిర్వహించిన జిల్లా మెడికల్ బోర్డు సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సదరం సర్టిఫికెట్లు క్యాంపులు నిర్వహించిన 48 గంటల్లో డాక్టర్లు సంతకాలు చేసి ఆన్లైన్లో విధిగా అప్లోడ్ చేయాలని దీనికి సంబంధిత ఆస్పత్రి సూపరి టెండెంట్ బాధ్యత తీసుకోవాలని అన్నారు. అప్పిలేట్ అథారిటీ కేసులు ఉంటే వెంటనే సంబంధిత దరఖాస్తులను కలెక్టర్ కార్యాల యమునకు పంపాలని ఇప్పుడు నడుస్తున్న 6సదరం క్యాంపులకు అదనంగా మరో 2గోల్కొండ, నాంపల్లి హాస్పి టల్‌లలో అక్టోబర్2 తర్వాత నుంచి క్యాంప్స్ నిర్వహిం చాలని దీనివలన 320 మందిని పరీక్షలు చేసి సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆదేశించారు. జిల్లా ఆస్పత్రి , ఏరియా ఆస్పత్రులలో క్యాంపులు నిర్వహించే రోజున న్యూరో ఫిజీ షియన్‌ను డిప్యూట్ చేయాలని డిసిహెచ్ఎస్ ను ఆదేశిం చారు. సదరం జరిగే ఆసుపత్రులలో వారి ఆసుపత్రి అభి వృద్ధి నిధి నుండి కావలసిన కంప్యూటర్ , ఇతర యంత్ర సామాగ్రిని కొనుగోలు చేయాలని సూచించారు. ఐఎం హెచ్ లో మానసిక చికిత్స వైద్యులను క్యాంపు నిర్వహించే రోజు తీసుకోవడానికి అర్హులైన వారిని చూపించాల్సిందిగా ఐఎంహెచ్ సూపరిడెంట్ , డిఆర్ఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటాచారి, జిల్లాలోని అన్ని ప్రభుత్వ, బోధనా ఆ సుపత్రుల పాలనా అధికారు లు,జిల్లా వైద్యాధికారి వెంకటి, డిసిసి హెచ్ సునీత, సూపరిడెంట్ రాములు పాల్గొన్నారు.

నవతెలంగాణ

హైదరాబాద్

HMDA

ఆదివారం | సెప్టెంబర్ 24, 2023 | www.navatelangana.com

25న ప్రజావాణి రద్దు

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ సోమవారం (ఈనెల 25వ తేదీన) తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్టు మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే రోజున జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు ఎన్నికల కమిషన్ వీడియో కాన్ఫరెన్స్, వివిధ సమావేశాలు ఉన్నందున, అధికారులందరూ అందులో పాల్గొననున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. ప్రజలు దూర ప్రాంతాల నుంచి ప్రజావాణికి తరలి రావద్దని, ఇందుకు జిల్లా ప్రజలకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

సూరజ్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ సూరజ్ నగర్ రోడ్డు నంబర్ 1 లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మంత్రి చామకుర మల్లా రెడ్డి ప్రారంభిస్తారని డివిజన్ పార్టీ ఇంచార్జి సిగురు రేణు రవికుమార్ ముదిరాజ్‌ఒక ప్రకటనలో తెలిపారు.15 వ డివిజన్ పరిధిలో వివిధ కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి వివరించడానికి చక్కటి అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ బుచ్చి రెడ్డి,డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి,ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, డివిజన్ ఇన్‌చార్జిలు,వివిధ కాలనీ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొంటారని ఆమె తెలిపారు. మంత్రి పర్యటనను జయప్రదం చేసేందుకు పెద్దఎత్తున కాలనీల వాసులు పాల్గొనాలని ఆమె కోరారు.

సెప్టెంబర్ 26న చలో హైదరాబాద్

- సీఐటీయూ నగర సహాయ కార్యదర్శి టి.మహేందర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

అంగన్వాడీలు వారి డిమాండ్ల పరిష్కారం కోసం 11వ తేదీ నుంచి సమ్మె చేస్తా ఉంటే ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని సీఐటీయూ హైదరాబాద్ నగర సహాయ కార్యదర్శి పి మహేందర్ అన్నారు. ఈనెల 25వ తేదీ లోపు ప్రభుత్వం స్పందించకపోతే 26వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడి ఉద్యోగులు వారి డిమాండ్ల పరిష్కారం చేయాలని రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా హైదరాబాద్‌లో నిరసన ర్యాలీ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నగర సహాయ కార్యదర్శి పి మహేందర్ మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులు అడుగుతున్నది గొంతెమ్మ కోరికలు ఏమీ కాదని, ప్రభుత్వం చెప్పిన కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతున్నారని అన్నారు. దాదాపు 50 సంవత్సరాలు పనిచేసి రిటైర్మెంట్ అయ్యేటప్పుడు వట్టి చేతులతో ఇంటికి పోవాల్సిన దుర్మార్గమైన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని సంవత్సరాలు పనిచేసినా కాబట్టి శేష జీవితాన్ని గడపడానికి సుప్రీంకోర్టు చెప్పినట్టుగా వారి జీవితంలో సగం గ్రాడ్యుటీ కోరటంలో తప్పేముందని ప్రశ్నించారు. మంత్రి మాట్లాడుతూ 13, 500 వేతనం ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని.. అంతకంటే ఎక్కువ వేతనాలు ఇస్తున్న అస్సాం, కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గురించి ఎందుకు చెప్పటం లేదని ప్రశ్నించారు. మంత్రి అంగన్వాడి ఉద్యోగులకు పక్క రాష్ట్రాల ఇస్తున్న బెనిఫిట్స్ గురించి కూడా మాట్లాడితే బాగుండేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న దాదాపు 70 వేల మంది అంగన్వాడి ఉద్యోగుల జీవితాలను దృష్టిలో పెట్టుకొని సమ్మెలో ఉన్న యూనియన్లను పిలిచి చర్చలు జరిపి పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సెప్టెంబర్ 26న చలో హైదరాబాద్ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు ఈశ్వరి, నరసమ్మ , కులుసుం, స్వప్న, నవీన కరుణ తదితరులు పాల్గొన్నారు

ఎస్టీపీలను ట్రయల్ రన్‌కు సిద్ధం చేయండి

- అధికారులను ఆదేశించిన ఎండీ దానకిశోర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తుది దశలో ఉన్న ఎస్టీపీలను ట్రయల్ రన్ కోసం సిద్ధం చేయాలని జలమండలి ఎండీ దానకిశోర్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ఫతే నగర్, పెద్ద చెరువు, నల్ల చెరువు ఎస్టీపీలను సందర్శించారు. తొలుత ఫతే నగర్ ఎస్టీపీకి వెళ్లిన ఆయన అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఎస్టీపీ నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. మిగిలిన సివిల్ పనులు పూర్తి చేసి, యంత్రాల బిగింపు ప్రక్రియలో వేగం పెంచాలని సూచించారు. అనంతరం పెద్ద చెరువు, నల్ల చెరువు ఎస్టీపీలను సైతం సందర్శించారు. ఈ రెండు ఎస్టీపీల ప్రాంగణాల్లో అంతర్గత రహదారులు, సుందరీకరణ, పెయింటింగ్ పనులు స్థితి గతుల్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిపోయిన ఇతర చిన్న చిన్న పనుల్ని సాధ్యమైనంత తొందరగా పూర్తి చేసి ఈ నెలాఖరుకల్లా ట్రయల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, ఎస్టీపీ సీజీఎంలు రఘు, సుజాత, జీఎంలు, ఇతర అధికారులు నిర్మాణ సంస్థల ఉన్నత స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



- కార్పొరేటర్ బనాల గీత

నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లోని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు కార్పొరేటర్ బనాల గీత అన్నారు. మల్లికార్జున్ నగర్ రోడ్డు నెంబర్ 3లో మంచినీటి పైపు లైన్, సీవరేజ్ పైప్‌లైన్ పనులు వెంటనే పూర్తి చేసి రోడ్డు వేయాలని ఉద్దేశంతో రోడ్డు పనులు జాప్యం జరగడంతో జీహెచ్ఎంసీ డీఈ నిఖిల్ రెడ్డి, ఏఈ రాజ్ కుమార్, జలమండలి డీజీఎం మేనేజర్ రజినీకాంత్ రెడ్డి, మేనేజర్ సత్యనారాయణలతో కలిసి కార్పొరేటర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులు సమన్వయంతో పనిచేసి రోడ్డును వెంటనే వేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ నాయకులు పనులు వద్దకు వచ్చి ఫోటోలు దిగటం, పని జాప్యం జరుగుతుందని ప్రగల్భాలు పలకడం మానుకోవాలని హెచ్చరించారు. కేవలం రెండు ఫోటోలు, వార్తల కోసం చౌకబార్ రాజకీయాలు మానుకోవాలన్నారు. మీలాంటి నాయకుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్న సంగతి గ్రహిస్తే మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకుండా జగన్, బింగి శ్రీనివాస, అశోక్ చారి, సుందర్, శ్రీకాంత్,బాలు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



హెచ్ఎస్‌డబ్ల్యూ-5జీతో మహిళలకు ఉపాధి అవకాశాలు

- సినీనటి శ్రీయా సరన్
- అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ ఎంబ్రాయిడరీ మెషీన్ ప్రారంభం

నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళా ఉపాధి అవకాశాలను పెంచేందుకు హెచ్ఎస్ డబ్ల్యూ ఎంబ్రాయిడరీ మెషిన్ ఉపయోగకరంగా ఉంటుంది అని సినీనటి శ్రియా సరన్ అన్నారు. గచ్చిబౌలిలోని మెరిడెన్ హోటల్ హెచ్ఎస్‌డబ్ల్యూ-5జీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ ఎంబ్రాయిడరీ మెషిన్‌ను ఆమె ముఖ్య అతిథిగా హాజరై మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధితో ఎదగాలన్నారు. మరింత మందికి ఉపాధి కల్పించేందుకు ఈ ఎంబ్రాయిడరీ మెషిన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈహెచ్ఎస్‌డబ్ల్యూ ఎంబ్రాయిడరీ మెషిన్ 8 దేశాలు, 22 రాష్ట్రాల్లోని మహిళలకు అందుబాటులోకి తీసుకువస్తున్నట్టు సీఈఓ తపన కపాడియా తెలిపారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో రూపొందించిన ఈ మెషిన్ ద్వారా మగువలు మెచ్చే సరికొత్త డిజైన్లు నచ్చే విధంగా డిజైన్ చేసుకునే విధంగా ఈ మిషన్ రూపొందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు సుదీర్, రాగని, వై.విజయమ్మ, గిరేషన్, కంపెనీ డీలర్స్ పాల్గొన్నారు.

సెంచురీ ఆస్పత్రిలో ఉచిత ఈఎన్‌టీ శిబిరం

- ప్రపంచ బధిరుల దినోత్సవం సందర్భంగా నిర్వహణ
- ముఖ్య అతిథులుగా 'నచ్చినవాడు' సినిమా హీరో, హీరోయిన్లు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రపంచ బధిరుల దినోత్సవం సందర్భంగా నగరంలోని ప్రధాన ఆస్పత్రుల్లో ఒకటైన సెంచురీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత ఈఎన్‌టీ శిబిరం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా 'నచ్చినవాడు' సినిమా హీరో లక్ష్మణ్ చిన్నా, హీరోయిన్లు కావ్యా రమేష్, ప్రేరణా భట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సెంచురీ ఆస్పత్రికి చెందిన ఈఎన్‌టీ వైద్య నిపుణుడు డాక్టర్ చైతన్య మాట్లాడుతూ "పుట్టినప్పటి నుంచే పిల్లలకు శబ్దాలు సరిగా వినపడుతున్నాయా లేదా అన్న విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాలి. సాధారణంగా చిన్న పిల్లలు శబ్దం ఎటువైపు నుంచి వినపడితే అటువైపు తల, కండ్లు, తిప్పుతారు. అలా తిప్పడాన్ని బట్టే వారి వినికిడి శక్తి ఎంత ఉందన్న దాన్ని తల్లిదండ్రులు అంచనా వేయగలగాలి. ఒకవేళ పిల్లలు ఎలాంటి శబ్దాలకూ స్పందించకపోతే వెంటనే వీలైనంత త్వరగా వాళ్లను ఈఎన్‌టీ వైద్యనిపుణుల వద్దకు తీసుకెళ్లి పరీక్షలు చేయించాలి. బంజారాహిల్స్‌లోని సెంచురీ ఆస్పత్రిలో చెవికి సంబంధించిన అన్ని రకాల పరీక్షలు ఉన్నాయి. ఇక్కడ వారికి తగిన పరీక్షలు చేసి, వారి వినికిడి శక్తిని అంచనా వేసి, అవసరమైతే శస్త్రచికిత్సలు కూడా చేస్తాం. వినికిడి శక్తి మెరుగుపడితేనే వాళ్లకు త్వరగా మాటలు, భాష వస్తాయి. అప్పుడే కమ్యూనికేషన్ కూడా అభివద్ధి చెందుతుంది. ఇక్కడ ఆస్పత్రిలో అన్ని వయసుల వారికి వినికిడి శక్తికి సంబంధించిన పరీక్షలు చేస్తాం" అని చెప్పారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ "ప్రతిరోజూ మనకు మాట్లాడటంతో పాటు వినడం కూడా చాలా ముఖ్యం. వింటేనే దాని గురించి మనం బాగా ఆలోచించగలం. మన శరీరంలో అన్ని భాగాలూ ముఖ్యమే. అలాగే చెవి కూడా చాలా ముఖ్యం. అది సరిగా పని చేస్తోందో లేదో చిన్నతనం నుంచి పెద్ద వయసు వచ్చే వరకూ ప్రతి సందర్భంలోనూ చెక్ చేసుకోవాలి. మనకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ముందుగా గూగుల్‌లో వెతకడం కాకుండా.. ఏ సమస్య వస్తే దానికి సంబంధించిన వైద్యుడి వద్దకు వెళ్లి తగిన పరీక్షలు చేయించుకుని నిర్ధారించుకోవడం ముఖ్యం" అని వివరించారు. "నచ్చినవాడు" సినిమా హీరో లక్ష్మణ్ చిన్నా, హీరోయిన్లు కావ్యా రమేష్, ప్రేరణా భట్ కూడా నిత్యజీవితంలో వినికిడి శక్తికి ఉండే ప్రాధాన్యం గురించి వివరించారు. అవతలివారు చెప్పే మాటలు సరిగా వినిపించుకోలేకపోతే అది చాలా సమస్యలకు దారితీస్తుందని, అందువల్ల ఏ వయసు వారైనా తమకు సరిగా వినిపిస్తోందో లేదో అన్న విషయాన్ని సరిచూసుకుని, అవసరమైతే తగిన వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.



విద్యానగర్‌లో డెమోన్షియాపై అవగాహన ర్యాలీ

నవతెలంగాణ-కల్చరల్

వయోధికులలో సాధారణంగా వ్యాధి కాని వ్యాధి అనారోగ్య సమస్య డిమోన్షియా. మతి మరుపు. ఈ సమస్య పై అవగాహన కల్గించేందుకు శనివారం విద్యా నగర్ వీధుల్లో క్షేత్ర వృద్ధుల చేయూత సంస్థ అల్జీమర్స్ డెమోన్షియా ఖజీ గూడ దేమోన్షియా ఇండియన్ అల్లేయన్స్ సేవా సంస్థ,హెరిటేజ్ ఫౌండేషన్ హైదరాబాద్, రీజినల్ రిసోర్స్ ట్రైనింగ్ మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ సహకారంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. క్షేత్ర ఫౌండేషన్ స్థాపకురాలు పవిత్రా గంగాధరన్ హైదరాబాద్ సీనియర్ సిటీజెన్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గురజాడ శోభా పెరిందేవి నిర్వాహించగా దుర్గాబాయి దేశముఖ నర్సింగ్ ఫిజియో తెరఫీ కళాశాల విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. మతి మరుపు సమస్య పెద్దలలో చాప కింద నీరులా వ్యాప్తి చెందుతోందని 1.7 కోట్ల మంది దేశం లో ఈ సమస్యతో బాధ పడుతున్నారని వారు తెలిపారు. ఈ సమస్య ఉన్న వారు 8585990990 లో సంప్రదించవచ్చని అన్నారు

26న అభినందన అక్కినేని ఆదర్శ దంపతుల పురస్కారాలు

నవతెలంగాణ-కల్చరల్

ఈ నెల 26 న విఖ్యాత నటుడు అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి పురస్కరించుకొని శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై అభినందన అక్కి నేని పేరిట ఆదర్శ దంప తులకు పురస్కార ప్రదా నోత్సవం చేస్తున్నట్లు అభినం దన సంస్థ నిర్వాహకురాలు భవాని అధ్యక్షురాలు వసుం ధర దేవి, గౌరవ అధ్యక్షు రాలు డాక్టర్ కె.వీ. కృష్ణకు మారి తెలిపారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహా దారు డాక్టర్ కె.వీ.రమణ పాల్గొని పురస్కారాలు నటు లు తనికెళ్ల భరణి దంప తులకు, ఎల్. బీ.శ్రీరామ్ దంపతులకు,ప్రదీప్ దంపతులకు బహుకరిస్తారు సినీ కవి జొన్నవిత్తుల అధ్యక్షత వహించే సభలో తిరుమల గ్రూపు చైర్మన్ నంగునూరి చంద్ర శేఖర్, సీల్ వెల్ కార్పొరేషన్ చైర్మన్ బండారు సుబ్బారావు తదితరులు పాల్గొంటారు మిత్రా శశికళ,సురేఖ ల సినీ గానవిభావరి ఉంటుంది

'ఆశా వర్కర్ల పారితోషకాలను రూ. 18 వేలకు పెంచాలి'



నవతెలంగాణ - ధూల్ పేట్

ఆశ వర్కర్ల పారితోషకాలను రూ. 18 వేలకు పెంచి, ఫిక్స్ వేతనాన్ని నిర్ణయించాలని సీఐటీయు సౌత్ జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎం శ్రావణ్ కుమార్, ఎం మీనాలు డిమాండ్ చేశారు. సీఐటీయు సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి వైద్యాధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నగరంలో సుమారు 1800 మంది పైగా ఆశ వర్కర్లు పనిచేస్తున్నారని.. వారంతా వెనుకబడిన బడుగు బలహీనవర్గాల కు చెందిన వారిని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పనిని రికార్డులు రాయడం, ఆన్‌లైన్, సర్వేలు చేయడం బీపి, షుగర్ల వంటి వాటిని కూడా చేస్తూ పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అన్ని పనులు చేయించుకుంటున్న ఆశాలకు కనీస వేతనాలు, ఫిక్స్ వేతనం అమలు చేయాలని, వారి సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పిఎఫ్, హెల్త్ కార్డులను అమలు చేయాలన్నారు. ప్రమాద బీమా రూ. ఐదు లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 5 లక్షలు ఇవ్వాలన్నారు. ఏఎన్ఎం, జీఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్ల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలపై సెప్టెంబర్ 25న జరిగే సమ్మెను ఆశాలందరూ పెద్దతన పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రామంతపూర్ ఇంద్ర నగర్ లో యువకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు గణనాథుడికి పూజ నిర్వహించారు. నవతెలంగాణ-ఉప్పల్

27న అక్కినేని శ్రుతి లయ టీ.వీ.నటులకు అవార్డులు

నవతెలంగాణ-కల్చరల్

ఈ నెల 27 న రవీంద్ర భారతి ప్రధాన మందిరం లో విఖ్యాత నటుడు అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి ని పురస్కరించుకొని ఆయన పేరిట ఏర్పాటు చేసిన అవార్డ్సను టీ.వీ రంగం లో పేరు పొందిన నటీనటులకు అందజేస్తామని సీల్ వెల్ కార్పొరేషన్ అధినేత బండారు సుబ్బారావు శ్రుతి లయ ఆర్ట్స్ అకాడమీ కార్యదర్శి ఆమని తెలిపారు. భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొనగా నటులు మురళి మోహన్, పోలీస్ హూసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దామోదర్ గుప్తా సంఘ సేవకులు తాటికొండ పట్టాభి, అనూహ్య రెడ్డి,వై.విజయ కుమార్, కళ పత్రిక రఫీ, కుసుమ బోగ రాజు ఎస్‌రామచందర్ తదితరులు పాల్గొంటారు. అవార్డ్స్ అందుకొనే వారిలో అశోక్ కుమార్, కాదంబరి కిరణ్ కుమార్,వినోద్ బాల ,సమీర్,రూపదేవి, శ్రుతి, సన,శిల్ప, ఢిల్లీ రాజ్శేరి, రవి కిరణ్,వైభవ్ సూర్య రామ కృష్ణ వున్నారు. కార్యక్రమానికి తొలుత అక్కినేని శత చిత్రాలలోని పాటలను ఆమని, సుభాష్, మిత్ర, శ్రీనివాస్ రాజన్,కల్యాణి తదితరులు ఆలపిస్తారు

12

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

ఆదివారం | సెప్టెంబర్ 24, 2023 | www.navatelangana.com

గణనాథునికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పూజలు

నవతెలంగాణ-అంబర్‌పేట



కాచిగూడ డివిజన్ పరిధిలోని బర్కత్ పురలో ఏర్పాటు చేసిన గణనాథునికి అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతి, సహనం, ఐకమత్యం, మతసామరస్యానికి ప్రతీకగా మనం వినాయక వేడుకలు జరుపుకుంటామన్నారు.అనంతరం తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దిడ్డి రాంబాబు, సీనియర్ నాయకులు డాక్టర్ ఓం ప్రకాష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఎర్ర భీష్మ దేవ్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, దాత్రిక్ నాగేందర్ బాబ్జి, బబ్లు సింగ్, బాబు, అంటో, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



ఐదవ రోజు వినాయక చవితి పూజ కార్యక్రమంలో భాగంగా వెంకటాద్రి హైట్స్ లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న అపార్ట్మెంట్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలినేని రామ్మోహన్ రావు, రాజ్ కుమార్, రాము, ప్రశాంత్ రెడ్డి, పాల్గొన్నారు.

-నవతెలంగాణ-అంబర్‌పేట

టీఎస్‌పీఎస్సీని వెంటనే రద్దు చేయాలి

- బీజేవైఎం ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-అంబర్‌పేట

కేసీఆర్ ప్రభుత్వ అసమర్థ ప్రజాపాలన, సరైన నిర్ణయాలు తీసుకోవడంలో వైఫల్యం కారణంగా.. వరుసగా రెండోసారి రాష్ట్రంలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు రద్దుకావడం ప్రభుత్వం, టీఎస్పీఎస్సీ చేతగానితనానికి నిదర్శనం అని బీజేవైఎం హైదరాబాద్ సిటీ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న 4 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలను అన్యాయం చేసిందని మద్యం టెండర్లపై ఉన్న ధ్యాస విద్యార్థుల జీవితాలను వెలుగులు నింపే ఉద్యోగ నోటిఫికేషన్లపై ముఖ్యమంత్రికి లేదని రుజువైందని ఆయన అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో..నీళ్ల,నిధుల విషయంలో ఎలాగూ దగాపడుతున్నాం.ఇప్పుడు నియామకాల విషయంలో నూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం నిరుద్యోగులకు శాపంగా మారిందన్నా రు. ఇటీవలే జరిగిన పేపర్ లీక్ ఘటన ఈ సందర్భంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో.. రాష్ట్ర ప్రభుత్వం కాస్తయినా జాగ్రత్తగా వ్యవహరిస్తోందనుకుంటే.. మళ్లీ అదే అసమర్థత, అదే నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది.గ్రూప్-1పరీక్షలో అక్రమాలను అరికట్టేందుకు దరఖాస్తుదారుల బయోమెట్రిక్ తీసుకోవడం తప్పనిసరి అంటూ నియామక నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ.. ఆ తర్వాత బయోమెట్రిక్ తప్పనిసరి కాదంటూ వ్యవహరించడం..యువతకు న్యాయబద్ధంగా ఉద్యోగాలు కల్పించే విషయంలో బీఆర్ఎస్ సర్కారు ఆలోచన సరళిని స్పష్టంచేస్తోందన్నారు. దరఖాస్తులు మొదలుకుని ప్రతి అంశంలోనూ నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతోందని, ఓఎంఆర్ షీట్‌పై ఫొటోలు లేకపోవడం, బయోమెట్రిక్ స్క్రీనింగ్‌ను తొలగించడం ద్వారా పరీక్షల్లో అక్రమాలకు ఆస్కారం కల్పించినట్లయిందన్నారు. ఇలా గ్రూప్-1 పరీక్షల నిర్వహణ విషయంలో సర్కారు నిర్లక్ష్యాన్ని కొందరు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లడంతో.. పరీక్షలను రద్దుచేయడం మినహా న్యాయస్థానం ముందు వేరే అవకాశమే లేకుండా పోయిందన్నారు. టీఎస్పీఎస్సీ ఛైర్మన్‌ను వెంటనే తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు అందరినీ కూడగట్టి బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం.. రెండోసారి గ్రూప్-1

ప్రిలిమ్స్ పరీక్ష రద్దు

- నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కమల్ సురేష్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

దేశంలోనే ఎక్కడ లేని విధంగా రాష్ట్రం పేపర్ లీకులతో, పరీక్షల రద్దులతో మొదటి స్థానంలో నిలిచిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని, గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రెండోసారి రద్దు కావడం ప్రభుత్వం నిరుద్యోగులు మీద ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతుందని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కమల్ సురేష్ మండిపడ్డారు. వారు మాట్లాడుతూ గతంలో టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1, ఇతర ప్రశ్నపత్రాలను కూరగాయల మార్కెట్లో బెండకాయలు బీరకాయలు టమాటాలు అమ్ముకున్న తీరుగా ప్రశ్నాపత్రాలను అమ్ముకొని లక్షలాదిమంది నిరుద్యోగుల జీవితాలను రోడ్డున పడేసిన ప్రభుత్వం పైన చేసిన అనేక ఉద్యమాల కారణంగా పరీక్షలను రద్దుచేసి నిర్వహించిన రీ ఎగ్జామ్‌లో కూడా సరైన చర్యలు పాటించకుండా ఇష్టాను సారంగా గ్రూప్-1ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించి రెండోసారి కూడా పరీక్ష రద్దుకి కారణమైందని ఆగ్రహం వ్యక్తం చేశా రు. రెండోసారి నిర్వహించిన గ్రూప్-1ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణలో బయోమెట్రిక్ వివరాలు, హాల్ టికెట్ నెంబర్ లేకుండా ఓఎంఆర్‌షీట్ ఇచ్చి అసైంటిఫిక్‌గా పరీక్ష నిర్వహించడం కారణంగా పలువురు అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో రెండోసారి గ్రూప్-1 పరీక్ష రద్దు చేయడం జరిగింది.ఈ ప్రభుత్వానికి ఉద్యోగాలు భర్తీ చేయాలనే ఉద్దేశం లేదని ఎలక్షన్లు దగ్గరకొస్తున్నాయనే కారణంతో ఓటు బ్యాంకు కోసం అడప, తడప నోటిఫికేషన్లు ఇస్తూ పేపర్ లీకేజీలతో కుట్రపూరితంగా నిరుద్యోగుల జీవితాలను రోడ్డుకి ఇడుస్తున్నారని మండిపడ్డారు. దీనిలో భాగంగా పేపర్లు అమ్ముకోవడానికి ప్రయత్నించడం, ప్రశ్నపత్రాల్లో తప్పులు దొర్లే విధంగా వ్యవహరించడం ఏదో ఒక రకంగా కోర్టు ద్వారా పరీక్షను రద్దు చేయించి ఉద్యోగాల భర్తీని ఆపడం కోసం చేస్తున్న కుట్ర మరోసారి తేటతెల్లమైందన్నారు. నిరుద్యోగుల ఆశల పైన నీళ్లు చల్లుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం అనైతికంగా నిరుద్యోగుల పట్ల శాపంగా మారిందని అన్నారు. గతంలో ఏబీవీపీ టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీకి కారణమైన నిర్లక్ష్య ప్రభుత్వం పైన అనేక ఉద్యమాలు చేసి టీఎస్పీ ఎస్సీని ప్రక్షాళన చేయాలని, పేపర్ లీకేజీకి కారణమైన టీఎస్పీఎస్సీ సెక్రటరీ, ఛైర్మన్‌లను తొలగించి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకుండా మరొకసారి టీఎస్పీఎస్సీతో కుమ్మక్కై కుట్రపూరితంగా రెండోసారి పరీక్ష రద్దు కావడానికి కారణమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేపరు లీకులతో పరీక్ష రద్దులతో తొమ్మిదేళ్లుగా నియామకాలను తుంగలోకి తొక్కుతూ లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిన రాష్ట్ర ప్రభుత్వానికి ఇక పరిపాలించే నైతిక బాధ్యత లేదని హెచ్చరించారు. వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి దీని పట్ల స్పందించి తప్పిదాలు ఉన్నాయని గ్రూప్-1 పరీక్షలు ఏ విధంగా అయితే రద్దు చేశారో ఆ తప్పిదాలకు కారణమైన టీఎస్పీఎస్సీ నీ ప్రక్షాళన చేసి ఛైర్మన్ ,సెక్రటరీ తొలగించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బహిర్గతంగా క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. లేనిపక్షంలో రానున్న ఎలక్షన్‌లో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు గల్లంతు చేపించి రాజకీయంగా సమాధి కట్టడానికి ఏబీవీపీ కంకణం కట్టుకుందని హెచ్చరించారు.

శాస్త్రీయ నమూనాలను అద్భుతంగా ప్రదర్శించిన విద్యార్థులు

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ -సిటీబ్యూరో

విద్యార్థులు చాలా అద్భుతంగా శాస్త్రీయ నమూనాలను ప్రదర్శించారని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురి శెట్టి అన్నారు.శనివారం నగరంలోని నానాల్ నగర్ లో గల హైదరాబాద్ చిల్డ్రన్ ఎయిడ్ సొసైటీలో జిల్లా స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్‌కు ఆయన జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ శాస్త్ర ప్రదర్శనలు విద్యార్థులోని సజనాత్మ క తను వెలికి తీయటానికి ఉపయోగపడతాయని, ఇవి వారి వినూత్నమైన ఆలోచనలకు అద్దం పడతాయన్నారు. వీటిని ప్రాక్టికల్‌గా ప్రదర్శించి సమాజానికి ఉపయోగపడేలా తయారు చేయాలన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నించే సైన్స్‌పై ఆసక్తిపెంచుకొని భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నా రు.విద్యార్థులు చదువుతోపాటు శాస్త్ర సాంకేతిక రంగాల లోనూ రాణించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించా లని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి పలు సూచనలు ఇచ్చి మీరూ మీ ఇండ్లలో వీటిని తయారు చేసి ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటుందని తెలపారు. ఈ కార్యక్ర మంలో కళార్చన మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ సెక్రెటరీ రాధిక జైస్వాల్, పిల్లల హక్కుల రక్షణ కమిషన్ సభ్యులు అపర్ణ, రాగజ్యోతి, బందాధరరావు, ఆర్ జే డి మోతి ,జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వరరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులకు శబరిమల సమాచార కేంద్రం

నవతెలంగాణ-అంబర్‌పేట

రాష్ట్రం నుంచి ప్రతి ఏటా శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులు సౌకర్యార్థం హైదరాబాద్‌లో ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు శబరిమల సమాచార కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు టీడీబీ అధ్యక్షుడు అడ్వకేట్ ఆనంద గోపాలన్ తెలిపారు. శ్రీఅఖిలభారత అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం కాచిగూడలోని దియా స్వాగత్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు శబరిమల సమాచార కేంద్రం పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమాచార కేంద్రం ద్వారా శబరిమలకు వెళ్లే ప్రతి ఒక్క భక్తుడు తమకు అవసరమైన సమా చారం తెలుసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్ 18005719984ను ఈ సందర్భంగా ఆయన ప్రారంభించారు. టిడిబి కార్యదర్శి బిజ్జు, శబరిమల మాజీ మేల్ శాంతి సుధీర్ నంబూద్రి, అఖిల భారత అయ్యప్ప సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు తేలు శ్రీనివాస్, కళ్యాణ్ చక్రవర్తి, కనపర్తి విగ్నేష్, జనగాం శ్రీనివాస్, రాజేందర్ గౌడ్, రాజు గౌడ్ గురుస్వామి, పింజరి నర్సింగ్‌రావు గురుస్వాములు పాల్గొన్నారు.

ఆటోకార్మికులను విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వం

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్
- కార్మికులకు అండగా ఉంటా

నవతెలంగాణ-అంబర్‌పేట



ఆటో కార్మికులకు చిన్నచిన్న కార్మికులకు అన్ని విధాలుగా వారికి అండగా నిలబడతానని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శనివారం అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లోని బీఆర్‌టీయూ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వెంకటేశ్‌ని బలపరుస్తూ ఎమ్మెల్యే ఫోటోతో పాటు ఆటో డ్రైవర్ ఫోటోలతో కూడిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబ ర్‌పేట నియోజకవర్గంలోని వెయ్యి మంది ఆటో డ్రైవర్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌కి మద్దతుగాఆటోపోస్టర్లను ఆవిష్క రించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఆటో కార్మికులకు ఉపాధి దెబ్బతినకుండా ఆర్టీఏ ఆర్టీఏ అధికారుల ఒత్తిడి లేకుండా పర్మినెంట్‌ను ట్యాక్స్ బెనిఫిట్స్ ఎన్నో రకాల కార్మికుల కోసం ఉపయోగపడే కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని, కార్మికులకు సంక్షేమ కోసం నిరంతరం వారికి సహాయ సహకా రాలు అందిస్తానని కార్మికులకు పక్షాన ఎల్ల ప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయకుమార్‌గౌడ్, బాగ్ అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ పద్మా వెంక ట్‌రెడ్డి, అం బర్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ కోఆర్డినేటర్ పులిజాల గెల్వయ్య, బీఆర్‌టీయూ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పోలే నిరంజన్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రాష్ట్ర నాయకులు శివకుమార్ గుప్త యూనివర్సిటీ ఆటో స్టాండ్ అధ్యక్షులు హరి ముదిరాజ్, రామస్వామి,శంకర్‌కుమార్, శ్రీరామనా చౌరస్తా ఆటో స్టాండ్ నేతలు,ఆటోయూనియన్ల అధ్యక్షులు పాల్గొన్నారు.

గణపతి నవరాత్రులకు తోడ్పాటునందించాలి



- హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్. గౌతమ్‌రావు

నవతెలంగాణ-అంబర్‌పేట

గణపతి నవరాత్రులను గణపతి మండపాల నిర్వాహకులు సజావుగా జరిపేందుకు తోడ్పాటు అందించాలని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ గౌతమ్‌రావు సూచించారు. గణేష్ మండపంలో గణపతిని ప్రతిష్టి చేసినప్పటి నుండి నిమజ్జనం అయ్యేవరకు ప్రత్యేకంగా గణనాథుని సేవలలో పుత్రులు గణపతిని పూజిస్తారని, అందులో భాగంగా అంబర్ పేట బాపునగర్లో వినాయక మండపాన్ని సందర్శించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ గౌతమ్ రావు. బీజేపీ డివిజన్ అధ్యక్షులు నాగభూషణం చారి, నాయకులు యశ్వంత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖను బలోపేతం చేస్తున్నాం

- డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాసరావు
- కోఠి డీఎంహెచ్ఓ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డును వేలం

నవతెలంగాణ-సుల్తానాబజార్



తెలంగాణ రాష్ట్రంలో అన్ని రకాల వైద్య సేవలను బలోపేతం చేస్తున్నామని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ (డిహెచ్)డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం కోఠి డిఎంహెచ్ఎస్ ప్రాంగణంలో టీఎన్జీవో యూనిట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు, వైద్య శాఖలోని ఉద్యోగస్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అన్ని జిల్లాలలో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తుందన్నారు. వైద్య శాఖకు అధిక నిధులు కేటాయించి ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు వైద్య శాఖ పై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. వైద్య శాఖలోని ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పిస్తున్నామ న్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేసుకుంటున్నామన్నారు.ఈ సందర్భంగా వినాయకుని లడ్డును వేలం వేశారు. లడ్డు వేలంపాటలో ఆయన పాల్గొని ఒక లక్ష 116 లకు లడ్డు దక్కించుకున్న డి హెచ్ డాక్టర్ శ్రీనివాసరావు. అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం రాజేందర్. జనరల్ సెక్రెటరీ జగదీష్. యూనిట్ అధ్యక్షుడు ఏం ప్రభాకర్. ప్రధాన కార్యదర్శి హరి. కోశాధికారి క్రాంతి కిరణ్. సిటీ నాయకులు చక్రధర్. కిరణ్ రెడ్డి, రామలక్ష్మి ,సుజాత,పెద్ద ఎత్తున టీఎన్జీవో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్
- దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తి

నవతెలంగాణ-అంబర్‌పేట

రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని దశలవారీగా నిరంతర అభివృద్ధి పనులు పూర్తి చేస్తు న్నామని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శనివారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని న్యూ పటేల్ నగర్ లో సుమారుగా 32 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్డు పనులను అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెం కటేశ్, అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కు మార్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబర్ పేట డివిజన్‌లో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, ప్రజల అవసరాల మేరకు ఇంకా అవసరమైన చోటా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని, న్యూపటేల్ నగర్‌లో అనేక చోట్ల నూతన డ్రయినేజ్, మంచినీటి పైప్‌లైన్‌లు నిర్మించామని తెలి పా రు. కార్పొరేటర్ మాట్లాడుతూ న్యూపటేల్ నగర్‌లో ఈరోజు సుమారుగా 32 లక్షలతో నూతన సీసీరోడ్డు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటికే నూతన మంచినీటి డ్రయినేజ్ పైప్‌లైన్లు ఏర్పాటు చేశామని, అంబర్‌పేట డివిజన్‌లో ప్రతి బస్తీలో అవసరమైన ప్రతి చోట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ యాదగిరి రెడ్డి, వర్క్‌ఇన్స్పెక్టర్ దుర్గ,బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్,సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు, మహేష్ ముదిరాజ్, రంగు ఉదయ్ కిరణ్ గౌడ్ శ్రీనివాస్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో సముచిత గౌరవం కల్పిస్తాం



మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-అంబర్‌పేట

బీఆర్ఎస్‌లో చేరిన నాయకులకు పార్టీలో సముచిత గౌరవం కల్పిస్తాం అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలోచేరిన బాగ్అంబర్‌పేట కార్పొరేటర్ దంపతులు పద్మ వెంకట్ రెడ్డి అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో మర్యాద పూర్వకంగా కలిసి మంత్రికి పుష్పగుచ్ఛం అందజేశారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ని మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు.

వినాయకునికి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

సుల్తాన్‌బజార్ వీహెచ్‌పీ వద్ద ఏర్పాటుచేసిన వినాయకునికి ప్రత్యేక పూజలు చేసిన గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ వి మహేందర్‌కుమార్, గడ్డంశ్రీనివాస్ యాదవ్, ఆర్ఎ వినోద్ కుమార్, యాదగిరి, శేఖర్ చారి ఈశ్వర్ నిర్వాహకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



రాంనగర్ బీఆర్‌టీ కోటర్స్‌లో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని రాంనగర్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్ రెడ్డి, నేత శ్రీను, సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ చిన్న, ఆకాష్, టక్కరి శ్రీను విష్ణు ,సన్నీ, చక్రి, అనిల్ ,ప్రభాకర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ముషీరాబాద్



ముషీరాబాద్ నియోజకవర్గంలో పలు వినాయక మండపంలో వినాయకుడి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలల్లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ ముషీరా బాద్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తలారి శ్రీకాంత్ ముదిరాజ్ హాజరై అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ కార్యకర్తలు, అభిమానులు, భక్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ముషీరాబాద్

సత్యవంతమైన స్వాతంత్ర ఉద్యమంలో సత్యశోధక్ సమాజ్ పాత్ర కీలకం

- బీఎంఎం జాతీయ అధ్యక్షులు వామన్ మేశ్రామ్

నవతెలంగాణ-ముషీరాబాద్



సత్యవంతమైన స్వాతంత్ర ఉద్యమంలో సత్యశోధక్ సమాజ్ కీలక పాత్ర వహించిందని బిఎంఎం జాతీయ అధ్యక్షులు వామన్ మేశ్రామ్ అన్నారు. సత్యశోధకు సమాజ్ 150 వ ఆవిర్భావ మహోత్సవం శనివారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఎంఎం జాతీయ అధ్యక్షులు వామన్ మేశ్రామ్, సత్యశోధక్ సమాజ్ రాజ్ అధ్యక్షులు బట్టి చెన్నయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పులే దంపతులు 1848 నుండి 1873 వరకు 25 సంవత్సరాలు ఈ దేశంలో మొట్టమొదట బిసి , ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు విద్యను అందించడానికి విద్యా ఉద్యమం నడిపారని తెలిపారు. ఈ విద్యా ఉద్యమ చైతన్యాన్ని సంస్థాగత నిర్మాణంలోకి తేవడానికి సత్యశోధక్ సమాజ్ అనే సంస్థను ప్రారంభించి ఈ దేశ బహుజనుల సత్యవంతమైన స్వాతంత్ర ఉద్యమాన్ని నడిపారు అన్నారు. సత్యశోధక్ సమాజ్ ద్వారా మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ఉద్యమించారన్నారు. కులాంతర వివాహాలు మతాంతర వివాహాలు నిర్వహించడం మనిషి పుట్టినప్పటి నుండి మరణించే వరకు మానవుని జీవన గమనంలో నిర్వహించుకునే ప్రతి కార్యక్రమాన్ని సత్యశోధక్ సమాజ్ లో నిర్వహించడానికి గల ఒక ప్రణాళిక బద్ధమైన కార్యక్రమాలను రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాల వ్యవస్థాపకులు జేబీ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీధర్ బట్టు, ప్రముఖ ప్రజా కవి జయరాజ్, విశ్వజన కలమండలి అధ్యక్షులు మాస్టర్ జి, బిఎంఎం రాష్ట్ర అధ్యక్షులు వళిగి ప్రభాకర్, బీసీ నాయకులు బాల శ్రీనివాస్ పటేల్, ఎస్-ఎస్ఎస్‌రాష్ట్రప్రధాన కార్యదర్శి సాగర్ ఏకలవ్య, ఎల్ హెచ్ పిఎస్ జాతీయ అధ్యక్షులు దసరం నాయక్, ఆర్ఎంఎం రాష్ట్ర అధ్యక్షులు ఖదీర్,భాంసేఫ్ జాతీయ కార్యదర్శి కుమార్, ఆర్‌కెఎం రాష్ట్రఅధ్యక్షులు మల్లన్న, బివిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవితేజ, సావిత్రి మాత సైన్యం రాష్ట్ర అధికార ప్రతినిధి ధనలక్ష్మి, విఠల్ , రాహుల్ పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం బస్తీవాసులు సహకరించాలి



ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ - ముషీరాబాద్

అభివృద్ధి కోసం బస్తీవాసులు సహకరించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. కవాడిగూడ డివిజన్ ఉన్నికోట బస్తీలో కోటి 10 లక్షలతో నిర్మించనున్న జి ప్లస్ వన్ కమ్యూనిటీ హాల్ పనులకు శనివారం సాయంత్రం ఎమ్మెల్యే ముఠా గోపాల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ బస్తీల్లో కమ్యూనిటీహాళ్లు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. మహిళలకు కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రాలను, అంగన్ వాడి సెంటర్లను, ఆర్థిక స్థోమత లేని వాళ్ళు చిన్న చిన్న ఫంక్షన్లను ఈ కమ్యూనిటీ హాల్లో చేసుకోవచ్చన్నారు. అభివృద్ధి కోసం అభివృద్ధి పనుల కోసం స్థానిక ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నికోట బస్తీవాసులు సురేష్, రవి, శివ, వెంకటేష్, జి.శివ, మాధవి, నాగేష్, యాదగిరి, మల్లేష్, బాబా చారి, అనిల్, నరసింహ, ప్రమోద్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా ఉంటూ ముందుకు సాగుదాం



- ఏబీకే మహాసభ జాతీయ అధ్యక్షులు, యూపీ మంత్రి దినేష్ ప్రతాప్ సింగ్

నవతెలంగాణ-బంజారా హిల్స్

క్షత్రియులంతా ఐక్యంగా ఉంటూ ముందుకు సాగుదామని అఖిలభారత క్షత్రియ మహాసభ (ఏబీకే మహాసభ జాతీయ అధ్యక్షులు, యూపీ వ్యవసాయ శాఖ మంత్రి దినేష్ ప్రతాప్ సింగ్ పిలుపునిచ్చారు.

సోమాజిగూడలోని పర్యా టక భవన్‌లో మహాసభ జాతీయ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మహాసభ ప్రధాన కార్యదర్శులు హరేం ద్రపాల్‌రాణా, గుల్షన్‌సింగ్ చరక్, జాతీయ ఉపాధ్యక్షులు విజయ్‌సింగ్ బయాసులతో కలిసి వెబ్‌సైట్‌ను ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో క్షత్రియుల పాత్ర కీలకమని అన్నారు.

ఆంగ్ల పాలనకి వ్యతిరేకంగా పోరాటం చేసిన ఘనత క్షత్రి యులదని అదే సమయంలో ధర్మ పరిరక్షణకు క్షత్రియులు ఎంత కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 5 లక్షల మంది క్షత్రియులు ఉన్నారని అన్నారు. వారందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చేం దుకు వెబ్సైట్ ఎం తగానో తోడ్పడుతుందని అన్నారు. ఆది వారం ఆర్టీసీ కల్యా ణ మండపంలో జరిగే భారీ బహిరంగ సభను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి థాగూర్ దినేష్ ప్రతాప్ సింగ్, ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శులు హరింద్ర పాల్ రణా,మాజీ మంత్రి ఘుల్షన్ సింగ్ శరత్, ఆల్ ఇండియా ఉప అధ్యక్షులు సౌత్ ఇన్‌ఛార్జి, విజయ సింగ్ బయాస్లు మహిళా అధ్యక్షురాలు మనీషా సింగ్, ప్రధాన కార్యదర్శి పద్మిని సింగ్ సింగ్ శోభ సింగ్,మీనా ఠాగూర్, నందిని సింగ్‌లు పాల్గొన్నారు.

బీపీ అదుపు చేయాలంటే...



- మాంసం, చేపలు, గుడ్లు, పౌల్ట్రీ వంటి అన్ని జంతు ఉత్పత్తులను తీసుకోవడం తగ్గించాలి.
- ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ప్యాకేజీ చేసిన ఆహారాలు సాధారణంగా కొవ్వులతో నిండి వుంటాయి. ఇంట్లో తయారు చేసిన ఆహారం తినడం ఆరోగ్యానికి మంచిది.
- అధిక ఉప్పు తీసుకోవడం వల్ల శరీరంలో రక్తపోటు పెరుగుతుంది. రోజుకు ఆరు గ్రాముల ఉప్పు కంటే ఎక్కువ తిన కూడదు. ఉప్పుకు బదులు మిరియాలు, జీరా పౌడర్, మిరప, నిమ్మరసం వంటివి వాడవచ్చు. రొట్టెలు తినవచ్చు. రెడీగా వుండే మాంసాహారం ఉప్పుతో నిండి వుంటుంది కనుక మానుకోవడమే మంచిది.
- కాఫీ రక్తపోటును పెంచుతుంది. కాఫీ ప్రభావం తాత్కాలికమే అయినప్పటికీ, రక్తపోటు ఉన్న రోగిపై ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఎప్పుడో ఒక్కసారి మాత్రమే కాఫీ తాగితే పర్వాలేదు. కానీ రోజూవారీ అలవాటుగా ఉంటేనే సమస్యలు.
- ఆహారంలో వివిధ రకాల పండ్లు, కూరగాయలను చేర్చండి. తద్వారా రక్తపోటు తగ్గుతుంది.
- ఆహారంలో గోధుమలు, ధాన్యాలు వంటివి చేర్చుకోవాలి. వీటిల్లో ఉండే ఫైబర్ ఆర్టియరీలలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్‌ను విచ్ఛిన్నం చేయడానికి సహాయపడుతుంది. రక్తాన్ని మరింత ద్రవంగా, కొవ్వును చాలా నెమ్మదిగా రక్త ప్రవాహంలోకి విడుదల చేయడం ద్వారా స్వేచ్ఛగా ప్రవహిస్తుంది.
- సూర్యరశ్మి నుండి తగినంత విటమిన్ డి, పాలు, తృణధాన్యాలు, పెరుగు మొదలైన బలవర్ధకమైన ఆహారాలను తీసుకోవాలి.
- చేపలు, అవిసె గింజల వంటి మంచి కొవ్వులను ఎన్నుకుంటే , బరువు నియంత్రణలో ఉంటుంది.

నయన సౌందర్యానికి



కళ్ళు చాలా సున్నితమైనవి కాబట్టి మార్కెట్లో దొరికే ఏం క్రీం పడితే ఆ క్రీం రాయటం మంచిది కాదు. ఇలా చేస్తే కళ్ళు ఇన్‌ఫెక్షన్ బారిన పడే ప్రమాదం ఉంది. అదీ కాక ఏవైనా క్రీములు పడకపోతే కళ్ళు పోయే ప్రమాదమూ ఉంది. అందుకే వైద్యుని సలహాతో వాడాలి. వీటికి బదులుగా కొన్ని ప్యాక్‌లు ఇంట్లోనే చేసుకోవచ్చు. అవెలాగంటే...

- అర టీస్పూన్ కీరా రసంలో కొద్దిగా రోజ్ వాటర్ కలిపి ఈ మిశ్రమాన్ని కళ్ళకు రాసుకుని అరగంటసేపు ఉంచి ఆ తర్వాత కడుక్కుంటే కళ్ళు ఆకర్షణీయంగా ఉంటాయి.
- కళ్ళకు విశ్రాంతి ఎంతైనా అవసరం. తగినంత ఎక్కువ సేపు నిద్ర పోవడం వల్ల కళ్ళకు రెస్ట్ దొరికి తాజాగా కనపడతాయి.
- గ్లాస్ నీటిలో ఉసిరిపొడి నానబెట్టి, ఈ మిశ్రమంతో ఉదయాన్నే కళ్ళను కడుక్కుంటే కళ్ళు తాజాగా మెరుస్తాయి. ఉసిరి అన్ని విధాలా ప్రయోజనకారే.
- కళ్ళ చుట్టూ ఉండే ముడతలు పోవాలంటే పాల మీగడతో కళ్ళ చుట్టూ మసాజ్ చేసుకుంటే ముడతల నుండి విముక్తి పొందవచ్చు.
- నిద్రలేమి, అలసట, ఇతర సమస్యల కారణంగా కళ్లు ఉబ్బినట్టు కనిపిస్తుంటాయి కొందరికి. ఇలాంటి వారు గుడ్డులోని తెల్ల సొనను కళ్ల అడుగున రాసుకోవాలి. పదినిమిషాల తర్వాత కడిగేసుకుంటే ఆ సమస్య అదుపులోకి వస్తుంది.



రిటైల్ వ్యాపారులకు ఆమె సొల్యూషన్

పెండ్లయి ఓ కుటుంబం ఏర్పడితే చాలు... చాలా మంది మహిళలు ఇక అదే ప్రపంచమను కుంటారు. తమ గురించి తామే మర్చిపోతుంటారు. కానీ శ్రీదేవి పి రెడ్డి అలా కాదు. చిన్నతనంలో పెండ్లి చేసుకున్నా తనకంటూ ఓ ప్రత్యేక స్థానం ఉండాలని కోరుకున్నారు. దాని కోసం అహర్నిశలూ శ్రమించారు. కుటుంబ సహకారం తీసుకున్నారు. ఇప్పుడు జితారా పేరుతో ఓ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ సంస్థనే స్థాపించారు. తన సంస్థ ద్వారా రిటైల్ రంగానికి అవసరమైన టెక్నాలజీని అందిస్తున్న ఆమె పరిచయం...

మా సొంతూరు వరంగల్. అమ్మ లక్ష్మీదేవి, నాన్న జనార్ధన్‌రెడ్డి. అమ్మ హౌమ్ మేకర్, నాన్న ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో జాబ్ చేసి రిటైర్ అయ్యారు. నా స్కూలింగ్ మొత్తం హైదరాబాద్‌లోనే జరిగింది. ఇంటర్‌లో ఉన్నప్పుడు పెండ్లి చేయాలనుకున్నారు. అయితే చదువుకు మాత్రం నాన్న అడ్డు చెప్పలేదు. అత్తగారింట్లో నా చదువుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మీదే అని చెప్పి పెండ్లి చేసుకున్నాను. పెండ్లి తర్వాత యుఎస్ వెళ్ళి అక్కడే ఎంబీఏ చేశాను. వెంటనే బాబు పుట్టాడు. బాబును అమ్మనే చూసుకుంది. దాంతో నా చదువుకు అస్సలు ఇబ్బంది కలగలేదు.

రిటైల్ బిజినెస్ అంటే ఇష్టం

చదువు అయిపోయిన వెంటనే యుఎస్‌లోనే ఉద్యోగం చేశాను. నేను ఎప్పుడూ ఖాళీగా ఉండలేదు. ఎప్పుడూ జాబ్ చేస్తూనే ఉన్నాను. ఈ విషయంలో నాన్న నాకు స్ఫూర్తి. మనం ఎప్పుడూ ఆడియన్స్‌లో కాదు స్టేజ్‌పై ఉండాలి అనేవారు. ఆ మాటలు ఎప్పుడూ నా మెదడులో తిరుగుతూనే ఉంటాయి. అందుకే ఒకరిపై ఆధారపడకుండా సొంతగా బతకడం నేర్చుకున్నాను. రిటైల్ బిజినెస్ అంటే నాకు మొదటి నుండి బాగా ఇష్టం. ఎందుకంటే మన దేశంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే అతి పెద్ద రంగం ఇది. అలాగే పెద్ద ఆర్థిక వ్యవస్థ కూడా ఇదే. అందుకే దీనిపై పని చేయాలని నా కోరిక. అయితే వీరికి సరైన టెక్నాలజీ అందుబాటులో ఉండదు. వారికి కావల్సిన టెక్నాలజీ మేము అందిస్తున్నాం. యుఎస్‌లో ఉన్నప్పుడే రిటైల్‌కి సంబంధించిన చాలా ప్రాజెక్ట్స్ చేశాను. అప్పుడే ప్రపంచ వ్యాప్తంగా ఈ బిజినెస్‌లో సాఫ్ట్‌వేర్ సమస్య ఉందని గ్రహించాను.

సాఫ్ట్‌వేర్ సొల్యూషన్

కరోనా కంటే ముందు నేను లండన్‌కు చెందిన జిరాక్స్ అనే కంపెనీ ప్రాజెక్ట్ కోసం పని చేస్తున్నాను. అదే వర్క్ ఇండియా వచ్చి చేసుకోవచ్చు కదా అని ఇక్కడికి వచ్చేశాను. ఇండియా వచ్చిన తర్వాత మన దేశంలో రిటైల్ రంగం ఎదుర్కొంటున్న సాఫ్ట్‌వేర్ సమస్య చూసి నేనే సొంతంగా ఎందుకు సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ కంపెనీ పెట్టకూడదు అనుకున్నాను. బాబు కూడా పెద్దవాడై యుఎస్‌లో చదువుకుంటున్నాడు. అందుకే సొంత బిజినెస్‌పై దృష్టి పెట్టాలనుకున్నాను. మా వారు కూడా యుఎస్‌లోనే జాబ్ చేస్తున్నారు. ఆయన యుఎస్‌కు ఇండియాకు తిరుగుతుంటారు.

జితారా స్థాపించి

కరోనా తర్వాత ఆఫ్‌లైన్ రిటైల్ బిజినెస్ పడుతున్న ఇబ్బందులు చూశాను. కరోనా వల్ల షాపులకు కస్టమర్లు రావడం తగ్గిపోయింది. మరీ చిన్న కిరాణా షాపులు కాకుండా అలా అని మరీ పెద్ద కార్పొరేట్ షాపింగ్ మాల్స్ కాకుండా మధ్యస్తంగా ఉండే రిటైల్ బిజినెస్ చేసే వారి సమస్యలను చూశాను. ఉదాహరణకు క్యూమార్ట్ వంటివి. ఇవి కార్పొరేట్ సంస్థలు కాకపోయినా ఏడాది టర్నోవర్ చాలా ఎక్కువగా ఉంటుంది. కానీ వీరి వద్ద వారి కస్టమర్ల డేటా వుండదు. అదే కార్పొరేట్ సంస్థల వాళ్ళయితే కస్టమర్ల డేటాను బాగా ఫాలో అవుతారు. రకరకాల ఆఫర్లు పెట్టి కస్టమర్లను ఆకర్షిస్తుంటారు. ఇలాంటి పని చిన్న సంస్థల వారు చేయలేకపోతున్నారు. దాంతో కస్టమర్లు పెద్దగా రావడం లేదు. ఇలాంటి సమస్యలు పరిష్కరించడం కోసమే నేను నా కో ఫౌండర్ వరుణ్ కర్షప్‌తో కలిసి జితారా అనే సంస్థను స్థాపించాను.

దేశ వ్యాప్తంగా విస్తరించాలి

సరైన టెక్నాలజీ అందుబాటులో లేని ఇలాంటి సంస్థలు మన దేశంలో సుమారు 20 లక్షల వరకు ఉన్నాయి. ఇందులో కనీసం 20 శాతం మంది వద్దకైనా మా సాఫ్ట్‌వేర్ వెళ్ళాలి అనే లక్ష్యం పెట్టుకున్నాం. ప్రస్తుతం 250 మంది మా సాఫ్ట్‌వేర్ ఉపయోగించు కుంటున్నారు. అయితే ఇప్పటి వరకు హైదరాబాద్‌లోనే ఎక్కువ మంది ఉన్నారు. అలాగే కొంత వరకు బెంగుళూరులో ఉన్నారు. భవిష్యత్‌లో మా సాఫ్ట్‌వేర్ దేశ వ్యాప్తంగా విస్తరించేలా ప్లాన్ చేస్తున్నాము. మా ఆఫీస్ గచ్చిబౌలిలో ఉంది. సుమారు 17 మంది ఉద్యోగులు మా వద్దర పని చేస్తున్నారు.

ప్రపంచాన్ని అధ్యయనం చేయాలి

మహిళలు ఏదైనా చేయాలంటే ముందు ఇంట్లో వాళ్లు ఒప్పుకుంటారో లేదో అని అనుమానాలు పెట్టుకుంటారు. పర్మిషన్ ఇస్తారో లేదే అని చెప్పడానికే భయపడతారు. కానీ నేనేమంటానంటే మనం ఏం చేయాలనుకుంటున్నామో అది కచ్చితంగా చేయాలి. చిన్నప్పటి నుండి ఆడపిల్లలు భయపడడం, ఎవరో ఒకరిపై ఆధారపడి ఉండేలా పెంచుతారు. దాని వల్లనే ఈ సమస్యలన్నీ వస్తున్నాయి. కానీ మనం పెరిగే క్రమంలో మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అధ్యయనం చేయాలి. మనకేం కావాలో, ఏది మంచిదో నిర్ణయించుకోగలగాలి. అప్పుడే మహిళలు ఏ రంగంలో అయినా విజయం సాధించగలరు. ఇది నా అనుభవంతో చెబుతున్న మాట.

- సలీమ

కస్టమర్లను ఆకర్షించేలా...

సంస్థలకు కస్టమర్ల డేటా అందించేందుకు యూపీఏ సొల్యూషన్ ఉపయోగించు కుంటున్నాం. అందరూ యూపీఏ ఉపయోగించి షాపుల్లో అమౌంట్ పే చేస్తారు. దానికి మేము ఒక డాష్‌బోర్డ్ ఏర్పాటు చేస్తాం. అంటే ఆ కస్టమర్ వివరాలు అందులో రికార్డ్ అవుతాయి. అలా వాళ్ల ఎన్ని సార్లు ఆ షాప్‌కు వస్తే అన్ని సార్లు వాళ్ల వివరాలు రికార్డ్ అవుతుంది. పది వేల మంది కస్టమర్లు ఉంటే వారు ఎన్ని సార్లు వస్తున్నారు, ఎంత కొంటున్నారు అనే డేటా మొత్తం ఉంటుంది. అలాగే కొంత మంది ఒకే సారి వస్తారు, కొంత మంది వస్తారు కానీ ఏమీ కొనరు. ఊరికే చూసి వెళ్ళిపోతారు. ఇలాంటివి ఎక్కువ జ్యూలరీ షాపుల్లో జరుగుతాయి. అయితే ఆఫర్ మెసేలు మాత్రం అందరికీ ఒకటే పంపిస్తారు. వాటికి స్పందించే వాళ్ళు చాలా తక్కువ మంది ఉంటారు. అలా కాకుండా కస్టమర్ల అవసరాలు, కొనుగోలును చూసి వారి అవసరాలకు అనుగుణంగా ఆఫర్లను వాళ్ళకు మెసేజ్ రూపంలో పంపేందుకు ఈ డేటా ఉపయోగపడుతుంది. అలాంటి సాఫ్ట్‌వేర్ మేము క్రియేట్ చేసి షాప్స్ వారికి అందిస్తున్నాం. కస్టమర్లు వెనక్కు వెళ్లకుండా ఆకర్షించడం ఎలా అనే దానికి మా జితారా పరిష్కారం చూపుతుంది.



జమిలిపై అభిప్రాయాల సేకరణ

న్యూఢిల్లీ : జమిలి ఎన్నికలపై రాజకీయ పార్టీల అభిప్రాయాలు సేకరించాలని ఈ అంశంపై ఏర్పాటైన కమిటీ తొలి సమావేశం నిర్ణయించింది. 'ఒకే దేశం-ఒకే ఎన్నికల' నిర్వహణ సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన ఉన్నత స్థాయి కమిటీ తొలి సమావేశం శనివారం నాడిక్కడ జరిగింది. ఈ సందర్భంగా సభ్యులకు స్వాగతం పలికిన కమిటీ చైర్మెన్ కోవింద్, సమావేశ ఎజెండాను వివరించారు. ఈ క్రమంలోనే జమిలి ఎన్నికలపై సూచనలు, అభిప్రాయాలను సేకరించేందుకు గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర పార్టీలను ఆహ్వానించాలని కమిటీ నిర్ణయించింది.

'జమిలి ఎన్నికలపై సూచనలు, అభిప్రాయాల సేకరణకు.. గుర్తింపు పొందిన జాతీయ పార్టీలు, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు, పార్లమెంటులో తమ ప్రతినిధులు ఉన్న పార్టీలు, గుర్తింపు పొందిన ఇతర రాష్ట్ర పార్టీలను ఆహ్వానించాలని కమిటీ నిర్ణయించింది. దీంతోపాటు భారత న్యాయ కమిషన్‌ను కూడా కమిటీ ఈ మేరకు ఆహ్వానించింది' అని ఒక ప్రకటన వెలువడింది. అవసరమైన దస్త్రాల సన్నద్ధత, సంబంధిత పక్షాలతో సంప్రదింపులు ఎలా నిర్వహించాలి? జమిలి ఎన్నికలపై పరిశోధన తదితర అంశాలు సమావేశ ఎజెండాలో చేర్చారు.

సమావేశంలో చైర్మెన్ రామ్‌నాథ్ కోవింద్‌తో పాటు కేంద్ర హౌం మంత్రి అమిత్ షా, కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజ్యసభ మాజీ ప్రతిపక్ష నేత గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ చైర్మెన్ ఎన్.కె సింగ్, లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్ సుభాష్ సి. కశ్యప్, విజిలెన్స్ కమిషనర్ సంజయ్ మాజీ చీఫ్ కొఠారి హాజరయ్యారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఆన్‌లైన్‌లో హాజరయ్యారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి సమావేశానికి హాజరు కాలేదు.

సనాతన ధర్మంపై మాట్లాడినందుకే...

(మొదటిపేజీ తరువాయి)

గుర్తుచేశారు. అలాగే తమిళ దిగ్గజ నేత పెరియార్ వి.రామస్వామిని కూడా కమల్ గుర్తు చేసుకున్నారు. సామాజిక రుగ్మతలపై వి.రామస్వామికి ఎంత కోపం ఉండేదో ఆయన జీవితం నుండే మనం అర్థంచేసుకోవచ్చు. పెరియార్ లాంటి నాయకుడి వల్లనే తనలాంటి వారు సనాతన అనే పదాన్ని అర్థం చేసుకున్నారని చెప్పారు. పెరియార్ ఆలయ నిర్వాహకుడిగా ఉన్నప్పుడు కాశీలో పూజలు కూడా చేశారు. అయితేనేం.. ఆయన జీవితమంతా ప్రజలకు సేవ చేయడానికే అంకితం చేశారని కమల్ అన్నారు. పెరియార్ తమకు మాత్రమే చెందినవాడని అధికార పార్టీ డీఎంకే లేదా మరే ఇతర పార్టీ వాదించదు. తమిళనాడు రాష్ట్రం ప్రజలందరూ ఆయనను తమ నాయకుడిగా చూస్తారని, గౌరవిస్తారని.. తాను కూడా వ్యక్తిగతంగా పెరియార్‌ని గౌరవిస్తానని కమల్ అన్నారు.

మల్కాజిగిరి నుంచే పోటీ

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నానంటూ రూమర్స్ పుట్టిస్తున్నారన్నారు. గత ఎన్నికల్లో 73వేల మెజార్టీని అందించిన మల్కాజిగిరి ప్రజలను వదులుకోనని చెప్పారు. 6వేల మంది కార్యకర్తలు రోడ్డు మీదకు వచ్చారని, వారిపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని సర్వేల్లోనూ తామే నెంబర్ వన్‌గా ఉన్నామని మైనంపల్లి చెప్పుకొచ్చారు. ఈ సారి కూడా విజయం తమదే అంటూ ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 27న కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ సమక్షంలో ఆ పార్టీలో చేరుతున్నట్టు ఆయన అనుచరులు చెబుతున్నారు.

బీఆర్ఎస్ కీలక నేతలపై పరోక్ష కామెంట్స్..

ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు బీఆర్ఎస్ నేతలపై పరోక్షంగా కీలక వ్యాఖ్యలు చేశారు. పేర్లు తీయను కానీ.. నియోజకవర్గానికి కూడా రాకుండా తండ్రీకొడుకులను ఓడిస్తామంటూ కొందరు సవాల్ చేస్తున్నారన్న మైనంపల్లి.. వారికి తమ సత్తా చూపిస్తామంటూ చాలెంజ్ విసిరారు. తన కుమారున్ని చూసి కేసీఆరే రాజకీయాల్లోకి తీసుకురమ్మన్నారని గుర్తు చేశారు. మంచి నాయకున్ని చేద్దామని చెప్పడం వల్లే తన కుమారుడు రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చాడని వివరించారు. మెడిసిన్ తర్వాత ఎంబీఏ కూడా చేయకుండా సేవా కార్యక్రమాల్లో నిమగ్నమైనట్టు చెప్పారు.

షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శాంతిభద్రతల నిర్వహణ జరగనుందని అభిప్రాయపడ్డారు. అక్టోబర్ మూడు, నాలుగు, ఐదు తేదీల్లో కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలో పర్యటించనుందన్నారు. మొదటి దశ ఈవీఎంల తనిఖీ దాదాపు పూర్తయిందన్నారు. తుది ఓటర్ల జాబితా పూర్తయ్యాక జిల్లాల్లో సిబ్బందికి శిక్షణ ఇస్తామన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ఏజెన్సీలతో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. కేంద్ర, రాష్ట్రాల పరిధిలో 20 ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు పనిచేయబోతున్నాయని అన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో అడ్రస్ మార్పులు, ఇతర సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయన్న ఆయన, ప్రత్యేక క్యాంపుల ద్వారా పరిష్కరిస్తామన్నారు. ఓటర్ల చేర్పింపు కార్యక్రమం త్వరలో పూర్తిచేస్తామన్నారు. వచ్చే నెలలో ఎన్నికలకు అవసరమైన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూములు, పోలింగ్ స్టేషన్లను పరిశీలిస్తామన్నారు. ప్రిసైడింగ్ అధికారులను గుర్తించడం, వారికి శిక్షణ ఇవ్వడం, పోలింగ్ స్టేషన్లు పరిశీలించి ఈసీఐ సూచనల ప్రకారం ఆయా ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలు ఉన్నాయా? లేదా చూస్తామన్నారు. సౌకర్యాలు లేకుంటే ఏర్పాటు చేస్తామన్నారు. కౌంటింగ్ కేంద్రాలను గుర్తించడంతోపాటు కేంద్ర బలగాలకు వసతి, రవాణా సౌకర్యం, వారికి విధుల కేటాయింపు తదితర అంశాలపై దృష్టిసారించినట్టు తెలిపారు. బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్, ఈవీఎంల ర్యాండమైజేషన్ తదితర ఏర్పాట్లు, శిక్షణ కొనసాగుతున్నాయని తెలిపారు.

అక్టోబరులో కేంద్ర ఎన్నికల బృందం రాక

అక్టోబరు మూడు, నాలుగు, ఐదు తేదీల్లో కేంద్ర ఎన్నికల బృందం రానుందని వికాస్‌రాజ్ తెలిపారు కేంద్ర బృందం రాష్ట్రంలోని రాజకీయ నాయకులు, సీఎస్, డీజీపీ, కలెక్టర్లతో సమావేశమవుతుందని చెప్పారు. జనవరి నుంచి ఇప్పటి వరకు 15 లక్షల కొత్త ఓటర్లు నమోదయ్యారనీ, 3.38 లక్షల మంది ఓట్లను రద్దుచేసినట్టు తెలిపారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8లు 15 వేలకు పైగా వచ్చాయని వివరించారు. ఓట్ల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ చురుగ్గా సాగుతున్నదన్నారు. మీడియా సమావేశంలో అదనపు ఎన్నికల ప్రధానాధికారి లోకేశ్‌కుమార్, ఉప ఎన్నికల ప్రధానాధికారి సర్ఫరాజ్ అహ్మద్, సంయుక్త ఎన్నికల ప్రధానాధికారి సత్యవేణి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ అశోక్‌రెడ్డి, మీడియా సెంటర్ ఇన్‌ఛార్జీ పాండురంగారావు పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ బిధూరిని సస్పెండ్ చేయాలి!

(మొదటిపేజీ తరువాయి)

ఉదయం తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా ఈ సంఘటనపై తీవ్రంగా స్పందించారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ గొడవ జరుగుతున్న సమయంలో... నవ్వుకుంటూ కనిపించిన ఇద్దరు మాజీ క్యాబినెట్ మంత్రులు రవిశంకర్ ప్రసాద్, హర్ష వర్ధన్ వైఖరి పట్ల కూడా సర్వత్రా నిరసనలు వ్యక్తమయ్యాయి. బిధూరితో సహా వారి వైఖరిని కూడా ఖండించాల్సి వుందని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ పోస్ట్ చేశారు.

"బీజేపీ ఎంపీ బిధూరి ప్రసంగం సాగుతున్నప్పుడు సభలో గందరగోళంగా వుంది. బిధూరి ఏం అంటున్నారో చూడండి అంటూ దనీష్ అలీ నన్ను అప్రమత్తం చేసిన వెంటనే నేను ఆ అన్‌పార్లమెంటరీ మాటలను రికార్డుల నుంచి తొలగించాలంటూ రూలింగ్ ఇచ్చాను, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా బిధూరి తరపున క్షమాపణ చెప్పారు, కానీ బిధూరిని సస్పెండ్ చేసే అధికారం నా చేతుల్లో లేదు" అని వాగ్వాదం జరిగిన సమయంలో సభాధ్యక్ష స్థానంలో వున్న కాంగ్రెస్ ఎంపి సురేష్ చెప్పారు. ఇలాంటి అసహ్యకరమైన భాషను బిధూరి మాట్లాడడం ఇదే మొదటిసారి కాదని ఆయన అన్నారు.

ఆర్‌జేడీ ఎంపీ మనోజ్ ఝా విలేకర్లతో మాట్లాడుతూ, ఈ సంఘటనను తనను విస్మయపరచలేదని, కానీ విచారపడ్డానని తెలిపారు. మైనారిటీ ఎంపీపై పార్లమెంట్‌లో ఇటువంటి మాటలు ఉపయోగించడమంటే ముస్లింలు, దళితులపై దూషణలకు దిగే వారసత్వాన్ని మనం ఇస్తున్నామని వ్యాఖ్యానించారు. ఏఐఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ, ఇదేమీ ఆశ్చర్యపోవాల్సిన అంశం కాదు, రోజు రోజుకు బీజేపీ దిగజారుతోందని వ్యాఖ్యానించారు. బిదూరీపై చర్య తీసుకోకపోగా భవిష్యత్తులో ఆయనను మరింత అదృష్టం (ఉన్నత పదవులు) వరించే అవకాశం వుందని పేర్కొన్నారు. సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా మాట్లాడుతూ, బిధూరి వ్యాఖ్యలు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. బడా భవనాల వెనుక బీజేపీ తన మతోన్మాదాన్ని కప్పిపుచ్చుకోలేదన్నారు.

చంద్రబాబును విచారించిన సీఐడీ

(మొదటిపేజీ తరువాయి)

డీఎస్పీ ధనుంజయుడు నేతృత్వంలో 12 మంది సభ్యుల బృందం చంద్రబాబును విచారించింది. ఉదయం 9.15 గంటలకే అధికారులు లాప్‌ట్యాప్, ప్రింటర్స్‌లతో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులోకి వెళ్లారు. తొలుత జైలులో చంద్రబాబుకు వైద్య పరీక్షలు నిర్వహించారు. చంద్రబాబు తరుపున లాయర్లు దమ్మాలపాటి శ్రీనివాస్, సుబ్బారావు సమక్షంలో తొలిరోజు విచారణ సాగింది. సీమెన్స్ ఒప్పందం, ఆర్థిక లావాదేవీలపై ప్రధానంగా విచారించినట్లు సమాచారం. మధ్యాహ్న భోజనంతోపాటు మొత్తం ఏడుసార్లు అధికారులు బ్రేక్ ఇచ్చినట్లు తెలిసింది. చంద్రబాబు వయస్సు, ఆరోగ్యం దృష్ట్యా జైలు ఆవరణలోనే వైద్య బృందాన్ని అందుబాటులో ఉంచారు. ఉదయం, సాయంత్రం మొత్తం సుమారు ఆరు గంటలపాటు సుదీర్ఘ విచారణ జరిగింది. కోర్టు ఆదేశానుసారం గంటకోసారి ఐదు నిమిషాలు బ్రేక్ ఇచ్చారు. సీఐడీకి చెందిన వీడియోగ్రాఫర్‌తో విచారణను అధికారులు రికార్డింగ్ చేయించారు. విచారణ అనంతరం చంద్రబాబుకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆదివారం కూడా విచారణ కొనసాగనుంది. రెండు రోజుల విచారణ అనంతరం వీడియో మొత్తాన్ని సీల్డ్ కవర్‌లో కోర్టుకు అందించాలని సీబీఐ న్యాయమూర్తి ఆదేశించిన సంగతి తెలిసిందే.

తొలి రోజు 50కిపైగా ప్రశ్నలు?

చంద్రబాబును ప్రశ్నించేందుకు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు వచ్చిన సిఐడి అధికారులు దాదాపు 120 ప్రశ్నలను సిద్ధం చేసుకున్నట్లు, తొలిరోజు 50కిపైగా ప్రశ్నలు వేసినట్లు సమాచారం. అత్యధిక ప్రశ్నలకు చంద్రబాబు కాదు, తెలియదు, గుర్తులేదు అని సమాధానం చెప్పినట్లు తెలుస్తోంది. కుట్రకోణం, నిధుల విడుదల, షెల్ కంపెనీల సాక్షాధారాల మాయంపై ప్రశ్నలు వేసినట్టు తెలిసింది. కేంద్ర దర్యాప్తు సంస్థలు సేకరించిన ఆధారాలకు అనుగుణంగా ప్రశ్నలు వేసినట్టు సమాచారం. చంద్రబాబు పిఎ శ్రీనివాస్ ఎందుకు అమెరికా పారిపోయారు? ఆదాయ పన్ను శాఖ ఇచ్చిన రిపోర్టులు, షెల్ కంపెనీల వెనుక ఎవరెవరున్నారు? స్కిల్ డెవలప్‌మెంట్ నిధుల విడుదలలో ఎందుకు తొందరపడ్డారు? అనే వాటిపై అంశాల వారీగా విచారణ చేసినట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో నిధుల విడుదలలో అధికారులపై ఎందుకు ఒత్తిడి తెచ్చారు? కీలకమైన ఫైళ్లు ఎందుకు మాయమయ్యాయి? అనే విషయాలపై కూడా ప్రశ్నించినట్టు తెలిసింది. రూ.330 కోట్ల డబ్బులు దోచుకునేందుకే రూ.3,356 కోట్లకు ప్రాజెక్టు అంచనాలు పెంచారా? సుమన్ బోస్‌తో సుబ్బారావుకు జరిగిన ఇ-మెయిల్స్ వివరాల గురించి అడిగినట్టు సమాచారం.

బీఆర్ఎస్ X బీసీ

(మొదటిపేజీ తరువాయి)

తొలి జాబితాలో ఒక్కటంటే ఒక్క సీటు కూడా కేటాయించకపోవటంపై ఆయా వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. వీరితోపాటు ఎంబీసీలైన కుమ్మరి, రజక, పెరిక తదితరులకు కూడా చోటు దక్కకపోవటాన్ని వారు జీర్ణించుకోలేక పోతున్నారు. మహిళా బిల్లు, ఓబీసీ బిల్లుపై మాట్లాడుతున్న బీఆర్ఎస్ వైఖరిని తాము స్వాగతిస్తున్నామని పఠాన్‌చెరు నుంచి పోటీ చేయాలనుకుంటున్న నీలం మధు ముదిరాజ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అయితే రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలోనూ గణనీయ సంఖ్యలో ఉండి, గెలుపోటములను నిర్ణయించే శక్తిగల ముదిరాజ్‌లకు బీఆర్ఎస్ నుంచి ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కేటాయించకపోవటం బాధాకరమని ఆయన అన్నారు. తక్షణమే తమ సామాజిక వర్గానికి ఐదు అసెంబ్లీ స్థానాలను కేటాయించాలనీ, ముదిరాజ్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

టీఎస్‌పీఎస్సీ, ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం : సీపీఐ(ఎం)

(మొదటిపేజీ తరువాయి)

తర్వాతైనా టీఎస్‌పీఎస్సీపై రాష్ట్ర ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోలేదని తెలిపారు. నిర్వహణా లోపాలు కొనసాగడంతో హైకోర్టు ఈ తీర్పు వెలువరించిందని పేర్కొన్నారు. లక్షల మంది అభ్యర్థులు సమయంతోపాటు, ఆర్థికంగా కూడా చాలా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. వారిని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బోర్డును సరిదిద్దే ప్రయత్నం చేయకుండా, సమర్థించే ధోరణి కూడా ఇందుకు దోహదపడిందని తెలిపారు. వరుస ఘటనలతో ప్రస్తుత బోర్డు పరీక్షల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించలేదని తేలిపోయిందని పేర్కొన్నారు. తక్షణమే దీని స్థానంలో సమర్థవంతమైన బోర్డును ఏర్పాటు చేసి నిరుద్యోగులు, యువత విశ్వాసం పొందేవిధంగా, పారదర్శకంగా బోర్డు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

హైకోర్టు తీర్పు బీఆర్ఎస్ సర్కారుకు చెంపపెట్టు

(మొదటిపేజీ తరువాయి)

సీఎం కేసీఆర్‌ను కోరారు. ఈమేరకు శనివారం సీఎం కేసీఆర్‌కు ఆయన ఫలితంగానే ఈ దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్యాయమైన, దుర్మార్గమైన పాలనకు విద్యార్థులు, నిరుద్యోగుల చేతిలో శిక్ష తప్పదని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమం మొదలైనప్పటి నుంచి యూనివర్సిటీ విద్యార్థులు, యువత తెలంగాణ ఉద్యమానికి ఆలంబనగా నిలిచారనీ, ఆ ఉద్యమం చల్లారకుండా సజీవంగా ఉండేలా చేశారని పేర్కొన్నారు. 2014 తెలంగాణ వచ్చినప్పటి నుంచి యువత, విద్యార్థులకు అడుగడునా పరాభవం ఎదురవుతూనే ఉందని తెలిపారు. ఇంటర్ పేపర్ల ముల్యాంకనంలో దొర్లిన తప్పులతో 27 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని పేర్కొన్నారు. 2015లో సింగరేణి మొదలు...ఎంసెట్ పేపర్ లీకేజీ, విద్యుత్ సంస్థ నియామక పరీక్ష పేపర్ లీక్, పదోవ తరగతి పేపర్ లీక్, అక్కడి నుంచి టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీతో మీ మోసం పరాకాష్టకు చేరిందని వివరించారు. యువతను ఆకర్షించి అధికారంలోకి వచ్చిన మీరు గడిచిన తొమ్మిదేండ్లలో ఉద్యోగాల భర్తీ విషయంలో మోసం చేస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పులు దిద్దుకుని గత అనుభవం నుంచి ఈ సారైనా పడక్బందీగా పరీక్ష నిర్వహిస్తారనుకుంటే...మీ వక్రబుద్ధితో పరీక్ష నిర్వహణలో డొల్లతనాన్ని బయట పెట్టుకున్నారని విమర్శించారు. ఈనేపథ్యంలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను తిరిగి నిర్వహించాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు సర్కారుకు చెంపపెట్టులాంటిందని పేర్కొన్నారు. గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో మీ ప్రభుత్వం విఫలం చెందినట్టు కోర్టు తీర్పుతో మరోసారి స్పష్టమైందని తెలిపారు. తెలంగాణలో న్యాయంగా ఉద్యోగ నియామకాలు జరగాలంటే, కేసీఆర్ సర్కారును రద్దు చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే ఏకైక మార్గమని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఇకపై తానా అంటే తందానా...!

(మొదటిపేజీ తరువాయి)

స్వతంత్రంగా వ్యవహరించింది. ప్రజాస్వామ్య పరిరక్షణకు పలు చర్యలు తీసుకుంది. ఓటర్లకు గుర్తింపు కార్డులు జారీ చేయకపోతే 1995 జనవరి తర్వాత ఎన్నికలు నిర్వహించే ప్రసక్తే లేదని ఆయన తెగేసి చెప్పడంతో ప్రభుత్వం ఒత్తిడికి గురైంది. చివరికి సుప్రీంకోర్టు జోక్యంతో ప్రతిష్టంభన తొలగింది. ఎన్నికల పరిశీలకుల నియామకం కూడా ఆయన హయాంలోనే జరిగింది. ఆ విధంగా శేషన్ ఎన్నో ఎన్నికల సంస్కరణలు ప్రవేశపెట్టారు. ఆ తర్వాత వచ్చిన జేఎం లింగ్డో కూడా శేషన్ దారిలోనే పయనించినప్పటికీ అనేక అవరోధాలు ఎదురయ్యాయి.

తాబేదార్లతో నింపుతారా?

ఇప్పుడు శేషన్, లింగ్డో వంటి నిష్పాక్షిక ఎన్నికల అధికారులు మోడీ ప్రభుత్వానికి అవసరం లేదు. లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించే వారిని పాలకులు భరించలేకపోతున్నారు. తాము చెప్పినట్లు నడచుకుంటూ, తాబేదార్లుగా వ్యవహరించే వారితో ఎన్నికల కమిషన్‌ను నింపేయాలని చూస్తున్నారు. అందుకే కమిషన్ స్వతంత్రతను నీరుకార్చే ప్రయత్నాలు సాగిస్తున్నారు. కమిషనర్ల నియామక ప్రక్రియలో మాత్రమే కాదు... వారి సర్వీసు నిబంధనల్లో కూడా ప్రభుత్వం మార్పులు చేస్తోంది. ఎన్నికల కమిషనర్లకు ఇంతకుముందు సుప్రీంకోర్టు న్యాయమూర్తి హోదా ఉండేది. ఇప్పుడది క్యాబినెట్ కార్యదర్శి స్థాయికి పడిపోయింది.

ప్రయోగాలకు ఆఖరు అవకాశం

ఆఖరు అవకాశం. ఇటు భారత్, అటు ఆస్ట్రేలియా ఇంకేమైనా ప్రయోగాలు చేయాలని భావిస్తే అందుకు ఇండోర్ ఆఖరు వేదిక కానుంది. సిరీస్‌లో చివరి వన్డేకు ఇరు జట్లు వరల్డ్‌కప్ లైనప్‌ను బరిలో నిలుపుతుండగా.. నేటి మ్యాచ్‌లోనే ప్రయోగాలకు అవకాశం ఉండనుంది. శ్రేయస్ అయ్యర్ పరుగుల వేటలో నిరూపించుకోవాలని ఆతిథ్య జట్టు ఆశిస్తుండగా.. ట్రావిశ్ హెడ్ స్థానం భర్తీ చేసే ఆల్‌రౌండర్ వేటలో కంగారూలు నిమగ్నమయ్యారు. భారత్, ఆస్ట్రేలియా రెండో వన్డే పోరు నేడు.

- శ్రేయస్ అయ్యర్ ఫామ్‌పై ఆందోళన
- భారత్, ఆసీస్ రెండో వన్డే నేడు

మధ్యాహ్నం 1.30 నుంచి స్పోర్ట్స్18లో..


వన్డే సిరీస్ ట్రోఫీతో కమిన్స్, కెఎల్ రాహుల్

నవతెలంగాణ-ఇండోర్

సిరీస్ చివరి సమరానికి కీలక ఆటగాళ్లు రానుండగా.. ప్రయోగాలకు ఇండోర్‌లోనే చివరి అవకాశం. మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు మరింత మెరుగైన ప్రదర్శన చేయాలని టీమ్ ఇండియా ఆశిస్తుండగా, గాయపడిన ఆటగాళ్ల స్థానం భర్తీ చేయగల ప్లేయర్ల కోసం ఆసీస్ అన్వేషిస్తోంది. సిరీస్ ఫలితంపై ఇరు జట్లకు పెద్దగా ఆసక్తి లేకపోయినా.. మైదానంలో కనబరిచే ప్రదర్శన అత్యంత కీలకం కానుంది. ప్రపంచకప్ జట్టులో చోటు ఆశిస్తున్న ఇరు జట్ల బెంచ్ ఆటగాళ్లకు సత్తా చాటేందుకు ఇదే చివరి అవకాశం. మొహాలి వన్డేలో అలవోక విజయం సాధించిన టీమ్ ఇండియా సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. నేడు ఇండోర్‌లోనూ విజయం సాధించి సిరీస్ సొంతం చేసుకోవాలనే ఆలోచనతో కనిపిస్తుంది. వన్డేల్లో చివరి నాలుగు మ్యాచుల్లోనూ పరాజయం పాలైన ఆస్ట్రేలియా నేడు ఒత్తిడి నడుమ బరిలోకి దిగుతోంది.

శ్రేయస్‌పైనే ఫోకస్


శ్రేయస్ అయ్యర్


మార్నస్ లబుషేన్

గాయం, శస్త్రచికిత్స, రిహాబిలిటేషన్ అనంతరం జట్టులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్ మ్యాచ్ ఫిట్‌నెస్‌తో పాటు ఫామ్ సైతం నిరూపించుకోవాల్సి ఉంది. ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో గ్రూప్ దశ మ్యాచ్‌లో 14 పరుగులు చేసిన శ్రేయర్.. గాయంతో మళ్లీ తుది జట్టులో నిలువలేదు. తాజాగా ఆసీస్‌తో తొలి వన్డేలో 3 పరుగులకే రనౌట్‌గా నిష్క్రమించాడు. మిడిల్ ఆర్డర్‌లో కీలక నం.4 బ్యాటర్‌గా ప్రపంచకప్‌లో ఆడేందుకు రంగం సిద్ధం చేసుకున్న శ్రేయస్ అయ్యర్ అంతకుముందే జట్టు మేనేజ్‌మెంట్‌కు ఫామ్‌పై భరోసా ఇవ్వాల్సి ఉంది. బ్యాటింగ్ లైనప్‌లో అందరూ ఏదో ఒక మ్యాచ్‌లో మంచి ఇన్నింగ్స్ ఆడిన ఉత్సాహంలో ఉన్నారు. శ్రేయస్ అయ్యర్ ఒక్కడే బ్యాట్‌తో కదం తొక్కాల్సి ఉంది. ఇక తెలుగు తేజం తిలక్ వర్మకు నేటి మ్యాచ్‌లోనైనా అవకాశం దక్కుతుందేమో చూడాలి. టాప్ ఆర్డర్‌లో శుభ్‌మన్ గిల్ ఈ ఏడాది వన్డేల్లో నాలుగు శతకాలు బాది సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్ సహా కెఎల్ రాహుల్ సైతం నిలకడగా రాణిస్తున్నాడు. మిడిల్ ఆర్డర్‌లో సూర్యకుమార్ యాదవ్ సైతం రాణించటం భారత్‌కు గొప్ప ఊరట. నేడు మిడిల్ ఆర్డర్ నుంచి మరింత మెరుగైన ఇన్నింగ్స్‌లు ఆశిస్తున్న భారత్.. అయ్యర్, రాహుల్, సూర్యలపై ఫోకస్ పెట్టింది. వాషింగ్టన్ సుందర్ అవకాశం కోసం ఎదురు చూస్తుండగా.. జడేజా బ్యాట్‌తో మెరిసేందుకు చూస్తున్నాడు. బుమ్రా, సిరాజ్‌లలో ఒకరు తుది జట్టులో నిలువనుండగా.. షమి, శార్దుల్ ఠాకూర్‌లు తుది జట్టులో కొనసాగనున్నారు.

హెడ్ 'తలనొప్పి'

ప్రపంచకప్ ముంగిట ట్రావిశ్ హెడ్ గాయం బారిన పడటం ఆస్ట్రేలియాకు తలనొప్పిగా మారింది. మిడిల్ ఆర్డర్‌లో ట్రావిశ్ హెడ్‌ను భర్తీ చేయగల సమర్థుడు కంగారూలకు చిక్కటం లేదు. ఇటీవల ఫార్మాట్‌తో సంబంధం లేకుండా కంగారూ ఇన్నింగ్స్‌ను దూకుడు పట్టాలెక్కించిన ఆటగాడు ట్రావిశ్ హెడ్. మార్కస్ స్టోయినిస్, కామెరూన్ గ్రీన్‌లు ఆశించిన ప్రదర్శన చేయటం లేదు. దీంతో నేటి మ్యాచ్‌లో అరోన్ హార్డీని సైతం ప్రయోగించే అవకాశం లేకపోలేదు. ఇక మిడిల్ ఆర్డర్‌లో మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్‌లకు అవకాశాలు ఇవ్వటం సైతం సవాల్‌గా మారింది. నాణ్యమైన టెస్టు బ్యాటర్లను వన్డే లైనప్‌లో ఉంచటం ఆసీస్‌కు కత్తి మీద సాముగా మారింది. మార్నస్ లబుషేన్ అంచనాలను అందుకోవటం లేదు. స్టీవ్ స్మిత్ స్ట్రయిక్ రేట్ అంశంలో నిరాశపరుస్తున్నాడు. డెవిడ్ వార్నర్, మిచెల్ మార్ష్, అలెక్స్ కేరీలు ఆసీస్‌కు కీలకం కానున్నారు. కెప్టెన్ పాట్ కమిన్స్‌తో కలిసి సీన్ అబాట్, జోశ్ హాజిల్‌వుడ్‌లు పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. ఆడం జంపా స్పిన్ మ్యాజిక్ భారత బ్యాటర్లకు పరీక్ష పెట్టనుంది.


పిచ్, వాతావరణం

ఇండోర్‌లో నేడు పరుగుల వరద పారనుంది!. హోల్కర్ స్టేడియం చిన్న బౌండరీలతో కూడుకున్నది. చివరగా ఇక్కడ కివీస్‌తో మ్యాచ్‌లో భారత్ 385 పరుగులు చేసింది. అప్పుడు గిల్, రోహిత్ శతకాలు బాదారు. నేడు ఆసీస్‌తో మ్యాచ్‌లోనూ అటువంటి పరిస్థితులే కనిపిస్తున్నాయి. విధ్వంసక బ్యాటింగ్ విన్యాసాలు చేసిన జట్టుకు విజయావకాశాలు అధికంగా ఉన్నాయి. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం కనిపిస్తుంది. భారత్, ఆసీస్ మ్యాచ్‌కు వర్షం సూచనలు సైతం లేవని వాతావరణ శాఖ నివేదిక.

తుది జట్లు (అంచనా)

భారత్ : రుతురాజ్ గైక్వాడ్/ఇషాన్ కిషన్, శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్, కెఎల్ రాహుల్ (కెప్టెన్, వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, రవిచంద్రన్ అశ్విన్, శార్దుల్ ఠాకూర్, మహ్మద్ షమి, మహ్మద్ సిరాజ్/జశ్‌ప్రీత్ బుమ్రా.

ఆస్ట్రేలియా : డెవిడ్ వార్నర్, మిచెల్ మార్ష్, స్టీవ్ స్మిత్, మార్నస్ లబుషేన్, కామెరూన్ గ్రీన్, అలెక్స్ కేరీ (వికెట్ కీపర్), జోశ్ ఇంగ్లిశ్/అరోన్ హార్డీ, పాట్ కమిన్స్ (కెప్టెన్), సీన్ అబాట్, ఆడం జంపా, జోశ్ హాజిల్‌వుడ్.


హాంగ్జౌ ఆసియా క్రీడల ఆరంభ సూచికగా కండ్లుచెదిరే లేజర్ లైట్ షో

ఆసియా అబ్బురపడేలా..!

- అట్టహాసంగా ఆరంభ వేడుకలు
- 19వ ఆసియా క్రీడలు ఆరంభం
- చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రకటన

నవతెలంగాణ-హౌంగ్జౌ

కండ్లుచెదిరే లైట్ షో, కృత్రిమ మేథతో కూడిన ప్రదర్శనలు, డిజిటల్ ఇగ్నిషన్, చైనా సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించే నృత్య ప్రదర్శనలకు తోడు ఆసియా దేశాల భవిష్యత్ మార్గనిర్దేశనంగా సాగిన ఆసియా క్రీడల ఆరంభ వేడుకలు హౌంగ్జౌ ఒలింపిక్ సెంటర్‌ను ఊపేసింది. చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ అధికారికంగా 19వ ఆసియా క్రీడలు ఆరంభిస్తున్నట్టు ప్రకటించారు. సుమారు లక్ష మంది అభిమానులు ఆరంభ వేడుకలకు హౌంగ్జౌ ఒలింపిక్ సెంటర్ స్టేడియంకు ముంచెత్తగా.. 10 కోట్ల మంది అభిమానులు డిజిటల్ ఇగ్నిషన్ సెర్మానీలో పాలు పంచుకుని సరికొత్త చరిత్ర సృష్టించారు. 19వ ఆసియా క్రీడలు వాస్తవానికి 2022, సెప్టెంబర్ 10-25న జరగాలి. కరోనా మహమ్మారి పరిస్థితుల ప్రభావంతో క్రీడలను ఏడాది పాటు వాయిదా వేశారు. ఆసియా క్రీడలకు ఆతిథ్యం ఇవ్వటం చైనాకు ఇది ముచ్చటగా మూడోసారి. 1990లో బీజింగ్, 2010లో గాంగ్జౌ నగరాలు ప్రతిష్టాత్మక కాంటినెంటల్ క్రీడా ఈవెంట్‌కు వేదికగా నిలిచాయి. హౌంగ్జౌ నగరం ఆసియా క్రీడలకు ఆతిథ్యం ఇస్తున్న మూడో చైనా నగరం కావటం విశేషం. 45 దేశాల నుంచి 12500 మందికిపై అథ్లెట్లు పోటీపడుతున్న ఈ కాంటినెంటల్ క్రీడా సంగ్రామం నిర్వహణకు చైనా ప్రభుత్వం సుమారు రూ.12 వేల కోట్లు ఖర్చు చేసింది.



అద్భుతం.. అద్వితీయం

19వ ఆసియా క్రీడల ఆరంభ వేడుకలు అద్భుతం, అద్వితీయం అన్నట్టుగా సాగాయి. సంప్రదాయానికి ఆధునికత జోడించి అభిమానులకు మరువురాని అనుభూతిని మిగిల్చారు. బీజింగ్ 2020 వింటర్ ఒలింపిక్స్ ఆరంభ, ముగింపు వేడుకలను పర్యవేక్షించిన క్రియేటివ్ ఆర్ట్ డైరెక్టర్లే ఇప్పుడు హౌంగ్జౌ ఆసియా క్రీడల ఆరంభ వేడుకలను డిజైన్ చేశారు. చైనా సంప్రదాయం, సంస్కృతి ప్రతిబింబించిన నృత్య ప్రదర్శనలు ఆద్యంతం ఆకట్టుకోగా.. స్టేడియం, హౌంగ్జౌ నగర వ్యాప్తంగా ప్రదర్శించిన లేజర్ లైట్ షో ఆసియా క్రీడల ఆరంభ వేడుకలకే హైలైట్‌గా నిలిచింది. ఆసియా దేశాల ఐక్యత, భవిత చాటేలా ఆరంభ వేడుకలను రూపుదిద్దటం ఆకట్టుకుంది.

భారతీయం

ఆరంభ వేడుకల్లో భారతీయత ఉట్టిపడింది. భారత మెన్స్ హాకీ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, ప్రపంచ బాక్సింగ్ చాంపియన్ లవ్లీనా బొర్గొహైన్‌లు ఆరంభ వేడుకల పరేడ్‌లో భారత పతకాధారులుగా వ్యవహరించారు. హర్మన్‌ప్రీత్ సింగ్, లవ్లీనా బొర్గొహైన్ మువ్వెన్నల జెండాతో ముందు నడువగా.. సంప్రదాయ భారతీయ వస్త్రధారణలో టీమ్ ఇండియా అథ్లెట్లు పరేడ్‌లో పాల్గొన్నారు. భారత బృందం స్టేడియంలోకి అడుగుపెట్టగానే అభిమానుల నుంచి పెద్ద ఎత్తున స్పందన కనిపించింది. ఆతిథ్య చైనా అతిపెద్ద జట్టును ఆసియా క్రీడల బరిలో నిలుపగా.. తాలిబన్ల పాలనలోని అఫ్గనిస్థాన్ మహిళా అథ్లెట్లు లేని మెన్స్ బృందాన్ని మాత్రమే ఆసియా క్రీడలకు పంపించింది.


ఆరంభ వేడుకల పరేడ్‌లో హర్మన్‌ప్రీత్, లవ్లీనా

అభిమానులకూ 'గిఫ్ట్'!

ఆసియా క్రీడల ఆరంభ వేడుకలు అభిమానులకు మరింత మధురంగా నిలిచేందుకు నిర్వాహకులు చక్కటి ఆలోచనతో ముందుకొచ్చారు. హౌంగ్జౌ ఒలింపిక్ సెంటర్ స్టేడియంలో జరిగిన ఆరంభ వేడుకలకు సుమారు లక్ష మంది అభిమానులు హాజరయ్యారు. ఆరంభ వేడుకలను ప్రత్యక్షంగా వీక్షించిన అభిమానులకు నిర్వాహకులు 'గిఫ్ట్'ను అందజేశారు. వాటర్ బాటిల్, స్నాక్స్, టవల్, క్రీడల షెడ్యూల్, క్లీనింగ్ వైప్స్, ఓ జ్ఞాపికతో కూడిన బ్యాగ్‌ను అందించారు.




రష్మిక మందన్న

మరో అందమైన ప్రేమకథ

రణబీర్ కపూర్, సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రూపొందుతున్న పాన్ ఇండియా సినిమా 'యానిమల్'. పక్కా యాక్షన్ సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమా హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం వంటి 5 భాషల్లో డిసెంబర్ 1న విడుదలకు సిద్ధమవుతోంది.

పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతుండగా, సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా ఇప్పటికే రణబీర్ కపూర్ ఫస్ట్‌లుక్, ప్రీ-టీజర్‌ను రిలీజ్ చేసిన మేకర్స్ తాజాగా రణబీర్‌కు జోడిగా నటించిన రష్మిక మందన్న క్యారెక్టర్ పోస్టర్‌ని విడుదల చేశారు. రష్మికను గీతాంజలిగా పరిచయం చేసిన ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంది. చీర కట్టులో అందమైన చిరునవ్వుతో మెరిసింది రష్మిక. ఆమె నుదిటిపై బొట్టు మరింత ఆకర్షణను జోడించింది. 'అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్' లాగానే ఇది కూడా సందీప్ రెడ్డి వంగా మార్క్ అద్భుతమైన ప్రేమకథగా ఉండనుంది. ఈ చిత్ర టీజర్ ఈనెల 28న విడుదల కానుంది.

అసలు సిసలైన.. చంద్రముఖిని చూస్తారు


కంగనా రనౌత్, రాఘవ లారెన్స్, మెహరీన్

రాఘవ లారెన్స్ హీరోగా, బాలీవుడ్ హీరోయిన్ కంగనా రనౌత్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'చంద్రముఖి 2'. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన ఈ చిత్రాన్ని సీనియర్ డైరెక్టర్ పి.వాసు తెరకెక్కించారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా మూవీగా ఈనెల 28న ఈ సినిమా విడుదలవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మీ మూవీస్ బ్యానర్‌పై రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం ఈ సినిమా నుంచి సెకండ్ ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.

ఈ సందర్భంగా రాఘవ లారెన్స్ మాట్లాడుతూ, 'రజనీ కాంత్ చేసిన రోల్‌లో నేను నటించటం అంటే ఆ రాఘవేంద్రస్వామి అదృష్టం అని అనుకోవాలి. సూపర్‌స్టార్ చేసిన ఆ పాత్రను నేనెంత గొప్పగా చేయగలనా? అని ఆలోచించలేదు. నా పాత్రకు నేను న్యాయం చేస్తే చాలని అనుకుని చాలా భయపడుతూ నటించాను. కచ్చితంగా సినిమా మీ అందరినీ మెప్పిస్తుంది. కంగనా రనౌత్ వంటి పెద్ద స్టార్‌తో నటించటం లక్కీ. ఆమె చంద్రముఖి పాత్రలో భయపెట్టారు' అని తెలిపారు.

డైరెక్టర్ పి.వాసు మాట్లాడుతూ, 'చంద్రముఖి సినిమాతో 'చంద్రముఖి2'ను లింక్ చేసి ఈ కథను సిద్ధం చేశాను. ఇందులో 17 ఏళ్ల ముందు కోట నుంచి వెళ్లి పోయిన చంద్రముఖి మళ్లీ ఎందుకు వచ్చిందనే పాయింట్‌తో దీన్ని చేశాను. సూపర్‌స్టార్ రజనీ పాత్రలో రాఘవ లారెన్స్ నటించారు. కీరవాణిగారితో వర్క్ చేయటం వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియెన్స్. ఈ సినిమాకు ఆయన అత్యద్భుతమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇచ్చారు. ఈ సినిమా తప్పకుండా తెలుగు ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తుంది' అని తెలిపారు.

'ఇందులో నా పాత్ర చాలా భిన్నంగా ఉంటుంది. ఇలాంటి అరుదైన చిత్రంలో నటించే అవకాశం రావడం చాలా హ్యాపీగా ఉంది. ఈ సినిమా అందర్నీ అలరించడం ఖాయం' అని మెహరీన్ చెప్పారు.

'ఏక్ నిరంజన్' తర్వాత మళ్లీ తెలుగు ప్రేక్షకులను ఈ సినిమాతో పలకరించబోతున్నాను. ఇందులో చంద్రముఖి పాత్రను నేనే కావాలని దర్శకుడు వాసుని అడిగాను. 'చంద్రముఖి'గా జ్యోతిక చేసిన పాత్ర నుంచి స్ఫూర్తి పొందాను. అందులో జ్యోతికను చంద్రముఖి ఆవహిస్తుంది. కానీ ఇందులో నిజమైన చంద్రముఖి పాత్ర ఉంటుంది.
- కంగనా రనౌత్

నవచిత్రం

అధికారం కోసం పోరాటం


తాహిర్ రాజ్ భాసిన్

అర్నాబ్ రే రాసిన 1960ల నాటి 'సుల్తాన్ ఆఫ్ ఢిల్లీ' పుస్తకం ఆధారంగా తెరకెక్కిన సిరీస్ 'సుల్తాన్ ఆఫ్ ఢిల్లీ'. ఈ సిరీస్ అక్టోబర్ 13 నుండి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో మాత్రమే ప్రసారం కానుంది. రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై దీనికి మిలన్ లుత్రియా దర్శకత్వం వహించారు. సువర్న్ వర్మ సహ-దర్శకునిగా, సహ-రచయితగా పనిచేశారు. 1960 నాటి భారతదేశ మనోజ్ఞతను మళ్లీ ప్రతిబింబిస్తూ, తెరపై అద్భుతమైన దృశ్య ప్రపంచాన్ని సృష్టిస్తూ దర్శకుడు మిలన్ లుత్రియా ఈ మాస్ ఎంటర్‌టైనర్‌తో అరంగేట్రం చేశారు. ఈ సిరీస్‌లో తాహిర్ రాజ్ భాసిన్, అంజుమ్ శర్మ వినయ్ పాఠక్‌తో పాటు నిశాంత్ దహియా, అనుప్రియ గోయెంకా, మౌని రాయ్, హర్లీన్ సేథీ, మెహ్రీన్ పిర్జాదా నటించారు.

దీని గురించి దర్శకుడు మిలన్ లుత్రియా మాట్లాడుతూ, 'ఇది నా మొదటి వెబ్ సిరీస్. 1960 నేపథ్యంలో ఇది గ్లామర్, యాక్షన్, సంగీతం, వన్ లైన్ పంచులు, వినోదం వంటి అంశాలతో నిండిన టైమ్‌లెస్ ఎంటర్‌టైనర్. ఈ మల్టీ-స్టారర్ అర్జున్ భాటియా, (తాహిర్ రాజ్ భాసిన్) ప్రయాణాన్ని ట్రేస్ చేస్తుంది. దురాశ, ద్రోహం, ధైర్యం, అధికారం కోసం అంతిమ పోరాటాన్ని ఈ కథ అన్వేషిస్తుంది. నా కథల ద్వారా ప్రేక్షకులకు వినోదభరితమైన అనుభూతిని అందించడానికి నేను ఎల్లప్పుడూ ప్రయత్నిస్తాను. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌తో భాగస్వామి కావడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు.

ప్రతీకార జ్వాలతో మళ్ళీ వచ్చేస్తోంది

అంజలి నటించిన 'గీతాంజలి' సినిమాను అంత తేలిగ్గా ఎవరూ మర్చిపోలేరు. అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకున్న ఈ సినిమాకు సీక్వెల్ సిద్ధమైంది. ప్రతీకార జ్వాలతో మళ్లీ వచ్చేస్తోంది గీతాంజలి అంటూ 'గీతాంజలి' సీక్వెల్ గురించి మేకర్స్ అనౌన్స్ చేశారు. ఓ పాడుబడ్డ బంగ్లా ప్రాంగణంలో ఆ బంగ్లాని చూస్తూ కూర్చుని ఉన్న అమ్మాయితో పోస్టర్ సినిమాపై ఆసక్తి కలిగిస్తూ, ఆకట్టుకుంటోంది. 'గీతాంజలి మళ్లీ వచ్చింది' అనే పేరుతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్ర షూటింగ్ శనివారం నుంచి మొదలైంది. కోన వెంకట్ సమర్పిస్తున్న ఈ సినిమాను ఎంవీవీ సినిమా, కోన ఫిల్మ్ కార్పొరేషన్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. అంజలి నటిస్తున్న 50వ సినిమా ఇది. ఎంవీవీ సత్యనారాయణ, జీవీ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ముహూర్తపు సన్నివేశానికి రామచంద్ర క్లాప్‌కొట్టారు. సినిమా స్క్రిప్ట్‌ని ఎంవీవీ సత్యనారాయణ, కోన వెంకట్ సంయుక్తంగా డైరెక్టర్ శివ తుర్లపాటికి అందజేశారు. శ్రీనివాసరెడ్డి, సత్యం రాజేష్, సత్య, షకలక శంకర్, అలీ, బ్రహ్మాజీ, రవి శంకర్, రాహుల్ మాధవ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.


ఎం.ఎం.వి.సత్యనారాయణ, అంజలి, కోనవెంకట్, శివ తుర్లపాటి

ఉన్నానో లేనో..

దిల్ రాజు ప్రొడక్షన్స్ నుంచి రాబోతున్న లేటెస్ట్ సినిమా 'ఆకాశం దాటి వస్తావా'. కొరియోగ్రాఫర్ యష్ ఈ చిత్రంతో హీరోగా పరిచయం అవుతున్న ఈ చిత్రంలో మలయాళ నటి కార్తీక మురళీధరన్ హీరోయిన్‌గా నటిస్తోంది. శశి కుమార్ ముతులూరి దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రం నుంచి తాజాగా మేకర్స్ 'ఉన్నానో లేనో..' అనే మెలోడీ సాంగ్‌ను రిలీజ్ చేశారు.

'ఈ పాట అందరినీ ఆకట్టుకుంటోంది. మ్యూజిక్ డైరెక్టర్ కార్తీక్ తన అద్భుతమైన గాత్రంతో పాటకు ప్రాణం పోశారు. హీరో హీరోయిన్ల మధ్య కనిపిస్తోన్న బ్యూటీఫుల్ కెమిస్ట్రీ.. మ్యాజికల్ సాంగ్‌కి తగినట్లు వారిద్దరూ డాన్స్ చేసే తీరు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఇదొక మ్యూజికల్ డాన్స్ బేస్డ్ లవ్ స్టోరీ. శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షితా రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు' అని చిత్ర యూనిట్ తెలిపింది.


కార్తీక మురళీధరన్, యష్


నవ్వించే.. పాపం పసివాడు

ఆహా నుంచి 'పాపం పసివాడు'అనే కామెడీ వెబ్ సిరీస్ తెలుగు ప్రేక్షకులను పలకరించుంది. వీకెండ్ షో రూపొందించిన దీని ట్రైలర్‌ను దర్శకుడు సందీప్ రాజ్ రిలీజ్ చేశారు. ఐదు ఎపిసోడ్స్ ఉన్న ఈ ఫన్ రైడర్ ఈనెల 29 నుంచి ఆహాలో స్ట్రీమింగ్ కానుంది. ఈ సిరీస్‌లో సింగర్ శ్రీరామ చంద్రతో పాటు గాయత్రి చాగంటి, రాశీ సింగ్, శ్రీవిద్య మహర్షి తదితరులు ప్రధాన పాత్రలను పోషించారు.

ఈ సందర్భంగా గాయకుడు శ్రీరామ చంద్ర మాట్లాడుతూ,"ఆహా'లో యాంకర్‌గా నా జర్నీ ప్రారంభమైంది. ఇప్పుడు ఈ సిరీస్‌తో యాక్టర్‌గా మారాను. ఇది ఓ వైపు ప్రేమ, మరో వైపు కామెడీ కలయికతో సాగే ఒరిజినల్. ఈ సిరీస్‌ను ప్రతీ ఒక్కరూ ఎంజాయ్ చేస్తారు' అని చెప్పారు.



Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.



'ఫెనిక్స్' లాగా.... భగత్‌సింగ్ రావాలని, వస్తాడని మన దేశయువత "ఓ భగత్ సింగ్! నువ్వు మాకు కావాలి - మళ్ళీ రావాలి" అని నినదించారు. దోపిడీరహిత సమాజం కోసం పోరాడుతున్న వారందరికీ ఇది ఎంతో సంతోషాన్నిచ్చే విషయం. నేటి రాజకీయ, సాంఘిక పరిస్థితులు యువతలో ఇటువంటి ప్రకంపనలు రేపుతున్నాయి. జేఎన్‌యూ, ఎ.ఎమ్.యం, హెచ్‌సీయూ, మద్రాస్, జాదత్‌పూర్ అహమ్మదాబాద్‌లలోని విశ్వ విద్యాలయాలన్నింటిలోనూ భగత్‌సింగ్ ప్రతిరూపాలు తలెత్తడం చూస్తున్నాం. భీం నికేగా (ఎల్గార్ పరిషత్) ఉదంతంలో మనువాద బీజేపీ ప్రభుత్వంపై తిరగబడ్డ గళాల్లో భగత్‌సింగ్ ఛాయలు కనబడుతున్నాయి. "ఇంక్విలాబ్ (విప్లవం) జిందాబాద్", "సామ్రాజ్యవాదం నశించాలి", "సోషలిజమే పరిష్కారం" అన్న భగత్‌సింగ్ నినాదాలు పిల్లల పెదాల నుంచి మారుమ్రోగడం పాలకులు భరించలేకపోతున్నారు. కార్మికుల సమ్మెలను, రైతాంగ పోరాటాలను, వాటికి అండ పలుకుతున్న కవులనూ, కళాకారులనూ, విద్యార్థులనూ, మేధావులనూ అణచివేయడానికి బీజేపీ ప్రభుత్వం గట్టిగా ప్రయత్నిస్తోన్న తరుణంలో విద్యార్థులు భగత్‌సింగ్ నుంచి స్ఫూర్తి పొందిన విశేషాలను ఇలా నవతెలంగాణ జోష్‌తో పంచుకున్నారు.


ఇప్పుడు కావాల్సింది భగత్‌సింగ్ భావజాలమే...

అత్యంత ప్రభావవంతమైన విప్లవకారుడు

భగత్‌సింగ్ నిస్సందేహంగా భారత స్వాతంత్ర్య చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన విప్లవకారులలో ఒకరు. అతను స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొనడమే కాకుండా, అతను జీవించి ఉన్నప్పుడే కాదు, మరణించిన తర్వాత కూడా అనేక మంది యువకులను కూడా స్వాతంత్ర్య పోరాటంలో చేరేలా ప్రేరేపించాడు.

కుటుంబం

28 సెప్టెంబర్, 1907 న పంజాబ్‌లోని ఖట్కర్‌కలన్‌లో సిక్కు జాట్ కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి కిషన్ సింగ్, తాత అర్జన్ సింగ్, మామ, అజీత్‌సింగ్ భారత స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొన్నారు. అతని కుటుంబ సభ్యులు అతనిని అపారంగా ప్రేరేపించారు, అతనిలో మొదటి నుండి దేశభక్తి భావాన్ని నింపారు. అతని రక్తంలో గుణం నడిచినట్లు అనిపించింది.



ప్రారంభ జీవితం

భగత్‌సింగ్ తన 9వ ఏట, 1916లో లాలా లజపత్‌రాయ్, రాస్ బిహారీ బోస్ వంటి రాజకీయ నాయకులను కలిశాడు. వారి నుంచి సింగ్ ఎంతో స్ఫూర్తి పొందారు. 1919లో జరిగిన జలియన్ వాలాబాగ్ ఊచకోత కారణంగా భగత్ సింగ్ విపరీతంగా కలత చెందాడు. హత్యాకాండ జరిగిన మరుసటి రోజున, అతను జలియన్ వాలాబాగ్‌కి వెళ్లి ఆ స్థలం నుండి కొంత మట్టిని సేకరించి స్మారక చిహ్నంగా ఉంచాడు. ఈ సంఘటన బ్రిటిష్ వారిని దేశం నుండి తరిమికొట్టాలనే అతని సంకల్పాన్ని బలపరిచింది.

లాలా లజపతిరాయ్ హత్యకు ప్రతీకారం తీర్చుకోవాలని అతని తీర్మానం జలియన్ వాలాబాగ్ మారణకాండ తర్వాత, లాలా లజపతిరాయ్ మరణం భగత్‌సింగ్‌ను తీవ్రంగా కదిలించింది. అతను బ్రిటిష్ వారి క్రూరత్వాన్ని ఇక భరించలేక రాయ్ మరణానికి ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ దిశలో అతని మొదటి అడుగుగా బ్రిటిష్ అధికారి సాండర్స్‌ను చంపడం. అనంతరం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడు సెంట్రల్ అసెంబ్లీ హాలుపై బాంబులు విసిరారు. అతను తన చర్యలకు తర్వాత అరెస్టు చేయబడ్డాడు. చివరికి 23 మార్చి 1931న రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లతో పాటు ఉరితీశారు.

ముగింపు

దేశం కోసం సంతోషంగా అమరవీరుడు అయినప్పుడు భగత్‌సింగ్‌కు 23 ఏండ్లు. ఆ వయసులోనే యువతకు స్ఫూర్తిగా నిలిచారు. అతని వీరోచిత చర్యలు నేటికీ యువతకు స్ఫూర్తినిస్తున్నాయి.

- సాయి కీర్తి (డిగ్రీ విద్యార్థిని)



యువ కిశోరం

భగత్‌సింగ్ అత్యంత ప్రభావవంతమైన స్వాతంత్ర్య సమరయోధులలో ఒకరికి సుపరిచితుడు. అతను అనేక విప్లవాత్మక కార్యకలాపాలలో భాగమయ్యాడు. స్వాతంత్ర్య పోరాటంలో చేరడానికి చుట్టుపక్కల ఉన్న అనేక మంది ప్రజలను, ముఖ్యంగా యువతను ప్రేరేపించాడు.

స్వాతంత్ర్య పోరాటంలో విప్లవం

బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడే గాంధీ శైలికి అనుగుణంగా లేని యువతలో భగత్ సింగ్ కూడా ఉన్నాడు. అతను లాల్-బాల్-పాల్ తీవ్రవాద మార్గాలను విశ్వసించాడు. సింగ్ యూరోపియన్ విప్లవ ఉద్యమాన్ని అధ్యయనం చేశాడు. అరాచకవాదం, కమ్యూనిజం వైపు ఆకర్షితమయ్యాడు. అహింసా పద్ధతిని ఉపయోగించకుండా దూకుడుగా వ్యవహరిస్తూ విప్లవం తీసుకురావాలని నమ్మిన వారితో చేతులు కలిపాడు. తన పని తీరుతో నాస్తికుడిగా, కమ్యూనిస్టుగా, సోషలిస్టుగా గుర్తింపు తెచ్చుకున్నాడు.

ది నీడ్ ఫర్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఇండియన్ సొసైటీ

బ్రిటిష్ వారిని తరిమి కొట్టడం వల్ల దేశానికి మేలు



జరగదని భగత్‌సింగ్ గ్రహించాడు. బ్రిటీష్ పాలనను కూలదోయడంతో పాటు భారత రాజకీయ వ్యవస్థ పునర్నిర్మాణం తప్పనిసరిగా జరగాలి అనే వాస్తవాన్ని అతను అర్థం చేసుకున్నాడు, సమర్థించాడు. కార్మికులకు తప్పక అధికారం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. డికె దత్‌తో పాటు, భగత్ 1929 జూన్‌లో ఒక ప్రకటనలో విప్లవం గురించి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.. 'విప్లవం ద్వారా మేని ఫెస్ట్ అన్యాయంపై ఆధారపడిన ప్రస్తుత విషయాల క్రమం తప్పక మారాలి. నిర్మాతలు లేదా కార్మికులు, సమాజానికి అత్యంత అవసరమైన అంశం అయి నప్పటికీ, వారి శ్రమను దోపిడీ చేసే వారిచే దోచుకున్నారు, వారి ప్రాథమిక హక్కులను హరించారు. అందరికీ మొక్కజొన్న పండించే రైతు, తన కుటుం బంతో సహా ఆకలితో అలమటిస్తున్నాడు. ప్రపంచ మార్కెట్‌కు బట్టలను సరఫరా చేసే నేత, తన పిల్లల శరీరాలను కప్పుకోవడానికి లేక ఇబ్బందులు పడుతున్నాడు. అద్భుతమైన రాజభవనాలు నిర్మించే తాపీ మేస్త్రీలు, వడ్రంగులు మురికివాడల్లో పర్యాయాలుగా జీవిస్తున్నారు. పెట్టుబడిదారులు, దోపిడీ దారులు, సమాజంలోని పరాన్నజీవులు, వారి ఇష్టానుసారం లక్షలాది మందికి ఉపయోగపడే ఆహారాన్ని వృథా చేస్తున్నారు.'

అతను చేరిన సంస్థలు

భారతదేశ స్వాతంత్ర్యం కోసం తన పోరాటంలో, భగత్‌సింగ్ చేరిన మొదటి సంస్థ హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్. ఇది 1924లో జరిగింది. ఆ తర్వాత అతను సోహన్ సింగ్ జోష్, వర్కర్స్ అండ్ పీసెంట్స్ పార్టీతో కలిసి పని చేయడం ప్రారంభించాడు. పంజాబ్‌లో విప్లవ పార్టీగా పని చేసే లక్ష్యంతో ఒక సంస్థను నిర్మించాల్సిన అవసరం ఉందని భావించాడు, ఈ దిశలో పని చేశాడు. బ్రిటీష్ పాలన బారి నుంచి దేశాన్ని విముక్తం చేసే పోరాటంలో పాల్గొనేలా ప్రజలను ప్రేరేపించాడు.

ముగింపు

బ్రిటిష్ పాలనను తరిమికొట్టి దేశంలో సంస్కరణలు తీసుకు రావడానికి తాను చేయగలిగిన దంతా చేసిన భగత్ సింగ్ నిజమైన విప్లవకారుడు. అతను చిన్నతనంలోనే మరణించినప్పటికీ, అతని సిద్ధాంతాలు సజీవంగా ఉన్నాయి. ప్రజలను నడిపించడం కొనసాగించాయి.

- రత్నాకర్ రాజు (బిటెక్ విద్యార్థి)



అతడొక స్వాతంత్ర్య సమరయోధుడు

భగత్‌సింగ్, షహీద్ భగత్‌సింగ్ అని పిలవబడే ఒక స్వాతంత్ర్య సమరయోధుడు, అతను బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో సంస్కరణలను తీసుకురావడానికి ఎటువంటి రాయిని వదిలిపెట్టలేదు. అతను భారత స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత ప్రభావవంతమైన విప్లవకారులలో ఒకడు.

అతను సెప్టెంబరు 28 , 1907 న పంజాబ్‌లోని ఒక సిక్కు కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి, మేనమామలతో సహా అతని కుటుంబ సభ్యులు చాలామంది భారత స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొన్నారు. అతని కుటుంబం, ఆ సమయంలో జరిగిన కొన్ని సంఘటనలు అతనికి చిన్న వయస్సులోనే స్వాతంత్ర్య పోరాటంలో మునిగిపోవడానికి ప్రేరణగా నిలిచాయి. యుక్తవయసులో, అతను యూరోపియన్ విప్లవ ఉద్యమాల గురించి అధ్యయనం చేశాడు. మార్క్సిస్ట్ సిద్ధాంతాల వైపు ఆకర్షితుడయ్యాడు. విప్లవ కార్యకలాపాలలో చేరాడు. అనేక మందిని అదే విధంగా చేరడానికి ప్రేరేపించడం ద్వారా చురుకైన పాత్ర పోషించాడు.

స్వాతంత్ర్య సమరయోధుడు లాలా లజపతిరాయ్ హత్య అతని జీవితంలో మలుపు. భగత్ సింగ్ అన్యాయాన్ని సహించలేక రాయ్ మరణానికి ప్రతీకారం తీర్చుకోవాలని ప్లాన్ చేశాడు. అతను బ్రిటీష్ అధికారి జాన్ సాండర్స్ హత్య, సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీపై బాంబు పెట్టాలని ప్లాన్ చేశాడు.

అయితే అతను ఈ సంఘటనలు నిర్వహించి స్వయంగా లొంగిపోయాడు. చివరికి బ్రిటిష్ ప్రభుత్వం భగత్‌సింగ్‌ను ఉరితీసింది. ఈ వీరోచిత చర్యల కారణంగా అతను భారతీయ యువతకు ప్రేరణగా నిలిచాడు.

- టి. రాము (ఇంటర్ విద్యార్థి)

తన రచనలతో నిత్యం ప్రేరణ

భగత్‌సింగ్ 1907లో పంజాబ్‌లోని ఖట్కర్ కలాన్ (ప్రస్తుతం పాకిస్తాన్‌లో భాగమైన ప్రదేశం)లో జన్మించాడు. అతని కుటుంబం భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో పూర్తిగా పాల్గొంది. నిజానికి, భగత్‌సింగ్ పుట్టిన సమయంలో అతని తండ్రి రాజకీయ ఆందోళనల్లో పాల్గొనడం వల్ల జైలులో ఉన్నారు. కుటుంబ వాతావరణం నుండి ప్రేరణ పొందిన భగత్‌సింగ్ పదమూడేళ్ల వయసులోనే స్వాతంత్ర్య పోరాటంలో మునిగిపోయాడు.

విద్యాభ్యాసం...

పైన చెప్పినట్లుగా, భగత్‌సింగ్ కుటుంబం స్వాతంత్ర్య పోరాటంలో లోతుగా పాల్గొన్నారు. అతని తండ్రి మహాత్మా గాంధీకి మద్దతు ఇచ్చాడు. తర్వాత ప్రభుత్వ సహాయ సంస్థలను బహిష్కరించాలని పిలుపునిచ్చినప్పుడు, సింగ్ పాఠశాలను విడిచిపెట్టమని కోరాడు. అతను పాఠశాల వదిలి లాహోర్‌లోని నేషనల్ కాలేజీలో చేరినప్పుడు అతని వయస్సు 13. అక్కడ అతను తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిన యూరోపియన్ విప్లవ ఉద్యమాల గురించి అధ్యయనం చేశాడు.

భావజాలంలో మార్పు

భగత్‌సింగ్ కుటుంబం గాంధేయ సిద్ధాంతాన్ని పూర్తిగా సమర్థించడంతో పాటు ఆయన కూడా కొంత కాలంగా దానికి అనుగుణంగానే పని చేశాడు. తర్వాత కాలంలో ఆయన అదే నైరాశ్యానికి లోనయ్యారు. అహింసాయుత ఉద్యమాలు తమను ఎక్కడికీ రానివ్వవని, బ్రిటిష్ వారితో పోరాడాలంటే సాయుధ పోరాటమే ఏకైక మార్గం అని ఆయన అభిప్రాయపడ్డారు. అతని యుక్తవయస్సులో రెండు ప్రధాన సంఘటనలు అతని భావజాలంలో మార్పుకు దోహదపడ్డాయి. అవి 1919లో జరిగిన జలియన్‌వాలాబాగ్ మారణకాండ, 1921లో నంకనా సాహిబ్‌లో నిరాయుధులైన అకాలీ నిరసనకారులను హతమార్చడం.

చౌరీ చౌరా సంఘటన తర్వాత, గాంధీ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. భగత్ సింగ్ తన నిర్ణయానికి అనుగుణంగా లేడు మరియు గాంధీ నేతృత్వంలోని అహింసా ఉద్యమాలకు దూరంగా ఉన్నాడు. అతను యంగ్ రివల్యూషనరీ మూవ్‌మెంట్‌లో చేరాడు. బ్రిటిష్ వారిని తరిమికొట్టడానికి హింసను సమర్థించడం ప్రారంభించాడు. అతను అలాంటి అనేక విప్లవాత్మక చర్యలలో పాల్గొన్నాడు. అనేక మంది యువకులను అదే విధంగా చేరేలా ప్రేరేపించాడు.

ముగింపు

దేశం కోసం సంతోషంగా ప్రాణాలర్పించినప్పుడు భగత్ సింగ్ వయసు కేవలం 23 ఏండ్లు. అతని మరణం అనేక మంది భారతీయులకు స్వాతంత్ర్య పోరాటంలో చేరడానికి ప్రేరణనిచ్చింది. అతని మద్దతుదారులు అతనికి షాహీద్ (అమర వీరుడు) అనే బిరుదును ఇచ్చారు. అతను నిజమైన అమరవీరుడు.

- లెనిన్ (పీజీ విద్యార్థి)

ఆసక్తికరమైన విషయాలు

షాహీద్ భగత్‌సింగ్ గురించిన కొన్ని ఆసక్తికరమైన, అంతగా తెలియని వాస్తవాలు ఇక్కడ ఉన్నాయి...

→ భగత్‌సింగ్ ఆసక్తిగల పాఠకుడు. యువతను ప్రేరేపించడానికి కేవలం కరపత్రాలను పంపిణీ చేయడం కంటే, విప్లవాత్మక కథనాలు పుస్తకాలు రాయడం చాలా అవసరమని భావించాడు. అతను కీర్తి కిసాన్ పార్టీ పత్రిక 'కీర్తి', కొన్ని వార్తా పత్రికలకు అనేక విప్లవాత్మక కథనాలను రాశాడు.

→ అతని ప్రచురణలలో వై ఐ యామ్ యాన్ నాస్తిస్ట్: యాన్ ఆటోబయోగ్రాఫికల్ డిస్కోర్స్, ఐడియాస్ ఆఫ్ ఎ నేషన్ మరియు ది జైల్ నోట్‌బుక్ అండ్ అదర్ రైటింగ్స్ ఉన్నాయి. ఆయన రచనలు నేటికీ ఔచిత్యాన్ని కలిగి ఉన్నాయి.

→ అతను బానిస భారతదేశంలో వివాహం చేసుకుంటే అతని వధువు మాత్రమే చనిపోతుందని పేర్కొంటూ అతని తల్లిదండ్రులు అతనిని వివాహం చేసుకోమని బలవంతం చేయడంతో అతను తన ఇంటిని విడిచిపెట్టాడు. సిక్కు కుటుంబంలో జన్మించినప్పటికీ, అతను బ్రిటిష్ అధికారి జాన్ సాండర్స్‌ను చంపిన తర్వాత అరెస్టు కాకుండా ఉండటానికి, తనను ఎవరూ గుర్తించకుండా ఉండటానికి తల, గడ్డం షేవ్ చేశాడు.

→ విచారణ సమయంలో అతనికి ఎటువంటి రక్షణ అందించలేదు. అతనికి 1931 మార్చి 24న ఉరిశిక్ష విధించినప్పటికీ, ఒక రోజు ముందుగానే 23న ఉరిశిక్ష అమలు చేశారు. అతని ఉరిని ఏ మేజిస్ట్రేట్ పర్యవేక్షించడానికి ఇష్టపడలేదు.

భగత్‌సింగ్ గురించి తీర్మానం

భగత్‌సింగ్ నిజమైన దేశభక్తుడు. అతను దేశ స్వాతంత్ర్యం కోసం మాత్రమే పోరాడలేదు. కానీ ఆ సంఘటనలో తన ప్రాణాలను అర్పించడానికి ఎటువంటి సంకోచం లేదు. అతని మరణం దేశవ్యాప్తంగా మిశ్రమ భావోద్వేగాలకు దారితీసింది. గాంధేయ సిద్ధాంతాన్ని విశ్వసించే వారు అతను చాలా దూకుడు, రాడికల్ అని భావించారు. మరోవైపు అతని అనుచరులు అతన్ని అమరవీరుడుగా భావించారు. అతను ఇప్పటికీ షాహీద్ భగత్‌సింగ్ అని గుర్తుంచుకుంటారు.

- సేకరణ : అనంతోజు మోహన్ కృష్ణ



పూల బతుకులు

నీ బతుకు, నా బతుకు, మనందరి బతుకు
ఈ పూల బతుకు తీరే చెల్లీ....

మనకు, పూలకు
పుట్టడం, పూయడమే వేరు వేరు కానీ
పూల జీవితం, మన జీవితం ఒక్కతీరే

శవాలపై బలవంతంగా ఉంచబడుతున్న పూలు
శవాల ముందు చిటికేస్తూ
విధిలేక ఆడుతున్న మన బతుకులు

గౌరవానికి పూలది, మనది ఒకటే
అవసరానికే పూలైనా, మనమైనా
అక్కర తీరిందా... ఇద్దరి బతుకు చెత్త బుట్టలోకే...

నీ, నా, మన పేదలందరి బతుకులు
వడలి పోయిన పువ్వుల మాదిరే...
వాటికింత జీవం రావాలంటే...
అక్షరాల నీళ్ళు చల్లాలసిందే...

చెల్లీ...
నీవు ఇంట్లో ఉండి సదువుకుంటే...
అమ్మెక్కతే అమ్మే కూరగాయలతో ఇల్లు గడువదు
నీవు పూలమ్ముకుంటూనే ఉంటే...
రేపటి నీ బతుకు వెలుగదు

'దేశమేలిగిపోతుంది.. భేటీ బచావో..భేటీ పడావో' అని
గప్పాలు కొట్టేటోల్ల గల్లాలు పట్టి
నువ్విట్లా నాలుగు బజాట్ల వీధి లైట్లకింద
కూసోడానికి కారకులెవరని నిలదీయాలని ఉంది

చెల్లీ....
ఈ రాతిరి నిన్నిక్కడా ఇట్లా చూస్తుంటే
రేపటి పొద్దున ఉదయించడానికి
ఏ పడమటి కొండల మాటునో
కసరత్తులు చేస్తున్న సూర్యుణ్ణి చూసినట్టే ఉంది

ఈ వీధి దీపాలు
మనకెక్కువ కాలం వెలుగివ్వ లేవు తల్లీ...
మనకు మనమే స్వయం ప్రకాశకమై వెలుగాలి

పాడైన పూలుంటే పారెయ్యకు చెల్లీ
తెల్లారితే.....
జీవచ్ఛవమవుతున్న ఈ దేశపు
రాజ్యాంగం అమలు యాత్రోకటి పోతుంది
జాలితోనే దానిపై ఇన్ని చల్లడానికి పనికొస్తాయి

కుళ్ళిపోయిన పూలుంటే దాసి పెట్టు తల్లీ..
హంతకులే....
ఈ యాత్రలో మొసలి కన్నీటి ప్రసంగాలతో
పూలు చల్లించుకోవాలనుకుంటారు
వారి మొఖాలపై
చీత్కారంతో విసిరెయ్యడానికి పనికొస్తాయి

చెల్లీ....
నిండు రాజ్యాంగం మనందరకూ...
బాకీ ఉన్నది ఇంకా....

(హన్మకొండలో రోడ్డుపై పూలమ్ముతు చదువుకుంటున్న చెల్లెలిని చూసీ.... రాసినది)

- దిలీప్. వి, 8464030808